
ఆంధ్ర సచిత్ర వార పత్రిక
12-3-82
125
March 82
1 issue Missing



everest/81/SH/218-tl


శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోమకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా తోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
DENTAL CREAM
Colgate
STOPS BAD BRE
సంపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ప్రైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి
1 పళ్ళ ఎనామిల్‌కి రక్షణ
2
3 చిగుళ్ళకు రక్షణ
DC.G.74 TL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938 – 1972]

శుక్రవారం : 12-3-'82

దుర్మతినామ సం. ఫాల్గుణ బ. చవితి

సంపుటము 75 : సంచిక 27

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్ట్‌లో ఏడాది చందా రు. 67-60

ఆరు మాసాల చందా రు. 33-80

విడిప్రతి వెల రు. 1-25 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

మిల్క్‌మెయిడ్

రుచికరమైన పాల తయారీకి



కావలసిన విధంగా రుచికరమైన తీయని పాలను తయారు చేసుకున్న తర్వాత, ఆ పాలతో మీరు పాయసం, మిల్క్ షేక్ రాజ్‌భోగ్, బర్ఫీ లాంటి నోరూరించే రుచికరమైన తీపి తినుబండారాల్ని తయారుచేసుకోండి. మిల్క్ మెయిడ్‌లో తీపి వున్నది. మీకు పంచదార. ఖర్చు కలిసివస్తుంది.

అతి రుచికరమైన పాలకోసం 3 అనువైన పద్ధతులు.

1. 400 గ్రా. మిల్క్‌మెయిడ్ డబ్బాను తెరవండి.



2. అందులో వున్నదాన్ని పెద్ద పాత్రలో పోయండి.



3. ఖాళీ అయిన మిల్క్‌మెయిడ్ డబ్బాతో కొలిచి 3-4 రెట్లు మీ రుచిని అనుసరించి నీళ్లు కలపండి బాగా కలపండి. అత్యంత రుచికరమైన తీయని పాలు మీకు లభిస్తాయి.



ఇవ్వబడు చెప్పినట్లు కలిపిన పాలు వంట పదార్థములు చేయడానికిని మరియు సాధారణ వాడకమునకు మాత్రమే

మధురమైన రుచులలో ఒక సొగసైన మార్పు

మిల్క్‌మెయిడ్

CAS. 384R TEL



ముఖచిత్రం

19.2.82 నాటి ఆంధ్రపత్రిక వారపత్రిక ముఖచిత్రం నటి గీత చిరునవ్వులు చిందిస్తూ మనోహరముగా మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది.

ఎం. భారతి (ఖర్గపూర్)

* * *

19.2.82 నాటి వైట్‌రోజ్ గీత ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర వారపత్రిక నన్ను విపరీతంగా ఆకర్షించింది.

ఎస్. భూషన్ బాబు (వెంప)

* * *

19.2.82 ముఖచిత్రము నటి గీత చాలా అందముగా వుంది. మమ్మల్ని ఎంతగానో ఆకర్షించింది.

కె. వి. వి. సత్యనారాయణ [గొరగనమూడి]

* * *

గీత ముఖచిత్రం మిక్కిలి అందముగా ఉన్నది. మమ్మల్ని చెప్పలేనంతగా ఆకర్షించింది.

ఎ. వెంకటరమణ [ప. గోనగూడెం]

* * *

19.2.82 నాటి ఆంధ్ర పత్రికవారపత్రిక ముఖచిత్రం నటిగీత అత్యంత ఆకర్షణీయంగా ఉంది. ఇంత మంచి ముఖచిత్రంతో మాకు పత్రిక అందించినందుకు మా ధన్యవాదాలు.

హమీదా షకీలా, గుల్షన్, గౌస్ [గుంటూరు]

సీరియల్స్

జీవితవనంలో కొత్తగాలి ముగింపు బాగుంది. సంధ్యలాంటివారు నిజ జీవితంలో లేక పోలేదు.

చింతా రంగనాయకులు (ధర్మవరం)

* * *

జీవితవనంలో కొత్తగాలి ముగింపు బావుంది. తార సీరియల్ బావుంది.

డి. వెంకటరమణమూర్తి (ఇచ్ఛాపురం)

* * *

ఫిబ్రవరి 19వ తేదీ మా (వా) పత్రిక చిరునవ్వులతో నటి గీత ముఖచిత్రము ఆకర్షణీయముగా మమ్మల్ని ఆకట్టుకుంది. జీవితవనంలో కొత్తగాలి సీరియల్ ముగింపు రసవత్తరముగా ఉంది. శ్రీమతి హజరాగారి తార ఇంటరెస్టుగా సాగుతోంది.

ఎం. నాగేశ్వరరావు, గురుమూర్తి, బాబూరావు (బైపల్లి)



అంధ్రప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి
శ్రీ భవనం వెంకటరామరెడ్డి

జీవితవనంలో కొత్తగాలి సీరియల్ నవల చాలా హుందాగా, ఉత్కంఠతతో ముందు కథకు ఎదురు చూచేలా రచించారు ఇందిరాదేవిగారు. కాని, కిరణ్ సంధ్యలను కలిపి సుఖాంతం చేయాలనే ఉద్దేశ్యంతో కమల పాత్రను ప్రవేశపెట్టి మరల తొలగించటం అంత బాగాలేదు. ఏమైనా రచయిత్రి గారు అభినందనీయులు.

ఎస్. భాస్కరాచార్యులు [ఏలూరుపాడు]

*　　*　　*

జీవితవనంలో కొత్తగాలి, 'తార' సీరియల్స్ చాలా బాగుంటున్నాయి. చదివినంతసేపు కాలము తెలియుటంలేదు. మనసుకి ఉల్లాసకరంగాను చాలా ఆసక్తిదాయకంగాను ఉంటున్నాయి.

భోగిరాజు రమణకుమారి, స్వరాజలక్ష్మి క్రొవ్విడి

*　　*　　*

19.2.82 గీత ముఖచిత్రంతో వెలువడిన పత్రికతో ముగిసిన జీవితవనంలో కొత్తగాలి సీరియల్ మా హృదయాలలో చెరగని ముద్రగా రచించిన కుందుర్తి ఇందిరాదేవిగార్కి మా హృదయపూర్వక కుసుమాంజలి.

డి కామేష్ [మొగల్తూరు]

*　　*　　*

జీవితవనంలో కొత్తగాలి నిజంగా చాలా బాగా మలిచారు, రచయిత్రి ఇందిరాదేవిగారు. రచయిత్రికి మా ధన్యవాదాలు. తార సీరియల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.


బి. ఎస్. ఆర్. మూర్తి [భువనేశ్వర్]

*　　*　　*

జీవితవనంలో కొత్తగాలి ఆదినుండి అంతము వరకు చాల ఆసక్తిదాయకముగా ఉన్నది. రచయిత్రి కుందుర్తి ఇందిరాదేవి గారికి మా అభినందనలు.

పి. చెంచురామయ్య [మద్రాసు]

(66 వ పేజీ చూడండి)





ఆకాశం కాటుక కొండలా ఉంది.

సుమారు నాలుగైదు రోజుల క్రితం ప్రారంభమైన ముసురు ఇంకా తగ్గుముఖం పట్టలేదు. ఆ రాత్రి కురిసిన వాన ఊరు ఊరంతటినీ జలమయం చేసింది. నిప్పుకు గాలి తోడైనట్లు, వర్షానికి ఈదురగాలి పైదోడై చెట్ల ఆకుల్ని పూతను రాల్చింది. కారెనుబోతుల్లాంటి మేఘాలు పూనకం వొచ్చినట్లు ఆకాశంలో అటూ, ఇటూ పచార్లు చేస్తున్నయ్. మధ్య మధ్య కండ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు, చెవులను బ్రద్దలు చేస్తూ ఉరుములు ...

ఓ పిల గోరీ మీద చతికిలబడి తలెత్తి ఆకాశంకేసి చూశాడు కోటయ్య.

ఉత్తర దిక్కున నల్లని మదపుటేనుగు లాంటి మేఘం వొకటి ఉధృతంగా లేచి నాలుగు చినుకులు జల జల రాల్చి దడబుడలు చేస్తూ దక్షిణాభిముఖంగా తరలి వెళ్ళింది. బ్రహ్మాండమైన ఓ మెరుపు ఆకాశాన్ని రెండుగా చీల్చింది. ఈదరగాలి శరీరాల్లో సూదులు గుచ్చుతోంది.

"తన్నదియ్యా ఈ ముసురు వొదిలే దెన్నడో" అని మనస్సులో అనుకొని జేబులోంచి చుట్టముక్కను బయటికి లాగి కొస కనుక్కుని కొరికి కాండ్రించి ఉమ్మి, అగ్గిపుల్ల గీచాడు కోటయ్య. గాల్లో తేమకు నెమ్మెక్కి కాబోలు ఎంత గీచినా పుల్ల మండ లేదు. విసుక్కుంటూ మరో రెండు పుల్లలు గీచాడు. అవీ మొండికెత్తినై. కోపంతో అగ్గిపెట్టెను దూరంగా విసిరికొట్టి "సుబ్బయ్యా!" అంటూ కేక వేశాడు కోటయ్య.

"ఏందయ్యా!" అంటూ గుడిసెలోంచి బయటకు వొచ్చాడు యానాది సుబ్బడు.

"వెధవపుల్లలు మండి చావడంలేదయ్యా. కొంచెం నిప్పు తెచ్చిపెట్టు చుట్టముక్కం టించుకోవాలి. చలి విముకలు కొరికేస్తున్నది" అన్నాడు కోటయ్య.

మండుతున్న పొయ్యిలోంచి కొరివికట్టె నొకదాన్ని చేత్తో పట్టుకొని వొచ్చాడు సుబ్బయ్య.

సన్నగా రాజుతున్న కొరివితో చుట్ట ముట్టించుకొని, రెండు దమ్ములు ఘాటుగా లాగి "వాహనాలేమైనా వస్తున్నయ్యా మాడు సుబ్బయ్యా" అన్నాడు కోటయ్య నవ్వుతూ.

నాలుగు దిక్కులూ కలయచూసి లేదన్నట్లు చెయ్యి విదిలించి "ఐనా ఈ వానలో, మబ్బులో ఎవరొస్తారులే కోటయ్య మామా" అని గుడిసెలోకి వెళ్ళిపోయాడు సుబ్బయ్య.

కాలుతున్న చుట్ట మసి వేలితో మితారంగా విదిలించి, కళ్ళజోడు అద్దాల్ని పంచె కొంగుతో తుడిచి, చొక్కా జేబులోంచి ఓ పాత ఉత్తరాన్ని బయటకు లాగి మనస్సులోనే చదవడం మొదలు పెట్టాడు కోటయ్య. ఉత్తరం బాగా మాసి నలిగి అక్కడక్కడా చిరుగులు కూడా పట్టింది. రెండేళ్ళ క్రితం తన కొడుకు వ్రాసిన జాబది.

నాన్నా!

ఇక్కడందరూ క్షేమం, మీరు క్షేమంగా ఉన్నారని తలుస్తాను. "విజ్జి" వొచ్చీరాని మాటల్తో "తాత, తాత" అంటున్నాడు.

ఇప్పుడు ముఖ్యంగా మీకు వ్రాయడమేమిటంటే, మీ రెక్కల కష్టంవల్ల నేను ప్రయోజకుణ్ణయ్యాను. ఇటీవల నాకు ప్రమోషనొచ్చింది. ఇప్పుడు నేను ఆఫీసర్నయ్యాను. ఇంకా మీకు శ్రమ ఎందుకు చెప్పండి. ఎన్నాళ్ళిలా కష్టపడతారు? కాబట్టి ఆ ఉద్యోగానికి వెంటనే రాజీనామా ఇచ్చి

వెంటనే ఇక్కడికి రండి. అంతా కలిసి వుందాము. మీ కోడలి అభిప్రాయం కూడా అదే.

మిమ్మల్ని చూడాలని వుంది కానీ పనుల వొత్తిడివల్ల రాలేకపోతున్నాను. వీలైనంత త్వరలో మీరే వొస్తే సంతోషిస్తాను."

ఉత్తరాన్ని పూర్తిగా చదివి దీర్ఘంగా ఓ నిట్టూర్పు వొదిలి, కాగితం మడిచి జేబులో పెట్టుకొని ఏదో ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నాడు కోటయ్య. గాలికి బాగా రాజుతున్న చుట్టముక్క రెండు వేళ్ళను చురుక్కుమనిపించింది. ఉలిక్కి పడి మళ్ళా మనలోకంలోకి వొచ్చి, ఆఖరు దమ్ము గట్టిగా లాగి ముక్కను దూరంగా విసిరికొట్టి, గోరీ గోడకు శరీరాన్ని జేరవేశాడు కోటయ్య. సినిమా తెరమీద బొమ్మలకుమల్లే ఉత్తరంలో అక్షరాలు తన కళ్ళ ముందు కదలాడటం ప్రారంభించినై.

అవును తన కొడుకు వ్రాసింది నిజమే. పసితనంలోనే తల్లిని పోగొట్టుకొన్న రాముణ్ణి ఎంతో అల్లారుముద్దుగా పెంచాడు తను. కంచంలో అన్నం కలిపి స్వయంగా తన చేతో గోరుముద్దలు తినిపించాడు. రాత్రిళ్ళు తన పక్కలో పడుకోబెట్టుకొని, వెన్నెల్లో చందమామనూ, నక్షత్రాల్నీ చూపిస్తూ ఎన్ని కథలు చెప్పాడు తన కొడుక్కి? తన కడుపు కట్టుకొని కొడుకును అపురూపంగా సాకాడు. తన సంతానానికి తన గతి పట్టకూడదని స్తోమత లేకున్నా ఎలాగో తంటాలుపడి బి. యే. దాకా ఇంగ్లీషు చదువు చెప్పించాడు తన కొడుక్కి. కాల క్రమాన రాముడు రామారావయ్యాడు తెలివైనవాడు కావటం వల్ల గవర్నమెంటు ఉద్యోగం సంపాదించుకొని ఇప్పుడు జిల్లా అధికారై నెలకు రెండు వేలు సంపాదిస్తున్నాడు. అంతా బాగానేవుంది కానీ ఈ ఉద్యోగం మానేసి తన దగ్గరకు వచ్చెయ్యమంటాడు కొడుకు ససేమిరా అంటున్నాడు తను. అక్కడే తనకూ వాడికీ పేచీ. ప్చ్. ఏమిటో ఈ కాలపు పిల్లల తీరే అంత.

"కోటయ్యా."

"ఆ! ఆ!"

"గిరాకీ తగిలింది లేచి రావయ్యా" అంటూ కేక వేశాడు సుబ్బయ్య.

చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని సుబ్బయ్య ననుసరించాడు కోటయ్య. సన్నగా పడుతున్న జల్లులో పాడెను మోసుకొచ్చి, దించి ఏడుపు ముఖాలతో నిలబడ్డారు నలుగురు మనుష్యులు. శవంకేసి రెండు క్షణాలు రెప్పార్పకుండా చూశాడు. పాపం! ఎవడో అభాగ్యుడు. పాతికేళ్ళకే పండంటి జీవితాన్ని పరిసమాప్తి చేసుకున్నాడు. ఇక అక్కడ నిలవడానికి మనస్కరించక చచ్చినవాడి వివరాలు చిట్టాకెక్కించి, భారంగా అడుగులు వేస్తూ వెళ్ళి సుబ్బయ్య గుడిసె ముందు నులకమంచానికి శరీరాన్ని జేరవేశాడు కోటయ్య. చల్లగాలి వీస్తున్నది. శ్మశానంలో వెల్లవెదురుగా పడివున్న మరమరాల కోసం కాట్లాడుకుంటున్న కాకుల గోలా, ఎదురుగా గంగరావిచెట్టు కొమ్మమీద తీతువుపిట్ట కూతా తప్ప మరే విధమైన అలికిడి లేదు. చల్ల గాలి కి మాగన్నుగా నిద్ర పట్టింది కోటయ్యకు. ఆ కలత నిద్దర్లో తెరలు తెరలుగా గత జీవిత స్మృతులు కళ్ళల్లో కదలాడినై. ముఖ్యంగా కొడుకును చూడటానికి తను వెళ్ళటమూ, ఆ రాత్రి భోజనాల సమయంలో, తనకూ కొడుక్కీ జరిగిన వాగ్యుద్ధమూ...

"మీ పేరు."

"చిత్రగుప్తుడు."

అయోమయంగా తనకేసి చూస్తూ బుర్ర గోక్కుంటూ నిలబడ్డాడు జవాను.

"అవునయ్యా! నాపేరు చిత్రగుప్తుడు. ఎవ్వరడిగినా ఆ పేరుతోనే పిలుస్తారు వెళ్ళి మీ అయ్యగారితో చిత్రగుప్తులవారొచ్చారని చెప్పు. వెంటనే అర్థం చేసుకుంటారు" అన్నాడు తను నవ్వుతూ.

"అయ్యగారు ఆఫీసర్లతో మాటాడుతున్నారు కూర్చోండి. ఐదు నిముషాల్లో పిలుస్తాను" అంటూ ఓ బల్ల చూపించి వెళ్ళిపోయాడు జవాను.

విశాలమైన హాలు. పైన పంఖాలు తిరుగుతున్నాయి. నలుగురు గుమాస్తాలు కుర్చీల్లో కూర్చొని కాగితాల్లో సతమతమవుతున్నారు. బహుశా ఏమీ తోచడంలేదు కాబోలు ఓ సంగనామాల సెక్షను హెడ్డు ఓ గుమాస్తాను దబాయిస్తున్నాడు. పద్దెనిమిది సంవత్సరాల అమ్మాయి టైపు మిషన్ని ధణ ధణ లాడిస్తున్నది.

కొడుకు దర్జాకూ, గౌరవ ప్రతిష్ఠలకూ పొంగిపోతూ నాలుగైదు నిముషాలు అలాగే కూర్చున్నాడు తను.

"నాన్నా! ఎప్పుడొచ్చారు బాగున్నారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు రామారావు వొచ్చి.

"తెల్లారకట్ల మెయిల్లో వచ్చాను. నీ ఇంటి అడ్రసు కాగితం ఎక్కడో పోగొట్టుకున్నాను. ఎవరో పుణ్యాత్ముడు ఆఫీసు అడ్రసు చెప్పాడు. కోడలు కులాసాగా వుందా? చిన్నోడు బాగున్నాడా" అంటూ కుశల ప్రశ్నలడిగాడు తను ఆప్యాయంగా.

ఈ లోగా కారు స్టార్టు చేశాడు డ్రైవరు. పదినిముషాల్లో అందరూ ఇల్లు చేరుకున్నారు.

ఆ మధ్యాన్నం భోజనాల సమయంలో "నాన్నా! మీరు మరోలా అనుకోకుంటే ఓ మాట చెప్పాలని వుంది" అన్నాడు రామారావు తన కళ్ళల్లోకి చూస్తూ.

కొడుకు ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూశాడు తను.

"నాన్నా! మీరు చేస్తున్న ఉద్యోగం మానెయ్యాలి. ఆఫీసులో ఇప్పటికే అందరికీ తెలిసిపోయింది. "చిత్రగుప్తుడి కొడుకు" అంటూ నాకు పేరు కూడా పెట్టారు. ఫలానా ఆఫీసరు తండ్రి శ్మశానంలో శవాల లెక్కలు వ్రాస్తున్నాడంటే అదెంత తలవంపుల విషయమో ఆలోచించండి" అన్నాడు రామారావు.

"అవును మామయ్యా. దయచేసి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి వెంటనే ఇక్కడికొచ్చేయండి. అంతా కలిసి వుందాము" అంటూ కొడుక్కి వంతపాడింది కోడలు.

"ఎబ్బే లాభంలేదురా, పుట్టినప్పుడే పీనుగుల మీద పడి బ్రతకమని నా నొసట రాశాడు భగవంతుడు. నా బ్రతుకంతా శ్మశానంలో ఏళ మారి పోవాల్సిందే. నా ఉద్యోగం వల్ల నీ గౌరవ ప్రతిష్ఠలకు లోటొస్తున్నదని అంటున్నావు. కానీ నీ వల్ల నా హోదా పెరిగింది. ఫలానా ఆఫీసరు 'కోటయ్య కొడుకు' అని అందరూ అంటున్నారు మన ఊళ్లో" అంటూ కొడుక్కి జవాబు చెప్పాడు తను. తర్వాత కొడుక్కీ తనకూ చిన్న వాగ్యుద్ధం జరిగింది. ఆ సాయంత్రం ఊరికి తిరుగు ప్రయాణమవుతున్నప్పుడు కొడుకూ, కోడలూ ముఖాలు చిన్నబుచ్చుకున్నారు బాధతో బస్సెక్కి ఊరు చేరుకున్నాడు తను. అంతే! ఆనాటి నుంచీ ఇద్దరిమధ్యా ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు. రాకపోకలసలే లేవు.

"కోటయ్యా!"

"........."

"నీ ఇల్లు బంగారంగానూ. పట పగ్గ

సంగమం

కలవరిస్తున్నావేమిటయ్యా. ఈ వాన వొదిలేట్టు లేదయ్యా చీకట్లు కమ్ముకొస్తున్నయ్. ఏదో ముసించిందయ్యా ఈ ఊరికి. వెళ్ళు. పెందరాళే నాలుగు మెతుకులు తిని రావయ్యా'' అంటూ కోటయ్యను తట్టి లేపాడు సుబ్బయ్య

బద్ధకంగా ఆవులించి, చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని ఆకాశం కేసి చూసి ''మళ్ళీ ఏదో ముంచుకొచ్చేట్టుంది'' అని మనస్సులో అనుకొని మెల్లగా అడుగులు వేస్తూ బయల్దేరాడు కోటయ్య.

కాల ప్రవాహంలో ఇరవైనాలుగు గంటలు కొట్టుకొని వెళ్ళిపోయినై.

చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని కోటయ్య డ్యూటీకి బయల్దేరి వెళ్తున్నప్పుడు దారిలో ఓ ఉత్తరం చేతికందించాడు పోస్టు జవాను. ఆత్రంగా కవరు చించి కాగితాన్ని బయటకులాగి మడతలు విప్పాడు కోటయ్య.

''నాన్నా !

క్షేమం. నా తప్పిదాన్ని మన్నించండి. అనవసరంగా ఇన్నాళ్ళూ మీ మనస్సు నొప్పించాను. మీరెంత కర్తవ్యపరాయణులో ఇప్పుడర్థం చేసుకున్నాను. ఇప్పుడు ముఖ్యంగా మీకు వ్రాయడమేమిటంటే కొన్ని కారణాల వల్ల ప్రభుత్వం నన్ను బలవంతంగా రిటైరు చేసింది. రేపొద్దుండి ఉదయం బయలుదేరి అందరం మన ఊరు వస్తున్నాము. ఇక నేను మీదగ్గరే వుంటాను. మిమ్మల్నొదిలి వొక్క క్షణం గూడా వుండను.''

ఉత్తరం మరో పర్యాయం చదువుకున్నాడు కోటయ్య. కళ్ళవెంట ఆనంద భాష్పాలు జలజలా రాలినై. అవును. తన రాముడు ఇక తన్నొదిలి ఎక్కడికీ వెళ్ళడు. వెళ్ళలేడు. ఎప్పుడూ తన దగ్గరేవుంటాడు... అని మనస్సులో అనుకుంటూ ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ శ్మశానం చేరుకున్నాడు. దారిలో ఇద్దరు స్నేహితులు ఎదురైతే కొడుకు వ్రాసిన ఉత్తరం వాళ్ళకు చూపించాడు. తండ్రీ కొడుకులు ఏకమౌతున్నందుకు వాళ్ళూ సంతోషపడ్డారు.

''ఏందయ్యా! అంత సంబరం. పట్టపగ్గాల్లేకుండా వున్నావు. కొంచెం తమాయించుకో'' అన్నాడు సుబ్బయ్య నవ్వుతూ కోటయ్య వాలకం గమనించి.

రివర్స్ గేర్

నాయకులు అధికారం బస్సులో
పరిగెడుతుంటే
సామాన్యులు చెట్లలా, పుట్లలా
వెనుకబడి పోతారు
ఎన్నికల గేటు వద్ద—
బస్సును రివర్స్ గేర్ పట్టిస్తే
సామాన్యులు అసామాన్యుల్లా
ముందుకు పరిగెడతారు.

— రమణ శ్రీ

''అవును సుబ్బయ్యా! రాముడు రేపొస్తున్నాడట. ఇక నా దగ్గరే వుంటాడట. నన్నొదిలి ఎక్కడికీ వెళ్ళడట ఉత్తరమొచ్చింది ఇదిగో చూడు'' అంటూ సుబ్బయ్యకు కొడుకు వ్రాసిన జాబు చూపించాడు కోటయ్య.

''మంచిదయ్యా! మళ్ళీ ఇన్నాళ్ళకి తండ్రీ కొడుకులు వొకటౌతున్నారు. రగిలే స్వర్గమెక్కడికి పోతుందయ్యా నీ పిచ్చిగానీ రేపు సాయంత్రం మనింటికొచ్చి బాబుగార్ని చూసొస్తాలేవయ్యా'' అని గొయ్యి త్రవ్వకం పూర్తిచేసి పారనూ, గునపాన్నీ చేతో పట్టుకొని వెళ్ళిపోయాడు సుబ్బయ్య.

ఆ సాయంత్రమే ఇంట్లో సామానులూ అన్నీ సర్ది, ఇల్లంతా శుభ్రంగా వుంచాడు కోటయ్య. మార్కెట్టుకు వెళ్ళి కొడుకు కిష్టమైన కూరలు పట్టుకొచ్చాడు. రాత్రి చీకటో నులక కుక్కిలో పడుకొని, ఆకాశాన్నీ నక్షత్రాల్నీ చూస్తూ అలాగే నిద్రలోకి జారుకున్నాడు.

భళ్ళున తెల్లవారింది- బాదంచెట్టు మీద కాకులు గోల చేస్తున్నయ్. గోవింద నామాలు వల్లిస్తూ నిద్ర లేచాడు కోటయ్య. ఇంటి తలుపు తీసి స్నానానికి పొయ్యి వెలిగించే ప్రయత్నాలు ప్రారంభించాడు.

''కోటయ్యా!'' అంటూ వాకిట్లో ఎవరో కేక వేశారు.

''ఆ! ఆ! వస్తున్నా'' అంటూ స్నానాల గదిలోంచి బయటకు వచ్చి తలుపు తీశాడు కోటయ్య.

వీధి గుమ్మంముందు పోలీసు జీపు ఆగి వుంది. అందులో వొక ఇన్స్పెక్టరు

కూర్చొని వున్నాడు. ఇరుగు పొరుగు వాళ్ళు జీపు చుట్టూ మూగి గుసగుస లాడుతున్నారు. ముందుకు తోసుకవచ్చే జనాన్ని ఓ కానిస్టేబులు వెనక్కి నెడుతున్నాడు.

"దండాలు బాబూ! ఇలా దయచేశారేంటయ్యా?" ఇనస్పెక్టర్ని అడిగాడు కోటయ్య చేతులు కట్టుకొని.

చేతులో పేపర్ని ముఖానికి చాటు చేసుకొని చెప్పమన్నట్టుగా కానిస్టేబులు కేసి చూసి సైగ జేశాడు ఇనస్పెక్టరు.

"కోటయ్యా, ఊరి పొలిమేర దగ్గర నీ కొడుకూ, కోడలూ వస్తున్న కారును లారీ గుద్దుకొంది. కొన ఊపిరితో కొట్టుకుంటున్నాడు—కోడలికి గూడా బలంగా గాయాలు తగిలాయి గానీ ప్రమాదం లేదు. పిల్లవాడు మాత్రం చెక్కు చెదరలేదు. వాళ్ళను ఎవరో గుర్తుపట్టి నీ అడ్రసు చెబితే వచ్చాం. హాస్పిటల్‌కు వెళ్దాం పద" చెప్పాడు కానిస్టేబులు హీనస్వరంతో.

కాళ్ళ క్రింద భూమి కంపించింది కోటయ్యకు. వెర్రిచూపులు చూస్తూ అలాగే నిలబడిపోయాడు నోటమాట రాక.

ఇద్దరు కానిస్టేబుళ్ళు, జబ్బల క్రింద చేతులువేసి కోటయ్యను జీపెక్కించారు. మరో ఐదునిముషాల్లో హాస్పిటల్ చేరుకుంది జీపు. డాక్టర్లు అప్పటికే రామారావు గాయాలకు కట్టుకట్టి స్పృహ తెప్పించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఓ మంచం మీద రామారావు భార్య గాయాలతో మూలుగుతూ పడివుంది. ఇద్దరు డాక్టర్లు ఆమెకు చికిత్స చేస్తున్నారు. పసివాడు మాత్రం తనకేమీ పట్టనట్టు ఓ మూల ఆడుకుంటున్నాడు.

"రాముడూ! రాముడూ! నేను మీనాన్నను ఒక్కసారి కళ్ళు తెరిచి చూడు నాయనా" అంటూ కొడుకు గుండెలమీద తలానించి కన్నీరు మున్నీరైనాడు కోటయ్య.

అతి కష్టంమీద కళ్ళు తెరిచి "ఇక నీ దగ్గరే వుంటాను నా...న్నా. నిన్నొదిలి ఎ...క్క...డికీ వెళ్ళను" అని ఇంకా ఏదో చెప్పబోయి తల వాల్చేశాడు రామారావు.

కోటయ్య గుండెల్లో వెయ్యి గుడ్లగూబలు కూసినై. కన్నకొడుకు తన కళ్ళముందే వెళ్ళిపోతున్నాడు.

ఆ సాయంత్రం ఆరింటికి దర్యాప్తూ, ఇతర అధికార లాంఛనాలూ పూర్తయ్యాక శవాన్ని కోటయ్యకు అప్పగించారు అధికార్లు. పెట్రొమాక్సు లైట్ల వెలుగులో కొడుకు శవాన్ని శ్మశానానికి చేర్చి వివరాలు తన చిట్టాలో వ్రాసుకున్నాడు కోటయ్య.

"నాకు చేతులు రావటంలేదయ్యా" అంటూ కోటయ్య చేతులు పట్టుకొని బావురుమన్నాడు సుబ్బయ్య.

పెల్లుబికి వచ్చే దుఃఖాన్ని దిగమింగి సుబ్బయ్య భుజం తట్టాడు కోటయ్య. ఐదు నిముషాల్లో అంతా పూర్తయింది. తల్లిగర్భం లోంచి వచ్చిన రామారావు ధరణి గర్భంలోకి వెళ్ళిపోయాడు.

చిక్కటి చీకటి తెర లోకాన్ని దట్టంగా కప్పింది. కన్ను పొడుచుకున్నా కనిపించని కటిక చీకటి. అప్పుడే ఎవరో వచ్చి పిల్ల గోరి దగ్గర దీపం పెట్టి వెళ్ళిపోయారు. ప్రమిదలో జ్యోతి నిశ్చలంగా వెలుగుతూ క్షణ భంగురమైన మానవ జీవితసత్యాన్ని లోకానికి చాటుతోంది. శ్మశానంలో ఓ పక్క దీనంగా ఏడుస్తోంది. ఎందరో అభాగ్య జీవుల కన్నీటి గాథలకు సాక్షీభూతంగా నిలిచిన గోరీలు కోటయ్యకు మౌనంగా తమ సానుభూతి వందజేసినయ్.

అతి కష్టంమీద లేచి నిలబడి చిట్టా పుస్తకాన్ని చంకలో పెట్టుకొని ఆ చీకట్లో తడుముకుంటూ భారంగా ఇంటికేసి నడవడం మొదలెట్టాడు కోటయ్య. ఇక ఈజీవితమంతా ఇలాగే తడబడుతూ గడపాలి. తప్పదు.

"నీ దగ్గరే వుంటా నాన్నా, ఇక నిన్నొదిలి ఎక్కడికీ వెళ్ళను" అన్న మాటలు గాలిలో లీనమై కోటయ్య చెవులకు సోకినై.

అవును. తన కొడుకు ఇక తన్నొదిలి ఎక్కడికీ వెళ్ళడు. వెళ్ళలేదు. తన దగ్గరే, తనకు సమీపంలోనే వుంటాడు. కాకుంటే భూగర్భంలో ...

ఒకసారి వెనక్కితిరిగి చూసి ఆ చీకట్లో నక్షత్రాల గుడ్డి వెలుగులో నడక సాగించాడు కోటయ్య.

వారఫలం

12-3-1982 శుక్రవారం మొదలు 18-3-1982 గురువారం వరకు

★ మేషం : వ్యాపారం బాగా ఉండటం, క్రయ విక్రయాలు సాధింపబడటం, చాలాకాలంగా ఆగిన వ్యవహారంలో ప్రగతి కనిపించడం, కొత్తగాపద్దైనా ప్రారంభించనున్న అనుకూలంగా ఉండటం, ఆదాయం లభించటం గమనించగలరు. స్త్రీలకు: క్రమ ముగా వారాంతంలో చిక్కులు తొలగటం, శుభకాలం అనిపించటం సంభవం.

★ వృషభం: వృత్తియందు అధికంగా ఆదాయముంటుంది.అన్నిరంగాలవారికి అనుకూలదినాలే. పత్రికా ప్రకటన కర్తలకు, రచనా విధానంలో చేయి తిరిగిన వారికి శుభకాలం. గత కాలానికికన్నా వచ్చు కాలం మేలనిపించే మార్గం రాడిగా కనిపిస్తుంది. స్త్రీలకు.రక్షణ శాఖ యందున్నవారు ఉన్నతోద్యోగమందున్నవారికి లాభదాయకమే. ఆరోగ్యలోపం లేదు.

★ మిథునం : ఈ వారమంతా వృత్తిలో శ్రద్ధవహించాలి. త్వరలో ఏదో మేలు జరగనున్నదని గ్రహించాలి. ఆదాయంలో లోపం రాదు గాని, నాల్గు విధాలా ఖర్చు చేయవలసిన పరిస్థితులు ఏర్పడనున్నది. స్త్రీలకు : చిత్రకళలందు, చిత్ర రంగమందు పరిచయమున్నవారికి అవకాశాలు లభ్యం కానున్నవి.

★ కర్కాటకం : అధికాదాయానికి,అనుకోని విధముగా అధిక వ్యయానికి అవకాశం గల వారం. సినిమా,నాటకరంగం,సాహిత్యరంగంలో ఏమాత్రం ప్రవేశమున్నా నూతనావకాశాలు లభించనున్నవి. మీ తాలూకు వస్తువులు మతిమరుపు వలన పోగొట్టుకుంటారేమో,జాగ్రత్త. స్త్రీలకు. నూతన విషయ సేకరణకు ధనలబ్ధికి అవకాశం ఉన్నది.

★ సింహం: చాల దూరం ప్రయాణించనున్నారనీ, బంధువులతో ఇష్టాగోష్ఠి జరుపగలరనీ క్రీడావనిలో అవకాశాలు లభింపగలవని కొందరకురాజకీయంగా బాగుండగలదనీ చెప్పవీలున్నది. బంధువర్గీయులతో శుభకార్యాలోచనలు చేయగలరని తెలుస్తున్నది. స్త్రీలకు: గృహం, భూముల విషయంలో మార్పులేమైనా ఉండవచ్చు.

★ కన్య : ఉద్యోగంలోగాని, మీరుచేసేవృత్తిలోగాని మీది కళాసాహిత్యరంగమయినా, పత్రికా ప్రకటన వ్యవహారాదులైనా, అవకాశాలుండగలవు. ఆదాయం యథాప్రకారానికన్నా హెచ్చుగ ఉంటుందని ఎలా చెప్పవచ్చు. స్త్రీలకు పత్రికా రచనావకాశాలో, గ్రంథ రచనావకాశమో, లభించి తద్వారా ఆదాయమున్నదని గ్రహించాలి.

★ తుల : ఏ విధంగా చూచినా, నూతనావకాశాలకు లోపంరాదు. ఆరోగ్య లోపం రాదు. హాయిగా ప్రశాంతంగా, నూతన వస్తుసేకరణతో, అప్పులు వసూలు కావటంతో రాజకీయంగా బాగుండటంతో వారం గడుస్తుంది. స్త్రీలకు కుటుంబానందం, సుఖ సంతోషాలకు క్రీడారంగావకాశాలకు లోపం లేదు.

★ వృశ్చికం : ధన రాబడికి, వ్యాపారంలో అనుకూలతకు, క్రయ విక్రయాలు లాభదాయకం కావటానికి, రాజకీయంగా కొందరకు నూతనావకాశాలు లభించుటకు ఏమాత్రం లోపం లేదు. స్త్రీలకు ఏ రంగంలో గాని ఎలాంటి లోపం లేదు. ఆదాయం గల వారం

★ ధనుస్సు : మీ సహాయం కోరియో, మీ వద్ద నుండి ధనం ఆశించియో, దగ్గర బంధువులు ఇంటికిరానున్నారు. చేతనయినంత సాయం చేయటం మానవ ధర్మం. "సొంత లాభమైనా కొంతమానుకోవాలి" అని గ్రహించటం న్యాయం. స్త్రీలకు : కుటుంబానందం, సంతానం మూలాన ప్రోత్సాహకరమయిన వార్త వింటారు.

★ మకరం : ఈరాశివారికి అధికవిజయ వంతమైన వారం. ధనాదాయం, కొందరకు ఉద్యోగములో అభివృద్ధి, పై అంతస్తుకు పోయే మార్గానికి అవకాశమున్నది. కొందరకు పాడి పంటల యందు అభివృద్ధి చెప్పవీలున్నది. స్త్రీలకు, కళా సాహిత్య రంగాలలో నూతనావకాశాలు, సభా కార్యక్రమంలో జోక్యం కలుగజేసికొనేఅవకాశమున్నది.

★ కుంభం: అన్ని రంగాలలో నూతనావకాశాలు ఉంటాయి. ఆశించిన విధంగా ధనలబ్ధి గలదు. చాలమంది దూర ప్రయాణం చేయవలసిన పరిస్థితులేర్పడుతాయి. కొందరకు సభా గౌరవమో, ఆకాశవాణి దూరదర్శినులందు అవకాశాలో అంటే కళారంగావకాశాలు లభించగలవు. స్త్రీలకు : నాల్గు విధాలా మేలైన, లాభదాయకమైన వారం.

★ మీనం : బంధు వినోదానికి అవకాశం గల వారం. ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది. చాలమందికి దూర ప్రాంతాలకు పయనించే అవకాశాలు ఉంటాయి. ఇతరుల చేత చిక్కిన కొన్ని ధనం అందగలదనే ఆశ జనిస్తుంది. స్త్రీలకు శుభ కార్యాలోచనలు, కొందరకు వివాహ ప్రయత్నాలు ఫలవంతం కాగలవు. ఆరోగ్య లోపం లేని వారం.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వేణి — విజయవాడ

భావితరానికి పునాదిరాళ్ళ వంటి విద్యావంతులైన యువతీ యువకులు నేడు చెడు వ్యసనాలకు బానిసలై అసహ్యంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ?

నిజమే. యువతరం నేడు వ్యసనానికి బానిస. ఏదో వ్యసనం లేకపోతే—నాగరికం కాదన్న దురభిప్రాయం ఒకకారణం అనుకుంటే— పెద్దతరంపై తిరుగుబాటుకి చిహ్నం అని రెండో కారణం చెప్పుకోవచ్చు. ఎదిగేపిల్లలు చుట్టూ వాతావరణం వారిపై చాలా ప్రభావం చూపుతుందన్న సంగతి మరిచిపోయి పెద్దలు ప్రవర్తించిన ఫలితమే యీ వ్యసనాభరితమైన యువత. లేకపోతే—చక్కగా చదవమంటే తిరుగుబాటు పరీక్ష రాయడానికి బాకు ఆధారం. మహ విద్యార్థినులని హింసపెట్టడం సరదా. బూతు సినిమాలు చూడడం, బూతు పుస్తకాలు చదవడం గొప్ప అనుకోవడం... యిదంతా ఏమిటి? ఎందుకింత నిరుత్సాహం ఆవరించిన వీళ్ళు తిరగబడవలసిన వాటిపై తిరగబడరు ? అనవసరపు చిన్న విషయాలని తప్పి తలలెత్తుకుంటారెందుకో? ఈపికట్టుగా వీరు సాధించలేనిది లేదు. విడిగాసాధించకల్గేదిలేదు. చదువు సంఘిక బాధ్యతలు వ్యక్తిత్వం పెంపొందించుకొనే కార్యక్రమాలు వీరిని ఎందుకు ఆకర్షించడంలేదు ? మీ విజయవాడే తీసుకోండి. యువకులు యువతులు పూనుకొంటె మీ వూరు బాగుచేయలేరా ? మీ రోడ్లు శుభ్రంగా వుంచేలా చూడలేరా ? మీ గోడలు బాగు చేసుకోలేరా? కాని చెయ్యరు. నాలుగురోడ్ల జంక్షన్‌లో నిలబడి పొగలు వదులుతూ సెగలు కక్కుతూ గివ్‌అండ్‌గాసిప్ మాటుకు కొడతారు. . .

జె ఆర్. ఆర్. - భీమాయి

కృష్ణ భగవానుడు గీతోపదేశం చేసినప్పుడు అర్జునుడు కాక యింకెవరు లేరా? ఉన్నారా?

ఉండే ఉంటారు. వినిపించుకొని వుండరు!

కె. బి. జి. — అడవిపాలెం

మీరు మీ భర్తను డియర్ అని సంభోధిస్తారు కదా ? అలా అనడంలో మీ అభిప్రాయం ?

నేనేం నవలా నాయికనా, సినీహీరోయిన్‌నా, అధునాతన అత్యాధునాతన మహిళామణినా అలా పిల్చిగా పిలవడానికి ? నేను మామూలు గృహిణిని. అదిమరిచిపోకండి. డియర్లు డార్లింగులూ, స్వీటీలూ అన్నీ నా మనవడికే ! !

జి ఎస్ పి. యస్. — భట్నిపోలు

పెళ్లికిముందు పూర్వశిలా కనిపించిన ప్రేయసి ఇప్పుడు రాక్షసిలాగా కన్పిస్తోంది. తక్షణం తరుణోపాయం సెలవీయ వేడెదన్ ?

ప్రేయసిని పెళ్లిచేసుకుంటే యిదే చిక్కు గురవా! అని మీ స్నేహితులే చెప్పివుందురే! పెళ్లి అయిన సంగతి మరిచిపొండి, ప్రేయసిలాగే కన్పిస్తుంది భార్యకూడా !

వినీత, రాగిణి, సరోజ - జంషెడ్‌పూరు

మావెంట ఒక అబ్బాయి వస్తూంటాడు. ఎలా రాకుండా చేయడం ?

పోనీ యీ కార్డు ఆంధ్ర సరిహద్దు నుంచి రాస్తే ఏ తెలుగు సినిమానో చూసి యిలా హీరో పోజులు పెడుతున్నాడనుకొందును. అదీ లేకుండ ఏమిటి పోకిరీతనం? ఆశ్చర్యంగ వుంది. మీరు వాడిని ఇగ్నోర్ చెయ్యండి. అదేమందు.

ఎమ్. ఎస్. పి. — విజయవాడ

ఉద్యోగంలో ఉన్న లెక్చరర్ తనకంటే అంద విహీనమైన వడిని కేవలం స్వార్థంకోసం (గత్యంతరంలేక) చేసుకోవడం, తరువాత అతన్ని కేర్ చేయక పోవడం ఏంది మీ ఆడవాళ్ల మనస్తత్వం ?

సౌశీల్యాన్ని మంచితనాన్ని చేతకానితనంగా జమకట్టే మీరు నాకు వింత మనస్తత్వం లాగే తోస్తుంది. చేసుకునే ముందావిడగారి జీతం, చేసుకున్నాక ఆమెగారి స్వార్థం కన్పిస్తాయా ?.

పిహెచ్ ఎన్. — నిడదవోలు

అక్కయ్యా, ఆడదానికీ-ఈరోజుల్లో మాంగల్యానికి విలువ లేకుండ వుంది. మగవడు ఆడది ఒకలాగే తయారవుతున్నారు ఏమిటీన్యాయం ?

ఇదే న్యాయం. లేకపోతె ఏమిటి సోదరీ, మాంగల్యానికే విలువగాని మనిషికి చూపక్కర లేదా ?.

ఎన్. ఎన్. — బెల్లంపల్లి

కథలలో నవలలో విదేశాల గూర్చి వర్ణించేవారు స్వయంగా చూసి వచ్చి వ్రాస్తారా, లేక చూడకుండానే వర్ణిస్తారా?

మనవాళ్ళు అంత పనీ చేయకలరు!

పి. ఎన్. ఎమ్ — అర్కపల్లి

సహధర్మచారిణి అంటే అర్థం తెలయచేస్తారా ?

కూడా వుండి ధర్మాచరణ చేసేది భార్యకదా. అదే అర్థం !



నిజమైన అందం హఠాత్తుగా రాదు. అయితే, లాక్టొ-కేలమైన్ ప్లస్‌ను నియమంగా వాడితే,
తేడా నెమ్మదిగా మీకే తెలుస్తుంది. మీ వంటి ఛాయ, మరింత తేటగా, మరింత తాజాగా మారుతుంది.
లాక్టొ-కేలమైన్ ప్లస్‌లో మీ చర్మానికి కొత్త జీవంపోసే ఒక ప్రత్యేక ఫార్ములా వుంది.
దానిలోని '<u>ఎలాంటోయిన్</u>' మిడిసిపడే యవ్వనపు కాంతినిస్తుంది.
మెత్తని, నున్నని దేహఛాయకోసం, తేమను చేకూర్చే <u>విటమిన్-ఇ</u> దీనిలో వుంది.
విచ్ హాజల్ అనే నాణ్యకు ఎస్ట్రింజెంట్ మీ ముఖాన్ని కుసుమకోమలంగా
చేస్తుంది. లాక్టొ-కేలమైన్ ప్లస్.
రాత్రీ పగలూ కాస్త రాసుకోండి. చంద్రబింబంలా మీ సౌందర్యం వెల్లి విరుస్తుంది.

లాక్టొ-కేలమైన్ ప్లస్

డూఫర్-ఇంటర్‌ఫ్రాన్ లి. (కాస్మెటిక్స్ డివిజన్)

మీ వంటిఛాయకు యవ్వనపుకాంతి నిస్తుంది.

Sista's-DIL-693 81 K Tel

(గత సంచిక తరువాయి)

సీరియల్

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

సుజాత చివాలున లేచి కూర్చుంది.

మంచం దిగి పడక గదిలోనుంచి బయటి కొచ్చింది. శరీరం కాగిపోతున్నట్టుంది. నాలుక పిడారిపోతున్నది. పెదవులు తడారిపోతున్నయ్. గొంతు పిడచకట్టుకుపోతున్నది.

సుజాత డైనింగ్ హాలులోకి వచ్చింది.

ఫ్రిజ్ తెరిచింది.

వాటర్ బాటిల్ తీసింది.

బాటిల్ ఎత్తి గటగటా నీరు తాగింది.

ఆ చల్లటి నీళ్లే ముఖంమీద చల్లుకుంది.

బాటిల్ డైనింగ్ టేబుల్‌మీద ఉంచింది.

ఫ్యాన్‌వేసి, డైనింగ్ టేబుల్ ముందుకు కుర్చీ లాక్కుని కూర్చున్నది.

హాలంతా పరికించి చూసింది.

ఈ వెలుతురు ఎక్కడ్నుంచి వస్తోంది?

తను లైటు వెయ్యలేదే?

ఎక్కడ్నుంచీ వెలుగు?

గెస్టురూం వెంటిలేటర్ అద్దంలోనుంచి వెలుగు ప్రసరిస్తోంది. అది బెడ్‌లైట్ వెలుగు కాదు. ట్యూబ్‌లైటే వెలుగుతోంది. అందుకే ఈ హాల్లో ఇంత వెలుగు పడుతోంది.

అంటే? శరత్‌బాబు ఇంకా నిద్రపోలేదన్న మాట! మేలుకొనే ఉన్నాడు.

ఏం చేస్తున్నాడో?

"టంగ్ ... టంగ్ ..." సుజాత ఉలిక్కి పడింది! లేచి అలాగే నిలబడిపోయింది.

హాల్లో గోడ గడియారం గంటలు కొడ్తున్నది.

ఒకటి ... రెండూ ... పది ... పదకొండు ... పన్నెండు ...

పన్నెండు గంటలు లెక్కపెట్టింది.

గట్టిగా గాలి పీల్చి వదిలింది.

ఫ్యాన్ గాలి ముఖానికి చల్లగా తాకుతోంది.

హాయిగా ఉంది.

ఏదో పట్టుదల ఆమెను చుట్టేస్తున్నది.

మొండి ధైర్యం ఆమె గుండెలో కసరత్తులు చేస్తున్నది.

పన్నెండు దాటింది.

ఇంకా లైటు వేసుకొని అతను గదిలో ఏం చేస్తున్నాడు? ఫార్ములా పేపర్లు చూస్తున్నాడా? ప్రసాద్ దగ్గిర నుంచి తీసుకొని తన దగ్గిర పెట్టుకొని ఉంటాడు.

వీళ్ళిద్దరి మధ్య ఉన్నది స్నేహబంధం కాదు.

వీళ్ళని విడదీయరానిబంధం — ఆ ఫార్ములాలోనే ఉన్నది. ఆ ఫార్ములా వెనక ఉన్న రహస్యం ఏమిటి?

ఆ డాక్టర్‌గాడి వ్యవహారం ఏదో తనే తేల్చి పారేయ్యాలి. వీడి బ్లాక్‌మెయిల్ పాయింటు ఏదో తనే బయటికి లాగాలి.

ఎలా? ఏం చెయ్యాలి? రెడ్ హాండెడ్‌గా పట్టాలి!

ఆ తలుపు హఠాత్తుగా తోస్తే — దొరికి పోతాడు. రెడ్ హాండెడ్‌గా దొరికిపోతాడు.

అప్రయత్నంగానే ఆమె అడుగులు వేస్తున్నది. గెస్టురూం తలుపు దగ్గిరకు వచ్చి ఆగింది. డోర్ నాబ్‌మీద ఆమె వేళ్లు పడ్డాయి

ఒకటి — రెండూ — మూడూ ...

తలుపు తెరుచుకుంది!

బార్లాగా తెరుచుకుంది —

"ఇంత ఆలస్యం అయిందేం?" వెనక్కు తిరక్కుండానే అన్నాడు అతను.

టేబుల్‌మీదకు వంగి ముందున్న పేపర్లు చూస్తున్నాడు.

రాస్కెల్! వీడికెలా తెలిసింది తను వస్తుందని? మనిషికి చీమ కుట్టినట్టయినాలేదు. మహా తాపీగా కూర్చున్నాడు. వెనక్కు తిరిగియినా చూడటం లేదు.

"నేనొస్తానని నీ కెలా తెలుసు?"

"తెలుసు" ఆ గొంతులో ఎలాంటి ఉద్రేకం లేదు.

"అదే! ఎలా తెలుసునని అడుగుతున్నా?"

"ప్రశ్నకు ప్రశ్న సమాధానం కాదు. నా ప్రశ్నకు నువ్వింకా సమాధానం చెప్పలేదు."

జరిగిన కథ - 2 : ఢిల్లీ కాన్ఫరెన్స్‌కని వెళ్లిన శివప్రసాద్ అక్కడికి వెళ్లకుండానే తన ఫ్రెండ్ శరత్‌బాబుతో తిరిగొచ్చిన భర్తను చూసి ఆశ్చర్యపోతుంది సుజాత. తమ కాన్ఫరెన్సుకు వెళ్లి తిరిగొచ్చేవరకు శరత్ ఇక్కడే వుంటాడని చెప్తే ఏం చెప్పాలో తోచక ఆలోచన్లో పడిపోతుంది. ప్రసాద్ ఢిల్లీ వెళ్లకపోవడానికి గల కారణమేమిటో చెప్పకపోవడంతో, ఏమేమో వూహించుకొంటుంటుంది సుజాత.

"ఏమిటి నీ బోడి ప్రశ్న? నన్ను ప్రశ్నించే అధికారం నీ కెవడిచ్చాడు?" పరుషంగా అన్నది.

"వాడు ... శివా ... ఇప్పుడే నిద్రపోయాడా?" అతని గొంతు చల్లగా ఉంది.

"యూ రాస్కెల్ — యూ —" సుజాత కోపంతో కుతకుతలాడింది.

శరత్‌బాబు గిర్రున వెనక్కు తిరిగేడు. ఆమె ముఖంలోకి చూశాడు. నిప్పులు చెరుగుతున్న ఆమె కళ్ళలోకి చూశాడు.

"ఈజీ బేబీ ఈజీ! రా! ఇలా కూర్చో!" బెడ్ చూపించాడు.

అతడి కళ్ళల్లో గుర్రాల స్వారీ కన్పించింది. ఆ గుర్రపు డెక్కల చప్పుళ్లు ఆమె గుండెలో ప్రతిధ్వనించాయి.

"నువ్వు ... నువ్వు ... మోసగాడివి. బ్లాక్ మెయిలర్‌వి. నీ సంగతి నాకు తెలుసు" ఆమెలో రక్తం కుతకుతలాడిపోతున్నది.

"యూ ఆర్ రైట్! నన్ను బాగా అర్థం చేసుకున్నావ్. నాకు శ్రమ తగ్గించావ్. నేను చెప్పాల్సిందేమీలేదు. కమాన్. కాలాన్ని వ్యర్థం చేయడం నా కిష్టం ఉండదు."

"యూ స్కౌండ్రల్!" అడుగు వెనక్కి వేసి గిర్రున వెనక్కు తిరిగింది.

అప్పటికే శరత్ డోర్ దగ్గిర నిలబడి ఉన్నాడు.

మెరుపు కంటే వేగంగా మనిషి ఎలా రాగలిగాడు?

ఆమె గుండెల్లో బండరాళ్లు దొర్లాయి.

నరాలు తెగిపోతున్నాయి.

అతను తలుపు వేసి తాళం తిప్పి 'కీ' బెడ్ మీదకు విసిరాడు.

నిప్పులు చెరుగుతున్న ఆమె కళ్ళల్లో నీరు చిమ్మింది. కుంపటి నిప్పులమీద పొంగిపోతున్న పాలు చేస్తున్న "సుయ్... సుయ్"లు ఆమె చెవుల్లో వినిపించాయి.

తను ఈ గది నుంచి బయట పడాలంటే ఆ 'కీ' కావాలి. ఆ 'కీ' అందుకోవాలంటే ఆ బెడ్ దగ్గిరకు వెళ్ళాలి. ఆ బెడ్ మీదకు వెళ్ళి... అలా వెళ్ళడం అంటే...

"నేనలాంటిదాన్ని కాదు."

"ప్రతి ఆడదీ చెప్పే మాటే ఇది"

రాస్కెల్ ఏమంటున్నాడూ?

తనేమన్నది?

ఛ! ఛ! తను ఆ మాట అన్నదా?

ఈ దుర్మార్గుడికి తను లొంగిపోవడమా?

ప్రాధేయపడటమా?

తను చచ్చినా జరగని పని అది!

"తియ్ తలుపు!"

ఆడపులిలా గాండ్రించింది.

"తియ్యకపోతే?"

ఆకలిగొన్న మగపులిలా చూశాడు అతను.

"పెద్దగా అరుస్తా! ఆయనొస్తారు!"


"పెద్దగా ఎందుకూ అరవడం? చిన్నగా అరిచినా వినిపిస్తుంది. ప్రసాద్ నిద్రపోయాడను కుంటున్నావా? లేదు. వాడు నిద్రపోయినట్టు నటిస్తున్నాడు?"

''నో ! నో ! అలా చెప్పి నన్ను మాయ చెయ్యాలని చూస్తున్నావ్. మోసం! దగా! కుట్ర!''

''నేను మాయ చెయ్యడం ఏమిటి? మీ ఆయనే ...న్ను మోసం చేశాడు. ఆ మోసానికి విలువ కట్టి పరిహారం చెల్లిస్తున్నాడు.''

''విలువ కట్టాడా ? ఏం చెల్లిస్తున్నాడు ?''

''తన అర్ధాంగిని ... తన ప్రియురాలిని ... ఇంకా అర్థం కాలేదా ?''



''దొంగ రాస్కెల్ ! ఆనవ్వేమిటి ? ఆ చూపులేమిటి ?''

''నీ భర్త నీ కంతా చెప్పే నిన్నిక్కడకు పంపించి ఉంటాడు. అందుకు ఇష్టపడే ఇంత రాత్రప్పుడు నా గదిలోకి వచ్చావ్. మళ్ళీ ఆడదాని బుద్ధి పోనిచ్చుకున్నావ్ కాదు. నంగనాచిలా మాట్లాడు తున్నావ్. నీ భర్త పరువు - కాపాడాలనేగా ? ఎవరి దగ్గర ? నా దగ్గరా? ఆత్మవంచన. వాట్ ఏ సెల్ఫ్ డిసీట్ ? నీ భర్త కోసం నువ్వు చేస్తున్న త్యాగం కంటే నేను నీ భర్తకు చేస్తున్నది పదిరెట్లెక్కువ. తెల్లవారితే ప్రపంచం అతడ్ని గుర్తిస్తుంది. ఖండాంతరాల ఖ్యాతిని పొందుతాడు. దేశదేశాలు అతడ్ని ఆహ్వానిస్తాయి. లక్షలకు లక్షల ధనం అతని కాళ్ళ ముందు గుమ్మరిస్తారు. అతడి విజయం వెనక ఉన్న నీ త్యాగాన్ని ప్రపంచం గుర్తించకపోవచ్చు. అందువల్ల నీకొచ్చే నష్టం ఏమీలేదు. కాని అతని భార్యగా నీకు ప్రత్యేక స్థానం, గుర్తింపూ లభిస్తాయి. భర్తతోపాటు విదేశ పర్యటనలు చేస్తావు. అతడికి జరిగే సన్మానాలలో నీ వాటా నీకూ దక్కుతుంది. అంతకంటే ఓ ఆడదానికి కావాల్సిదేముంటుంది ? ప్రసాద్ నా ఆప్తమిత్రుడు. వాడి కోర్కెలను నేనెప్పుడూ కాదన లేదు. వాడు ఇచ్చిన దాన్ని దేన్నీ ఎప్పుడూ నేనూ తిరస్కరించలేదు. వాడి టికెట్ బుక్ అయే ఉంది. ఇంకా కొన్ని గంటల వ్యవధి మాత్రమే ఉన్నది.వాడు ఢిల్లీ వెళ్ళడం, వెళ్ళకపోవడం, నీ మీద ఆధారపడి ఉంది. నీ భర్త భవిష్యత్తు నీమీద ఆధారపడి వుంది. వాడి ముందు పరచి ఉన్న ఉజ్వల భవిషత్తు మీద చీకటి తెరల్ని దించుతావో లేక వెలుగుల ప్రసరిస్తావో, నువ్వే తేల్చుకోవాలి.''

''స్నేహితుడంటున్నావ్ ? త్యాగం అంటు న్నావ్ ? ఈ నీచమైన కోరిక ఏమిటి ?''

''కోర్కెలు ఎప్పుడూ నీచమైనవికావు. అదే నీ భర్త అయితే ఆ కోర్కె పవిత్రమవుతుంది. ఇప్పుడీ కోర్కె నాది కాదు. నీ భర్తదే, అందుకే ఇది పవిత్రమైందే అవుతుంది.''

''నీచుడా ! నువ్వు మనిషివికావు.''

''పశువుని ! మనిషి పుట్టినప్పట్నుంచీ ఈ మాట వాడుతూనే ఉన్నారు. కొన్ని సమయాల్లో మనిషి పశువు అవుతున్న మాట నిజమే. మళ్లీ కొంత సేపటికి ఆపశువే మనిషి అవుతాడు. ఇదీ వాస్తవమే.''

''యూ బ్రూట్ !''

''అది తెలుగు. ఇదిఇంగ్లీషు. అంతే తేడా !''

అతను అడుగులు ముందుకు వేస్తున్నాడు.

మీద మీద కొస్తున్నాడు.

తను బల్లిలా గోడకు కరుచుకుపోతున్నది.

రేప్ చేయించుకోవడం నీకు ఇష్టమేమో కాని నాకు ఇష్టం లేదు. ఐ హేట్ ఇట్ !''

''రాక్షసుడా !''

''ఇది రాక్షస రతికి ఆహ్వానమా ? దిసీజ్ యాన్ ఆటో సజెషన్ !''

అతని బలమైన చేతివేళ్ళు తన నడుమును గుచ్చి పట్టుకున్నాయి. తన శరీరంమీద అతని వేళ్ళు పాముల్లా పాకుతున్నాయి. తనను అమాంతం ఎత్తుకొని మంచం దగ్గిరకు తీసుకుపోతున్నాడు.

తొంభై ఎనిమిది ... తొంభై తొమ్మిది ... నూరు ...

సుజాత వెర్రిగా కేకపెట్టింది !

ఆమె చేతి వేళ్ళు గెస్టురూం డోర్ నాబ్‌మీద పట్టుతప్పాయి.

డాక్టర్ శరత్‌బాబు తలుపు తీసుకొని గాభరాగా బయటికి వచ్చాడు. నేలకు వరుగుతున్న సుజాతను పట్టుకున్నాడు.

మెల్లగా నడిపిస్తూ తీసుకొచ్చి సోఫాలో కూర్చోబెట్టాడు.


హాల్లో లైటువేసి, ఫ్యాన్ వేశాడు.


టేబుల్‌మీద ఉన్న వాటర్ బాటిల్‌లో మిగిలి ఉన్న నీరు ఒక గ్లాసులోపోసి తీసుకొచ్చాడు.

''నీళ్ళు తాగండి'' గ్లాసు ఆమె చేతికి అందించాడు.

ఆమె నీళ్ళు తాగి ఖాళీ గ్లాసు సెంటర్ టేబుల్‌మీద పెట్టడానికి ప్రయత్నిస్తుండగా, అతను గ్లాసు అందుకున్నాడు.

''ఏమైంది? అంత పెద్దగా కేకపెట్టారు ?''





శరత్‌బాబు కంఠంలో ఆదుర్దా వ్యక్తం అయింది.

"ఏదో భ్రమ! వెర్రి ఆలోచన!" ఆమె పెదవులపై హాస రేఖలు కదిలి మాయమైనాయి.

"నా గది ముందుకు ఎందుకొచ్చారూ ?"

అతని కంఠంలో తెలుసుకోవాలనే కుతూహలం కూడా లేనట్లు గ్రహించింది సుజాత.

అతి మామూలు విషయంలా అడిగాడు. అతను ఎంతో ప్రశాంతంగా ఉన్నాడు. రోగికి సేవ చేస్తున్న డాక్టరులా నిర్లిప్తంగా ఉన్నాడు.

"దాహం వేసింది. డైనింగ్ హాల్లోకి వచ్చాను. మీ గదిలో లైటు వెలుగుతున్నది. ఏం చేస్తున్నారో చూద్దామని మీ గది ముందు కొచ్చాను."

"మరెందుకు తలుపు తెరవలేదు ? లాక్ చేసి లేదుగా ?"

"తలుపు తెరవాలని ప్రయత్నిస్తుండగా నాకేదో అయిపోయింది !" అతని ముఖంలోకి చూసిన ఆమెకు సిగ్గు వేసింది.

అతన్ని గురించి తను ఎంత ఘోరంగా ఊహించుకుంది ?

దారుణంగా అతని వ్యక్తిత్వాన్ని చిత్రించుకుంది.

లజ్జతో ఆమె తల వాలిపోయింది.

"ఓ ఐసీ ! ఇంతవరకు మీకు నిద్రపట్టలేదన్న మాట ! ఉండండి" అని శరత్‌బాబు తన గదిలోకి వెళ్ళాడు.

అతను వెళ్ళిన వైపే చూస్తూ అనుకొన్నది—

నిద్రపట్టలేదన్నమాట ! అంటే ! తనకోసమే— ఛీ !ఛీ ! అతను అలా అనుకోకపోవచ్చును. తన ఆలోచనలే కళ్ళాలు తెగిన బలిసిన గుర్రాలలా పరుగులు తీస్తున్నాయి.

అంతలో శరత్‌బాబు తెల్లటి చిన్న బాటిల్ తీసుకొని వచ్చాడు.

"ఇదిగో ఇది వేసుకోండి" బాటిల్ నుంచి చిన్న టాబ్‌లెట్ తీసి ఇచ్చాడు.

"ఏమిటది ?" అన్నట్టు అనుమానంగా చూసింది.

"కాంపోజ్ ! వేసుకోండి. హాయిగా నిద్ర పడుతుంది."

టేబుల్‌మీద ఉన్న వాటర్ బాటిల్ ఎత్తి

చూశాడు. అందులో నీళ్ళు అయిపోయినై. ఫ్రిజ్ తెరిచి మరో వాటర్ బాటిల్ తీసి గ్లాసులోకి వంపి తను తాగాడు. గ్లాసు తొలిపి, వగానికి వింపి సుజాత దగ్గరకు తీసుకొచ్చాడు.

అతను గ్లాసు కడగడం దగ్గిర నుంచీ చూస్తూనే ఉన్నది సుజాత.

ఎంతటి సంస్కారం !

ఎంత సభ్యతా !

అతనంటే తనకు తెలియకుండానే తనలో అభిమానం, గౌరవం చోటు చేసుకుంటున్నాయి.

కాంపోజ్ టాబ్‌లెట్ వేసుకొని నీళ్ళు తాగింది.

ని జా యి తీ!

నేను, నా స్నేహితురాలు లక్ష్మి ఒకరోజు మార్కెట్‌కి వెళ్ళాము. కొన్న వస్తువులు వేసుకుందుకి ప్లాసిక్ బాగ్స్ ఉన్నాయి మా దగ్గర. నేను కొన్ని వస్తువులు కొన్నాను. మా లక్ష్మి అద్దాలషాపులో ముచ్చటైన అద్దం కొన్నది. తర్వాత తన పిల్లలకి రిబ్బన్లు కొన్నది. 2 రూ.కి 2 యాపిల్ పళ్ళు కొన్నది. సరాసరి బస్‌స్టాప్‌కి వచ్చాము. లక్ష్మి తన పర్సు కోసం చూస్తే బాగ్‌లో 4 యాపిల్ పళ్ళు కనిపించాయి. ఒకరి సొమ్ము తినకూడదనే సిద్ధాంతం ఉన్నవాళ్ళం కనుక వెనక్కి వెళ్ళి యాపిల్ పళ్ల దుకాణం అబ్బాయితో "బాబూ! నీవు ఎక్కువ ఇచ్చావు పొరబాటున" అని చెప్పి 2 యాపిల్ పళ్లను ఇచ్చివేసాము. మా నిజాయితీకి మేమే మురిసిపోతూ ఇంటికి వచ్చాము. కాని ఆశ్చర్యం మేము కొన్న 2 యాపిల్స్ మాయం అయాయి! అసలు విషయం ఏమనుకున్నారు? అద్దం ప్రక్కన ఉన్నందువల్ల 2 యాపిల్స్ 4 లా కనబడ్డాయన్నమాట. పెద్దగా నవ్వుకోడం తప్ప ఏం చేయలేకపోయాం.

— ఎం. ఎస్. లీల

"థ్యాంక్స్" తనలో తనే గొణుక్కున్నట్లు అన్నది.

"మెన్షన్ నాట్ !" అన్నట్లు శరత్‌బాబు చూపుతోనే చెప్పాడు.

"ఇంత రాత్రిదాకా నిద్రపోకుండా మీరేం చేస్తున్నారండీ ?" అనుకోకుండానే అడిగేసింది సుజాత.

ఆమె గొంతులో నుంచి చిలిపితనం తొంగి చూసింది.

"చెప్పాలా ! ఇప్పుడే చెప్పాలా ? చాలా పొద్దుపోయింది."

"మీ ఇష్టం !" సుజాత కళ్ళు తిప్పింది.

"రేపు ఉదయం సెమినార్ ఉందిగా ? నా పేపర్లో కొన్ని మార్పులు చెయ్యాల్సి వచ్చింది. దాంతో కుస్తీ పట్లు పడుతున్నాను. న్యూక్లియర్ సైన్సు రోజు రోజుకు ఎలా అభివృద్ధి అవుతూ ఉందో మీరు పేపర్లో చూస్తూనే ఉన్నారుగా ? నిన్న యూరేనియం—ఇవ్వాళ న్యూట్రాన్ బాంబు—"

"అది సరే ! మీ ఫ్రెండు రేపు కాన్ఫరెన్సుకు ఢిల్లీ వెళ్ళనంటున్నాడేం !"

"వెళ్ళనంటున్నాడా ?"

అది తా ఆశ్చర్యమే ? నటిస్తున్నాడా ? ఇతనికి నిజంగా తన భర్త ప్రయాణం మానుకున్న విషయం తెలియదా ?

"ఎందుకని ?" శరత్‌బాబు మళ్ళీ అడిగాడు.

"అది మీకే తెలియాలి."

"నాకా ?" నిర్లిప్తంగా అన్నాడు.

అతను ఏదో ఆలోచిస్తున్నట్లు సుజాత పసిగట్టింది.

"బహుశా అతని ఫార్ములాలో ఏదైనా లోపం ఉన్నట్టు తోచిందేమో ! అందుకే మళ్ళీ ఆలోచిస్తున్నాడేమో !"

ఈసారి ఆశ్చర్యపోవడం సుజాత వంతు అయింది.

"ఆ అనుమానం మీరే కల్పించారని ..."

"అని మీ అనుమానం ! అంతేనా ?"

మధ్యలోనే అందుకొని అన్నాడు శరత్‌బాబు —

"మీ భర్త పదిమందిలో నవ్వులపాలవడం మీ కిష్టమా ?" అంటూ శరత్‌బాబు లేచి నిలబడ్డాడు



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఆర్. బి. – ఖమ్మం

నాకు 28 సంవత్సరములు. సంతానము లేదు. సెమెన్ ఎనాలిసిస్ చేయిస్తే 14 మిలియన్లు వున్నాయి. అందులో మోటిలిటీ 65 శాతం వున్నది. ఎన్ని మిలియన్ల స్పెరమ్ కౌంట్ వుండాలి ? ఎంత శాతం మోటిలిటీ వుండాలి ? స్పెరమ్ కౌంట్ పెరిగే అవకాశం వున్నదా ? అందుకు తీసుకోవలసిన మందులు ఏమిటి ? మందులు వాడితే ఎన్నాళ్ళకు స్పెరమ్ కౌంట్ పెరుగుతుంది ?

★ మామూలుగా ఒక సి. సి. వీర్యంలో 60 నుంచి 150 మిలియన్ల స్పెర్మ్‌లు ఉంటాయి. అందులో కదలాడేవి (మొటిలిటీ) 70 నుంచి 80 శాతం వరకు ఉండాలి.

టెస్టోస్టిరాన్ వంటి మందులు వైద్య పర్యవేక్షణలో వాడిచూడండి. ఆయుర్వేద శాస్త్రంలో చికిత్స బాగా ఉంటుందని తెలియవస్తున్నది.

జి. ఆర్. ఆర్. – దుబాయ్

నాకు 8 సంవత్సరముల క్రితం చేతిమీద తెల్లని మచ్చ వచ్చినది. అది హాస్పటల్‌లో చూపించగా అన్ని పరీక్షలు చేసి కుష్టువ్యాధని నిర్ధారణ చేసినారు. అప్పటినుండి ఇప్పటివరకూ వారు వ్రాసి ఇచ్చినట్లుగా డాప్‌సోన్ 100 మి.గ్రా. రోజుకి ఒకటి చొప్పున వాడుచున్నాను. మచ్చ పోయినదిగాని స్పర్శజ్ఞానము ఇంకను రాలేదు. నాకు పెండ్లి అయినది. పిల్లలు పుడితే పిల్లలకు యిది రావటానికి అవకాశం వున్నదా ?

★ కాలక్రమేణా స్పర్శజ్ఞానం రావటం జరుగుతుంది. భయపడవలసిన అవసరం లేదు. మీకు ఉన్న ఈ రోగలక్షణం మీ పిల్లలకు వచ్చే అవకాశం లేదు. డాప్సోన్ మాత్రలు క్రమం తప్పకుండా వాడుతూ రండి.

డి. పి. కె. – గుంటూరు

నాకు 'గనేరియా' వున్నది. దీనికి నివారణ వుంటుందా ? వుంటే చికిత్స ఏమిటి ?

★ గనేరియా అనే రోగం గోనోకకస్ అనే సూక్ష్మక్రిమి ఈ రోగం ఉన్నవారితో లైంగిక కలయిక ద్వారా స్త్రీ పురుషులకి వస్తుంది. ఈ రోగానికి నివారణ తప్పకుండా ఉన్నది.

పెన్సిలిన్ – శరీరానికి పడేవారికి శ్రేష్టమయిన మందు. ఆ మందు పడనివారికి టెట్రాసైక్లిన్ వంటివి వాడవలసి ఉంటుంది.

లాంగ్ యాక్టింగ్ పెన్సిలిన్ ఇంజక్షన్లు వాడకంలోకి వచ్చిన తర్వాత ఈ రోగ చికిత్స అత్యంత సులభం అయింది.

అయితే ఈ రోగం ద్వారా ఏర్పడే అవలక్షణాల చికిత్స మాత్రం కొంచెం కష్టం అవుతుంది.

యన్. ఆర్. జి – తాడిపత్రి

మా బాబు వయస్సు 1½ సంవత్సరములు. పళ్ళు పసుపుగా వున్నాయి. తెల్లగా మారుటకు ఏమి చేయవలెను ముందరి పళ్ళు కొంచము ఎత్తుగా వున్నాయి. క్రమముగా వుండుటకు ఏమైనా మార్గము వున్నదా ?

★ పాలదంతాలు పోయి నిరంతర దంతాలు వచ్చిన తర్వాత రంగు మారుతుందేమో చూడండి. ఎక్కువగా టెట్రాసైక్లిన్‌వంటి యాంటీబయాటిక్ మందులని వాడేవారి దంతములు పసుపుగా మారటం సహజం.

పలువరుస క్రమానికి దంత వైద్యులు క్లిప్పులు, వైర్లు మొదలయిన సాధనాలు వాడి సరిచేయగలరు. ఈ పద్ధతి ఎంత చిన్న వయస్సులో చేస్తే అంత మంచిది.

కె. ఎ. ఎస్. – సిరిపూర్ కాగజ్ నగర్

నా వయస్సు 24 సంవత్సరములు. నాకు 4 సం॥ల క్రితం ఎడమవైపు రొమ్ము భాగంలో చిన్న గడ్డ ఏర్పడింది. అది ఇప్పుడు పెరిగి పెద్దదై రొమ్ములాగా ఎత్తుగా అయినది. దానివల్ల బాధ ఏమి వుండదు. కాని చూడటానికి అసహ్యంగా కనిపిస్తుంది. అది తగ్గడానికి ఏ మందులు వాడాలి? ఆపరేషన్ చేయించాలంటే ఏ హాస్పటల్‌లో చేస్తారు? తెలియపర్చకోర్తాను.

★ జనరల్ సర్జన్లకి చూపించి ఫైబ్రో అడినోమా అని నిర్ధారణ అయితే శస్త్రచికిత్స చేయించుకోవలసి ఉంటుంది. ఈ చికిత్స అన్ని పెద్ద ఆస్పత్రులలోను చేయటం జరుగుతుంది. మందులతో ఈ గడ్డలు కరగవు. ●

మనసు కథ

సుజాతకు నెత్తిన పిడుగు పడ్డట్టు అయింది.

ఇన్నేళ్ళూ ప్రసాద్ పడిన కష్టం అంతా వృధా ఏనా ?

అతను చేసిన కృషంతా వ్యర్థం కావాల్సిందేనా?

కారణం ?

ఈయనే ప్రసాద్‌ను మిస్ గైడ్ చెయ్యడం లేదు కద ?

తనకంతా అయోమయంగా ఉంది.

బరువుగా వాలిపోతున్న కనురెప్పల్ని బలవంతంగా లేపుతూ శరత్‌బాబుకేసి చూసింది.

"నిద్రమాత్ర వేసుకున్నాక నిద్ర అపుకోవడానికి ప్రయత్నించడం మంచిదికాదు. మీరెళ్లి పడుకోండి."

సుజాత సోఫాలోనుంచి లేవబోతూ తూలింది.

శరత్ ఆమెను పట్టుకోబోయాడు. కాని ఆమె తనకు తానే నిలదొక్కుకోవడం చూసి ఆగిపోయాడు.

"సంస్కారం ఉన్న మనిషి" మూసుకుపోతున్న కళ్ళను బలవంతంగా నిప్పి శరత్‌ను చూస్తూ అనుకున్నది సుజాత.

కాని ఆ సంస్కారం చాటున దాగివున్న దగాను తను అంచనా వెయ్యగలదా ?

సాయంకాలం గార్డెన్‌లోనూ, రాత్రి టెరేస్ మీదా కూర్చుని స్నేహితులిద్దరూ చర్చించింది ఆ ఫార్ములా గురించేనా ? ప్రసాదును నిరుత్సాహపరిచి ఉంటాడా ?

అవునూ ! శరత్‌బాబు ఏ విషయంలో ప్రొఫెసర్? ఏదో చెప్పాడు ప్రసాదు. ఆఁ న్యూక్లియార్ సైన్సు అన్నాడు గదూ ? మరి అతను జన్యుశాస్త్రం గురించి ఎలా చెప్పగలడు ? ఎన్నో ఏళ్లు ఆ శాస్త్రంలో కృషి చేసి రూపొందించిన ప్రసాద్ ఫార్ములాలోని లోపాలను ఎలా ఎత్తి చూపగలడు ?

ఆ సిద్ధాంతంలోని లోపాలను ఇతడెలా పట్టగలడూ !

ఏమిటో ఇదంతా ?

చిన్ననాటి స్నేహితుడు అర్ధాంతరంగా రావడం– తన భర్త ప్రయాణం మానుకోవడం – అయోమయంగా ఉంది తనకు.

ఇప్పుడేమో... ఫ్లా ఇన్ ది ఫార్ములా...

జన్యుశాస్త్రం –

న్యూక్లియార్ సైన్సు –

ఆటంబాంబు --

కోతి తలా –

న్యూట్రాన్ బాంబూ –

ఏనుగు తలా –

సుజాత ఆలోచనలు తెగిపోతున్నై.

అడుగులు తడబడుతున్నాయి.

కాళ్ళు తేలిపోతున్నాయి

తల బరువుగా వాలిపోతున్నది.

సుజాత బెడ్‌రూం దగ్గిరకు రాగానే శరత్ తలుపు తెరచి పట్టుకొని "గుడ్‌నైట్ సుజాతా !" అన్నాడు.

"గుడ్...గుడ్... నై...ట్... షర...త్... బాబు."

సుజాత భర్త పక్కన బెడ్‌మీద వాలిపోయింది.

శరత్‌బాబు తలుపులు చేరవేశాడు.

(ఇంకా వుంది)

ఒకరికోసం ఒకరు

జ్యోత్స్న



తన్నెవరూ కట్నం తీసుకోకుండా పెళ్ళిచేసుకోలేదు కాబట్టి ఈనాటి యువతరంలో కట్నం తీసుకోకుండా పెళ్ళిళ్ళు చేసుకుంటున్న యువకులున్నారంటే, ససేమిరా ఒప్పుకోదు సీతామహాలక్ష్మి.

ఎప్పుడైనా, ఏదో ఓ పేపరులో ఏ అభ్యుదయ భావాలుగల యువకుడో, నిజాయితీగల ఆఫీసర్ కొడుకో, కట్నానికి గుడ్‌బై చెప్పి పెళ్ళిళ్ళు చేసుకున్నట్లు వార్తలూ, ఫొటోలూ పడితే 'లాంఛనాల రూపంలో కట్నం కొట్టేసుంటారు' అంటుంది.

సీతామహాలక్ష్మి తాహసిల్‌దారాఫీసులో హెడ్ గుమాస్తా వేణుగోపాలరావుగారి పెద్దమ్మాయి. బియ్యే పాసయింది. కాలేజీ రోజుల్లో వరకట్నానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞచేస్తూ కట్నం తీసుకునే వరుడ్ని పెళ్ళి చేసుకోనంది.

అప్పుడే ఆమె అభ్యుదయ భావాలకు అబ్బురపడి ఓ యిద్దరు యువకులు ముందుకొచ్చారు: ఆమెను పెళ్ళాడతామని. కానీ అప్పటికి సీతామహాలక్ష్మికి చాలా ఆశలుండేవి. కన్నెపిల్ల సహజమైన కోరికలు కూడా కొన్ని ఉండేవి. ఆ ఆశలూ, కోరికలూ తీర్చే స్థోమత ఆ యిద్దరి యువకులకూ లేదని సీతామహాలక్ష్మే వారిని తిరస్కరించింది.

ఆ తరువాతెవరూ ఆమెను పెళ్ళిచేసుకుంటానని ముందుకు రాలేదు. అందుకు కారణం ఆమె అంత అందగత్తె కాకపోవడం, కాలేజీ రోజుల్లోని తొలి యవ్వనపు ఛాయలు ఇపుడు ఆమెలో లేకపోవడం.

ఇలా అంటే సీతామహాలక్ష్మి ఒప్పుకోదు. ప్రేమకు అందం అవసరం లేదంటుంది. అందాన్ని చూసి ప్రేమించేది ప్రేమ కాదంటుంది.

బియ్యే పాసయిన తరువాత ఎమ్మే చదవాలనుకుందిగానీ ఇంట్లో పరిస్థితులనుకూలించక 'సాహిత్యం' చదవడం ప్రారంభించింది.

'మార్క్సిజాన్ని' పుస్తకాల్లోచదివేసి ఇంట్లోనే అర్థం చేసేసుకుంది.

రచయిత్రుల 'అభ్యుదయ' రచనలు చదివి అభ్యుదయ భావాల్ని అలవర్చుకుంది.

వేణుగోపాలరావుగార్కి ఇంకో అమ్మాయికూడా వుంది. పేరు: సుభాషిణి.

తెల్లగా, సన్నగా, నాజూగ్గా పెరిగిన సన్నజాజి

పూలతీగెలా వుంటుంది. మొన్ననే బియ్యే పరీక్షలు వ్రాసింది.

ఆమె వేణుగోపాలరావు కూతురనే కంటే, సీతామహాలక్ష్మి చెల్లెలనడమే న్యాయం.

అక్క ప్రతిజ్ఞలకు అనువైన వరుడు దొరక లేదు కాబట్టి చెల్లెల్ని పెళ్ళిచేసే ప్రయత్నం చేస్తున్నారు వేణుగోపాలరావ్‌గారు.

సుభాషిణికి పెళ్ళిచూపులు !!

2

సుభాషిణి వచ్చి రామారావుకి ఎదురుగానున్న సోఫాలో కూర్చుంది.

ఆమె అద్భుత సౌందర్యానికి చకితుడై, రెప్ప వేయడం మరచి కొన్ని క్షణాలు ఆమెవైపే చూస్తూ ఉండిపోయాడు రామారావు.

"శల్య పరీక్ష చేసేస్తున్నాడు అప్పుడే!" అనుకుంది సుభాషిణి.

"సంగీతం వచ్చామ్మా ?" అడిగింది రామారావు తల్లి.

"సంగీతమూ, పాటలొస్తే, అమ్మాయి మంచి చెడ్డలు కొలుస్తారు కాబోలు ఈవిడగారు" అనుకుంటూ, "వీణ వాయిస్తానండి" అంది.

"వీణలో డిప్లొమా కూడా పుచ్చుకుంది" పూర్తి వివరణ ఇచ్చారు వేణుగోపాలరావుగారు.

అమ్మాయి రూపురేఖలు రామారావు తల్లికి కూడా నచ్చాయి. ఎవ్వరూ మరేం ప్రశ్నలు వేయక పోవడంతో — కొన్ని క్షణాల అనంతరం సోఫాలోంచి లేస్తూ —

"మీతో కొంచెం పర్సనల్‌గా మాట్లాడాలి" అంది సుభాషిణి రామారావుతో.

"నేనే మిమ్మల్ని అడుగుదామనుకుంటున్నాను. ఇంతలో మీరే అన్నారు పదండి!" అంటూ ఆమెను అనుసరించాడు.

ఇద్దరూ ఎదురుగానున్న గదిలోకి నడిచారు.

ఆ గదిలో ప్రవేశించగానే పర్సనల్‌గా మాట్లాడాలని ఇంతమంది మధ్యకు తీసుకొచ్చిందేమిటా! అని ఆశ్చర్యపోయాడు రామారావు.

ఆ గదిలో సుభాషిణితోపాటు మరో యిద్దరు అమ్మాయిలు కూడా ఉన్నారు.

గదిలో అడుగు పెట్టగానే — "నా పేరు సీతామహాలక్ష్మి, సుభాషిణికి అక్కయ్యని. ఈమె గీతారాణి. ప్రముఖ అభ్యుదయ రచయిత్రి. నా ఫ్రెండ్" అంటూ పరిచయం చేసింది.

గదిలో రౌండ్‌గా పేర్చిన కుర్చీలలో అందరూ ఆసీనులయ్యారు.

"మీ వివరాలు తెలియచేస్తారా ?" అడిగింది లక్ష్మి.

"నా పేరు రామారావు. ఈ ఊర్లోనే కాలేజీలో తెలుగు లెక్చెరర్ని" చెప్పాడు రామారావు.

"కళ్ళజోడు పెట్టుకున్నారు సైటా ?" చొరవగా అతని కళ్ళజోడు తీస్తూ అడిగింది గీతారాణి.

ఈ ప్రవర్తనకి రామారావు కొంచెం ఆశ్చర్య పడి — "అవునండి! జీరో పాయింట్ ఫైవ్" అని చెప్పి, వీళ్ళ ఆంతర్యం ఏమిటా ? అని ఆలోచించ సాగాడు.

"ఇంకా పెరిగే అవకాశముందా ?" మళ్ళీ అడిగింది గీతారాణి.

"మీరు రాసిన 'త్రిపుర తిరగబడు' 'భానుమతీ బలికాకు!' లాంటి నవలలు చదివితే ఇంకా పెరగొచ్చండీ !"

"వాట్ యూ మీన్ ?!?"

"అబ్బే! నాకు పుస్తకాలు చదివే అలవా టెక్కువండీ! కాబట్టి పెరగొచ్చు."

"వంట చెయ్యడం వచ్చా ?" ఈసారి సీతామహాలక్ష్మి అడిగింది.

"ఎందుకండీ ?"

"ఎందుకేమిటి! ? ఎల్లకాలమూ మా చెల్లాయే వంట చెయ్యాలనా మీ ఉద్దేశం ? ఆర్నెల్లు ఆమె చేస్తే మిగతా ఆరు నెలలు మీరు చెయ్యాలి! భార్యాభర్తల మధ్య సమానత్వం వుండాలి" గట్టిగా కసిరినట్లు చెప్పింది, సీతామహాలక్ష్మి.

రామారావుకి పరిస్థితి ఏమిటో, ఆ అమ్మాయిల ఆంతర్యం ఏమిటో అర్థమయింది.

రామారావులోనూ అభ్యుదయ భావాలున్నాయి. వాటిని జీవితానికి ఎలా అన్వయింపజేయాలో అతనికి తెలుసు. అతనికి జీవించడం తెలుసు. జీవితాన్ని ప్రేమించడం తెలుసు. అందుకే —

"రాదండి!" అన్నాడు.

"అంటే, మా చెల్లాయినింక వంట గదిలో బంధిస్తారన్న మాట" అంటూ తలూపుతూ గీతారాణి వైపు చూసింది 'ఇక నువ్వు అడుగు' అన్నట్టు.

"మీది కో-ఎడ్యుకేషన్ కాలేజీయేనా ?"

"అవునండీ !"

"డ్రస్ ఇంత కొత్త డిజైన్‌తో ఇంత అల్ట్రామోడర్న్‌గా కుట్టించుకున్నారు ఏ అమ్మాయిని ఆకర్షిద్దామని! కొంపదీసి ఎవర్నయినా లవ్వాడేస్తున్నా రేమిటి ?" అడిగింది గీతారాణి.

"అంత పల్చటి చీరతో వంపుల్ని ప్రదర్శిస్తూ వచ్చారు, ఎంతమందిని ఆకర్షించారేమిటి ?" అడుగుదామనుకున్నాడు కానీ వాళ్ళకీ తనకీ తేడా వుండదని, మౌనంగా చిన్న చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు.

సీతామహాలక్ష్మి కిందకు వంగి రామారావు ఫాంట్ కొంచెం పైకెత్తి "ఇంత బెల్ పెట్టించారు బూరకాలు లాంటిదేమైనా..." అంటూ చూడ బోయింది.

ఈ ప్రవర్తనను సహించలేకపోయాడు రామారావు. వెంటనే కుర్చీలోంచి లేచాడు — "ఏమిటిది ?" అంటూ సుభాషిణి వైపు చూశాడు.

అక్క భావాలకు తను బానిసనన్నట్టు మౌనంగా వుందామె.

"ఏముంది! పరీక్షించుకుంటున్నాం సార్! వేలకువేలు కట్నం పోసి కొనుక్కుంటున్న వస్తువు మంచిదో కాదో చూసుకోవద్దూ ? పైగా పెళ్ళి చూపుల్లో అమ్మాయిని మీ యిష్టం వచ్చిన వెధవప్రశ్నలన్నీ వేసి విసిగించగాలేనిది మిమ్మల్ని మేం అడిగితే తప్పా ? పురుషుని ఆధిక్యత ఇంకా ఎన్నాళ్ళు భరించమంటారు ? మాకూ సమాన హక్కులు కావాలి!" ఉద్రేకంతో చెప్పింది సీతామహాలక్ష్మి.

రామారావు ముఖం ఎర్రబడింది. వారి అజ్ఞానానికి నవ్వాలో ఏడవాలో అర్థంకాలేదు.

"మై డియర్ గర్ల్స్!... ముందు మేనర్స్ నేర్చుకోండి! తరువాత సమానత్వం గురించి మాట్లాడుదురుగాని. మై డియర్! అభ్యుదయ రచయిత్రి గారూ! మొగుడు పెళ్ళాన్ని "ఒసేవ్!" అన్నాడని పెళ్ళాం మొగుడ్ని "ఒరేయ్!" అనడమే సమానత్వమనీ — తను ఇల్లు అలుకుతుంది కాబట్టి, మొగుడూ ఇల్లు అలకాలనీ, తను వంట చేస్తుంది కాబట్టి మొగుడూ వంట చెయ్యాలనీ ... అదే ఇద్దరి మధ్య సమానత్వమన్న మీ భావనకి నా జోహార్లు!! ... వైవాహిక జీవితంలో ఎవరికి వారై యాంత్రికంగా, ఎవరి పనులు వారి వంతులు వారిగా చేసుకుపోవడం కంటె ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ, ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాలు పంచుకుంటూ, పరస్పర వ్యక్తిత్వపు విలువల్ని గుర్తించి ... 'ఒకరి కోసం ఒకరు'ని జీవించాలి. అంతేగాని యంత్రాల్లా పనులు పంచుకొని జీవించడం కాదు ... వైవాహిక జీవితానికీ, స్త్రీ పురుషుల కలయికకీ పరస్పర అవగాహన ముఖ్యం!! ఈ విషయాన్ని ముందు మీరు గ్రహించడానికి ప్రయత్నించండి! తరువాత సమానత్వం అంటే ఏమిటో అర్థం చేసుకుందురుగాని" అంటూ సుభాషిణివైపు చూసి —

"సుభాషిణిగారూ! చూడగానే మీ రూపు రేఖలు, నమ్రత నన్ను ఆకట్టుకున్నాయి. మీతో వ్యక్తిగతంగా మాట్లాడి, మీ ఆశయాలూ, అభిప్రాయాలూ తెలుసుకుని, కొన్నాళ్ళపాటు ఇద్దరం స్నేహితులుగా మాత్రం వుండి, ఒకరి గురించి ఒకరు బాగా తెలుసుకునే అవకాశం ఇచ్చి, తరువాత పెళ్ళి చేసుకోడానికి అభ్యంతరం లేకపోతే కలిసి జీవిద్దాం అనుకున్నాను — కట్నం తీసుకుంటున్నానని మీరెలా అనుకున్నారో అర్థం కావడంలేదు. నేనుగానీ, మా వాళ్ళుగానీ, ఆ విషయం మీ నాన్నగారితో ప్రస్తావించ లేదు. ఇతరుల గురించి ఆలోచించేటపుడు కాస్త సంస్కారయుతంగా ఆలోచించడం మంచిది. ఎవరి భావాలకో మీరు బానిసలు కాకుండా, కాస్త మీ సొంత బుర్రతో ఆలోచించండి! శెలవ్ ..." అంటూ గది బయటకు నడచి —

"అమ్మా! పదపోదాం!" అంటూ బయటకు నడిచాడు.

గదిలో ముగ్గురమ్మాయిలూ శిల్పాల్లానిల్చుండి పోయారు.

జరిగిందేమిటో అర్థంకాక గోపాలరావుగారు, రామారావుని అతని వెంట వెళ్ళిపోతున్న అతని తల్లినీ చూస్తూ వుండిపోయారు.

3

మరునాడు —


సీతామహాలక్ష్మికీ, గీతారాణికీ, ఎవ్వరికీ చెప్ప కుండా రామారావుని కలుసుకోడానికి అతని కాలేజీకి వెళ్ళింది సుభాషిణి. ★

అసలైన, సిసలైన

గ్లూకోన్-డి ®

ఒక్కటే. దానిని తయారు చేయువారు గ్లాక్సో.

మీకు పరిచయమైన
ఆకుపచ్చ ప్యాకెట్ పై తెలుపు
అక్షరాల్లో వున్న **గ్లూకోన్-డి**®
కోసం చూడండి.



చౌకబారు నకిలీ సరుకుల్ని కొని మోసపోకండి. అది మీ కుటుంబ ఆరోగ్యానికే హానికరం, అందుకే గ్లాక్సో వారి అసలైన గ్లూకోన్–డినే కొనండి. గ్లాక్సో వారి గ్లూకోన్–డి, శుద్ధమైన గ్లూకోజ్ పౌడర్‌తో పాటు విటమిన్ డి–2, భాస్వరం మరియు కాల్షియంలతో బలపరచబడిన నమ్మకమైన ఉత్పాదన,

కోట్లాది ప్రజలు వాడతారు దీన్ని—అవసరమైనప్పుడల్లా శక్తి కోసం.

గ్లూకోన్–డి రకరకాల ఆహార పదార్థాలకు, ప్రాణ రక్షణకు వాడే ఔషధాలకు, మందులకు పేరెన్నికగన్న గ్లాక్సో కంపెనీచే తయారుచేయబడుతోంది.


మీరు కొనే గ్లూకోన్–డి ప్యాకెట్ అసలైనదే అని నిర్ధారణ చేసుకోండి.

గ్లూకోన్-డి ® తిరిగి శక్తి నిచ్చేందుకు నమ్మకమైనది.

® ట్రేడ్ మార్క్

HTB-GLL-7027-TC

తెగిన చెప్పు



భాగవతుల సుబ్రహ్మణ్యం

లచ్చినాణ మొహం లంకణాలు చేస్సేసి, నెల్రోజుల్నించీ తిండి ఎరగనివాడు ఒక్కసారి పంచభక్ష పరమాన్నాలతో విందు భోజనం చేసి భుక్తాయాసం తీర్చుకుంటున్నవాళ్లా వుంది.

లచ్చినాణ అలా వుండడానికి కారణం ఆ రోజు ఫస్టు తారీక్కావడమే. ఫస్టున వచ్చిన జీతం అదే రోజు సాయంకాలానికి పుటం వేసి చూసినా కనిపించదు. ఎవడిక్కట్టాల్సింది వాడికి కట్టేగా, కాలరు పుచ్చుకొని నిలదీసి లాక్కుపోయిన వాళ్ళు పోగా, ఇంటిమీదకొచ్చి అరిచేవాళ్ళ అందినంత అందుకోగా, అట్టర్ప్లాపయిన పిక్చర్ తీసి తల పట్టుకున్న నిర్మాతలా అయిపోతాడతడు ప్రతినెలా మొదట్రోజున.

మళ్ళీనెల వచ్చేవరకు పైసాకోసం లంకణాలే! లచ్చినాణకి ఎవడూ అప్పుపెట్టడు తెలిస్తే. తెలిక ఎవడైనా ఎప్పుడైనా ఎర్రవిగాణి అప్పుపెట్టినా, అది తిరిగిరాదని, దానధర్మాల లిస్టులోకి చేరిపోవలసిందేనని ఆఫీసు నోటీసు బోర్డులో కూడా అంటించేశారెవరో. అంచేత ఆఫీసుకొచ్చిన కొత్తవాడు కూడా లచ్చినాణ సంగతి మొదట్రోజే తెలిసేసుకొని, పొరపాట్న కూడా అప్పు ఇవ్వకూడదని నిర్ణయించేసుకోవాలని దాని సారాంశం.

లచ్చినాణ అప్పుడే జీతం అందుకున్నాడు. అప్పుడు మధ్యాహ్నం సరిగ్గా మూడుగంటలు. కటింగులు పోగా కరెక్టుగా మూడు పెద్ద నోట్లు చేతికందేయి. వాటిని మూడుసార్లు ముచ్చటగా ముద్దు పెట్టుకుని జేబులో పెట్టుకున్నాడతడు

ఆ సమయంలో లచ్చినాణ ముఖం వెయ్యి వోల్టుల ఎలక్ట్రిక్బల్బులాగ వెలిగిపోతోంది. అయితే ఆ కాంతి ఎంతోసేపు వుండదని అతని లోపలి మనిషి హెచ్చరిగా గుర్తు చెయ్యగానే అది కాస్తా సీరియస్గా మారిపోయింది.

లచ్చినాణ అసలు పేరు లక్ష్మీనారాయణ. అది లోకుల కాకుల నోళ్ళలోపడి లచ్చినాణ అయిపోయిందన్నమాట!

లచ్చినాణకి ఆ పేరు పెట్టడంలో వాళ్ళఫాదర్ చాలా ఆలోచించేడు. బోల్డన్ని కలన్ని రంగరించి నామకరణం జరిపించేడు.

దేశంలో శాంతి భద్రతలు కాపాడ్డవే తమ లక్ష్యమన్న ఆశాభావాన్ని వ్యక్తంచేసే హోంమినిష్టర్లాగా— భవిష్యత్లో డబ్బు సంపాదించేసి, ఎదురింటి మార్వాడీ మేడని మించిపోయేలా దాని జేజేమ్మలా ఓ ఆరేడు అంతస్తుల బిల్డింగు కట్టించేస్తాడనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ లచ్చినాణ ఫాదర్ ఆ పేరు పెట్టేడు.

అప్పట్నుంచీ కొడుకు బిల్డింగు ఎప్పటిక్కడతాడా అని ఎదురుచూస్తూనే బొందిలో ప్రాణం ఎగిరిపోతున్నా యమునాళ్లతో పోరాడి, రెండుసార్లు చావు తప్పించుకుని, తన చిరకాలపు చిరుకోరిక త్వరలో ఈడేరుతుంది – అనుకుంటూనే ఎనభై రెండేళ్లు బతికేడు.

"దిక్కుమాలిన తొత్తుకొడుకు! ముసిలి ప్రాణం మహా గట్టిగావుంది. ఎప్పటికీ చావురాదేం వీడికి?" అని రోజూ తిట్టుకుంటూనే ఎప్పుడా 'ముసిలి ముండాకొడుకు' మీద కెళ్తాడా అని రోజులు లెక్కెడుతూ ఎదురుచూసేవాడు లచ్చినాణ.

లచ్చినాణగా స్థిరపడ్డాక తన అసలు పేరు మర్చిపోయేడతడు. అలా మర్చిపోవడమే మనశ్శాంతిక్కొంత హేతువవుతుందని ఆతడాశ పడ్డాడు కాని, అదెలావుంటుందో ఇంతవరకూ బోధపళ్లేదతడికి.

లచ్చినాణ జీతం అందుకున్న ప్రతిసారీ ఆఫీసు క్యాంటీన్లో బ్రూ కాఫీ తాగుతాడు – అదీ చక్కెర ఎక్కువ వేయించుకొని.

తన బ్రతుక్కి నెలకో రోజువచ్చే ఆ స్వీట్డే (డబుల్ సుగర్ కాఫీ త్రాగే తత్ దినం) కోసం ఇరవైతొమ్మిదిరోజుల విరహాన్ని అనుభవిస్తాడతడు.

ఎప్పటిలాగే ఆ రోజు కూడా ఆఫీసు క్యాంటీన్లోకి అడుగుపెట్టాడతడు.

వాడు ప్రతి జీతాల్రోజునా రెండో మూడో స్వీట్స్ చేస్తాడు. క్యాంటీనులో అప్పటికే చాలా

శాల్తీలు క్రిక్కిరిసిపోయి స్వీట్‌మీద విరుచుకు పడ్డాయి.

వీళ్ళందరికీ బాదర బందీల్లేవా ?

కష్టాలూ కన్నీళ్ళూ లేవా ?

తప్పులూ సొప్పులూ లేవా ?

లేక వుండీ కూడా వీళ్ళు అవేం పట్టించుకోకుండా చిదానందంగా చిద్విలాసంగా శుభ్రంగా స్వీట్స్ మెక్కుతున్నారా ఇక్కడ ... !

తాను వాళ్ళలా ఎందుకుండలేకపోతున్నాడు ?

తనకీ వాళ్ళకీ ఎందులో తేడా? స్టేటస్‌లోనా? జీతంలోనా ? కష్టసుఖాల్లోనా ?

అవేం కాదే ! తనకంటే వాళ్ళకే ఎక్కువ కష్టాలున్నట్లు చెప్పుకుంటారు వాళ్ళే !

వాళ్ల నోటితో వాళ్ళే అన్నారే ! జీతంలో కూడా తేడా లేదే ! మరి ఎలా వుండగల్గుతున్నారు?

లచ్చినాణని చూడగానే క్యాంటీన్‌వాడు ముఖం ముడిచేసుకున్నాడు. తన్ని చూడగానే వాడెందుకలాగ అయిపోయేదు ?

అయిపోయేడంటే — అయిపోడూ మరి ?

తాను నెల్లో ఎన్నిరోజులు వాడి దర్శనం చేసుకుంటాడు కనుక ?

ఒకే ఒక్కరోజు... అదీ జీతాలొచ్చిన రోజున మాత్రమే !

తనవల్ల వాడి కొచ్చేదెంత ? ఒరిగేదెంత ? మహా అయితే తన కాఫీ బేరంవల్ల వాడికి ఓ పావల్డబ్బులు కిడతాయేమో !

బహుశా అవీ కిట్టకపోవచ్చు ! తనకి డబుల్ సుగర్ కావాలి.

సుగర్ అంటే గుర్తొచ్చింది. చక్కెర రేటు మిక్కల్లో విహరిస్తోంది.

బ్లాకులో పది రూపాయలు పోసినా కిలో సుగర్ రాలడంలేదు.

అన్నట్టు 'పెళ్ళాంముండ' నిన్ననే నోటీసిచ్చింది.

'ఏవండోయ్ ! రేపు జీతంఅందగానే ఎలాగైనా చేసి, ఓ అర్థకిలో చక్కెరయినా తీసుకురాకపోతే టీ నీళ్ళు కాదుగదా నీళ్ల టీ కూడా దొరకద'ని అర్డరేసి మరీ చెప్పింది.

దానికేంపోయింది ! భడవా ముండకి తన బాధలేం తెల్సునని ?

సుగర్ పుట్టడంవంటే మాటలా ?

లచ్చినాణని చూడగానే మొహం తిప్పేసిన క్యాంటీన్ మేనేజరు ఏం సైగ చేసేడోకాని, అడక్కుండానే 'కాఫీ లేద్సార్' అని చెప్పేసేడు పనివాడు.

తనకి లేని కాఫీ వరదరాజెలా తాగుతున్నాడు ?

వాసుదేవరావెలా తాగుతున్నాడు ?

వర్ధనరావెలా తాగుతున్నాడు ?...

అసలు వాళ్లందరికీ చిర్నవ్వుతో సప్లై చేసే ఆ బోడి మేనేజరీ ముండాకొడుక్కి (వాడికి బట్టతల ఉందిలెండి) తనని చూస్తే ఎందుకంత పగ ?

అస్సలు వీళ్లందరూ... అంటే — వరదరాజూ వగైరాలు అదోలా చూస్తారేం ?

వెనక చేరి అవాకులూ—చవాకులూ పేలుస్తారేం?

గుసగుసలాడుకుంటారేం ?

అప్పుడెప్పుడో వర్ధనరావు తన్ని 'ద్రావి

మినీ సౌదామినీలు

డా॥ సి. నారాయణరెడ్డి

1

కుర్రాళ్లున్నారు చూడండి
కొత్త గొంతుల్ని యెగరేసుకుంటూ.
పరమ వృద్ధులూ తప్పుకోండి
పాత కీర్తిని నెమరేసుకుంటూ.

2

పువ్వు పడుకుంది తీగ కవుగిట్లో
పొగ పడుకుంది బూది కుంపట్లో.
పువ్వు పలికితే పరిమళభాష
పొగ రగిలితే అగ్నిఘోష.

3

ఎదిగినకొద్దీ సగటుమనిషి
ఏమవుతాడు ? ఇంకేమవుతాడు ?
తనలోని శిశువును పాతిపెడతాడు
అణగారిన సైతాను వెన్నుతడతాడు.

4

దేశాలన్నీ పిచ్చెత్తి దెబ్బలాడుకుని
సరిహద్దుల గుండీలు తెంపేసుకుని
జాతీయత చొక్కాలు చింపేసుకుని
అలిసిపోయి నా ముంగిట్లో వాలితే
అదే విశ్వకుటుంబం.

మొహంగాడొస్తున్నాడు' అని కనకరాజుతో చెప్పి గట్టిగా నవ్వినట్టు గుర్తు...

అన్నట్టు కనకరాజేడీ ? ఏంవయ్యేడు ?

వాడు... ఫ్యూన్‌గాడు... వాడికెంత గౌరవం? ఎంత మర్యాద ?

ఆఫ్టాల్ ఆఫీసు ఊడ్చే వెధవ రోజూ క్యాంటీన్ బిల్లు రెండ్రూపాయలకి తక్కువ లేకుండ కట్టడమా ? వాడు తన కేడర్‌లోని సాటి ఉద్యోగస్తులతో కలిసి కాఫీ టిఫన్లు సేవించడమా ? వాడికి వీళ్లంతా ఏదో పేద్ద ఆఫీసరు కిచ్చినట్టు తమమధ్య చోటిచ్చి, తమ కాఫీలో షేరిచ్చి మర్యాజ్జెయ్యడమా ?

'రాయినైనా కాకపోతిని' స్టయిల్లో ఏదో పాట ఉన్నట్టు గుర్తు.

'ఫ్యూన్‌నైనా కాకపోతిని' అని మనసులోనే ట్యూన్ చేసుకుని, అంతలోనే 'ఛ ! ఛ ! ఫ్యూన్‌నైనా బాధే. మరీ చచ్చేవాడ్ని. ఇప్పటికి గుంవస్తాగా మూడొందలందుకుంటేనే మూపటేళకి మనీపర్సు ఖాళీ అయిపోతుంటే... రెండొందల్తో నేను సాగ్గలనా ? సంసారం ఈదగల్నా ?

మరి వాడెలా ఈదుతున్నాడు ?

వాడికి సంసారం వుంటేగా ! ఒంటిపిల్లి రాకాసి వెధవ వాడు. ఏకాకిగాడు. వాడు వెలిగించకపోతే ఇంకెవరు వెలిగిస్తారు దర్జా ?

వాడు ఖర్చు పెట్టినట్లు ఇంకెవడు ఖర్చు పెట్టగలడు ?

వాడు కాల్చినట్లు కాస్ట్లీ సిగరెట్లు ఇంకెవడు కాల్చగలడు ?

వాడు తొడిగినట్లు ఖరీదైన బట్టలు మరొకడు తొడగ్గలడా ?

ఈవెన్... ఆఫీసరుడైనా ఇవేవీ చెయ్యలేడు. చెయ్యలేడు గాక చెయ్యలేడు.

అంచేత వాడికి వెయిటుంది. తనకి లేదు.

వాడితో తిరిగేవాడికి అప్పు పుడుతుంది. తన్తో తిరిగేవాడికి అప్పు కూడా పుట్టదు. పైగా తాను వాణ్ణి అప్పు అడక్కపోతే చాలు !

అవును ! కనకరాజు ఆఫీసులో అందరికీ అప్పిస్తాడు. ఇవ్వగలడు. కనుకనే అంతా వాడిచుట్టూ చేరతారు.

వాడికి కాఫీ లిప్పిస్తారు. కాకా పడతారు. మస్కా కొడతారు. అవసరమయితే నమస్కారా లెడతారు.

పదో — పాతికో చేబదుళ్లు చేస్తారు. వెధవలు... కావాలంటే — వాడు చెప్పిన పన్లుకూడా చేస్తారు.

వాడికి ఫ్యూనులు వీళ్ళు. తనకా పని చేతగాదు. అందుకే తనంటే అందరికీ ఎలర్జీ. తనకు మిగిలిన వాళ్లంతా ఎగస్పార్టీ.

ఆ ఘనత వహించిన కనకరాజుగారెక్కడ ?

అదుగో ! అక్కడున్నాడు.

అరె ! ఇటే వస్తున్నాడేం ?

తనవైపు కాదు కద ! తానెప్పుడూ వాడ్ని అప్పడగలేదే ! అడిగినా వాడివ్వడన్తెల్సు తనకి.

వాడి చేతిలో ఆ స్వీట్సన్నీ ఏమిటి ? కొంపతీసి అవన్నీ వాడే తినడు కద !

తిన్నా తింటాడు... వాడికేం ?

వెధవ ! తింటే ఛస్తాడు... అన్నీ తింటే అతిసార రోగం పట్టుకొని సరాసరి పైకెళ్లిపోతాడు.

పోవాలి ! వాడు చావాలి.

ఎందుకిలా కోరుకుంటున్నాడు తాను ?

లేదు. వాడు ఆ స్వీట్లన్నీ తివ్వానిక్కాదు తెస్తున్నది.

అందరికీ పంచుతున్నాడేం ? ఇంతకీ ఏమిటి అకేషన్ ? వాట్స్ ది రీజన్ ?

అరె ! అందరికీ ఇచ్చి తనకు యివ్వడేం ?

తనేం పాపం చేశాడు ? తాను వాడికేం ద్రోహం చేశాడు ?

అసలు తనని గమనించేడా లేదా ? లేక గమనించనట్లూరుకున్నాడా ?

తానేమన్నా నల్లపూసా ? పచ్చపూసా ! కనిపించకపోవడానికి...

మరి వెధవ తనని గుర్తించలేదేం ?

పోనీ ! తనకేం నష్టంలేదు... వాడిచ్చే అర్ధరూపాయి స్వీట్ కోసం తనేం చచ్చిపోవడంలేదు.

(క్యాంటీన్లలో స్వీట్ల సైజూ — బరువూ

రంగూ — రుచీ — వాసనా అర్ధరూపాయికి తగ్గట్టుగానే వుండును.)

'హాపీ బర్త్‌డే టూ యూ' అంటూ అందరూ వాడికి గ్రీటింగ్స్ చెప్తున్నారేం ?

వాడి మొహం! వాడికి హాపీ బర్త్‌డే కూడానా?

అదా సంగతి ! జీతం వచ్చినప్పుడల్లా వాడి పుట్టిన్రోజు వస్తుంటుందా ?

వస్తుందొస్తుందొస్తుంది ! రాక ఛస్తుందా ?

కాఫీ లేదని తెలీగానే ఇక అక్కడ ఉండడం అనవసరం అనుకున్నాడు లచ్చినాణ. అనుకోవడమే తడువు — వెనుదిరిగాడు కూడానూ.

'చూడవోయ్ కామేశం ! లచ్చినాణ మొహం ఎలా మాడిపోయిందో చూశావా ! ఎదురుగావున్న పిల్లకోడిని డేగ రివ్వున వొచ్చి తన్నుకుపోయినపుడు కింద నిలబడి ఏమీ చెయ్యలేక అసహాయంగా చూస్తూ నోర్మూసుకున్న పహిల్వాన్‌లాగ అయిపోయేడు చూసేవా ?''

ఆ మాటలు ఏ గాడిద రాస్కెల్ అంటున్నాడో తనకి బాగా తెలుసు !

ఇంకెవడు ? ఆ బాకాగాడే ! వరదరాజుగాడే ఒడిపోసుకుంటున్నాడు.

అనుకోనీ ! వాళ్లిష్టం వొచ్చినట్లనుకోనీ !

వంద ! ... వెయ్యి !! ... లక్ష !!! ... అనుకోనీ ! తనకేం ?

తాను ఆ కుక్కల జాతిలో లేడు. అంచేత తాను అధికుడే. వాళ్లందరి కంటె బెటరే! ఉత్తి బెటరేమిటి ? ఫార్ బెటర్.

సెల్ఫ్ శాటిస్‌ఫాక్షన్ కలిగాక, ఫేంటుజేబులో చేతులుంచుకుని నెమ్మదిగా లావ్‌వైపు నడిచాడు.

టీ బ్రేక్‌లో, ఆ పావుగంటలోనూ ఇంకా మూడునిమిషాలు మిగిలుంది.

'అబ్బా ! కాల్లో ముల్లు గుచ్చుకుంది'—అని బయటికే అని చెప్పు చేతిలోకి తీసుకొని దాని పుందాన్ని పరిశీలించాడు.

సర్వీస్ చేసేసి రెస్టు తీసుకోవాల్సిన స్టేజిలో వుందది.

పావు అంగుళం కంటె ఎక్కువ దళసరిగా లేదు. అప్పటికే అకులా వ్రేళ్లాడిపోతోంది. ముల్లు అందులోంచి దూసుకొచ్చి గుచ్చుకున్నాదంటే గుచ్చుకోదా ?

అసలా చెప్పు ఎప్పటిది ? నిన్నటిదా ? మొన్నటిదా ? గత సంవత్సరం ప్రారంభంలో కొన్నాడు దాన్ని.

మోస్ట్ ఒబిడియంట్ సర్వెంట్‌లా తనకి సుమారు సంవత్సరంపాటు కాలం సేవజేసిందది.

రిటైర్ కావడానికి తయారైంది. ఇంకెంత కాలం వస్తుంది. వెధవది. మనిషి జీవితమే శాశ్వతం కాదు. మనిషిచేత సృష్టించబడ్డవాటికి మాత్రం శాశ్వతం ఎక్కడ్నుంచి వొస్తుంది ?

తన వేదాంత పరిజ్ఞానానికి నవ్వొచ్చింది లచ్చినాణకి.

ఏదేమైనా అది ఈ సాయంత్రం వరకూ ఆగితే బావున్ను !

ఆగకేం చేస్తుంది ? తన్లాటి మిడిల్‌క్లాస్

తెగిన చెప్పు

ఫ్యామిలీవాళ్లే వరించినందుకు చచ్చినట్టు పడివుంటుంది.

కాలికింద చెప్పులా అణిగిమణిగి వుంటుంది.

ఓహో ! అన్నట్టు అది చెప్పే కదూ ! ఉండి తీరుతుంది.

ఏమో ! ఎవడు చెప్పగల్డు ?

దానికి కాలం చెల్లితే, తన ఖర్మ కాలితే సాయంత్రంవాకా ఎందుకు ? అది ఇప్పుడే మొండికేసినా వేస్తుంది.

పోనీ ! సాయంత్రందాకా ఉంటే మాత్రం తాను కొత్త జత కొనగల్డా ?

బడ్జెట్ కాయితం జేబులో బరువుగా మూల్గింది.

ఓసారి తీసి చదూకున్నాడు.

కందిపప్పు కేజీ, పెసర, మినప, సెనగ వగైరా పప్పులన్నీ వరసగా ఒక్కొక్క కేజీ మాత్రమే. నూనె, ఆవాలు, చింతపండు, మిరపకాయలు, ఇంగువ, సింగినాదం, జీలకర్ర, గాడిదగుడ్డు-వినుక్కున్నాడు.

విసురుగా దాన్ని వుండ మట్టి గిరాటేశాడు.

మళ్లీ అంతలోనే ఆ లిస్టు నిత్యావసర వస్తువుల మాచిక అని గుర్తొచ్చి పారేసిన దానికోసం వెతికాడు. అది ముళ్లకంచెల్లో పడింది వెళ్లి.

ఒడుపుగా ఒక వంకీ కర్రతో దాన్ని బయటికి లాగాడు.

పరిస్థితులకి ఎలిగిపోయి, ముప్పయ్యేళ్లకే మీదపడ్డ వార్ధక్యపు ముడతల్లా మడతలు పడింది అది — తన కసికి ప్రతీకగా.

దాన్ని అరచేతులమధ్య సాపుజేసి, మళ్లీ జేబులో పెట్టుకున్నాడతడు.

టీ బ్రేక్ అయిపోయినట్టుంది. అందరూ సీట్లమీద కునికిపాట్లు పడ్డానికి బయల్దేరుతున్నారు. కొందరి చేతుల్లో తగలడుతున్న సిగరెట్లు పొగలు క్రక్కుతూ వాళ్ల ఆనందంలాగే రింగులు తిరుగుతున్నాయి.

తనకి మాత్రం అవి పరిస్థితుల వలయాల్లా కన్పిస్తున్నాయ్.

సిగరెట్ కాల్చాలనిపించింది లచ్చినాణకి.

జేబులో డబ్బుల్లోంచి ఓ వంద రూపాయల నోటు, వెధవది సిగరెట్టు తగలేయడం కోసం మార్చాలనిపించలేదు.

తన కెవడైనా సిగరెట్ ఎరవిస్తే బావున్ను!... ఎరవు సొమ్ము బరువుచేటుట.

పోనీ ! అప్పుగా ఇచ్చినాసరే !

నో ! ఎవడూ ఇవ్వడు. కాళ్లీడ్చుకుంటూ వెళ్లి తన సీట్లో కూలబడ్డాడతడు.

ఫైళ్ళు ఆఫీసు కంపు కొడుతున్నాయ్

కాదు — ఆఫీసే ఫైళ్ల కంపు కొడుతోంది.

లేక... రెండూ వాసన వేస్తున్నాయో... అంతా గజిబిజిగా వుంది — తన బుర్రలో ఆలోచనల్లాగే !

సీట్లో వెనక్కి జారపడ్డాడు...

తన సీటు కెదురుగా వున్న గోడ గడియారం నాలుగ్గంటలు చూపిస్తోంది.

ఇంకా ఆఫీసులోంచి బయటపడ్డానికి గంటన్నర వుందన్నమాట !

అందరూ ఫైళ్లు సర్దేసి కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

వాళ్లెప్పుడూ అంతే ! జీతాలొచ్చినరోజు నయితే మరి చెప్పక్కర్లేదు.

ఎవడూ కాగితంమీద కలం మోపడు...

అందరూ తనమీదే జోకులేసుకుంటున్నట్టున్నారు.

తనతో ఎవడూ మాట్లాడ్డు. తానెవళ్లతోనూ తిరగడు...

వాళంతా పెద్దగా నవ్వుకుంటున్నారు — తనమీదేసిన జోక్ పేలినట్టుంది.

తాను వాళ్లలా నవ్వలేడు. తనలావాళ్లు ఏడవలేరు. బాధపడలేరు.

అదివాళ్లకు చేతకాదు. తనకిది చేతగాదు ...

అది వాళ్లకి వరమో, తనకిది శాపమో తెలీదు...

కాలం ఘనీభవించిపోయింది. గడియారం ముల్లు గర్భిణీ స్త్రీలా మెల్లగా కదుల్తున్నాయ్ ...

కనకరాజు ఈలవేసుకుంటూ, ఏదో హిందీ పాటని హమ్మింగ్ చేసుకుంటూ హుషారుగా వచ్చేస్తున్నాడు లోపలికి.

నిజానికి వాడిది రాజులాంటి జీవితమే !

కనక వాడు కనకరాజయ్యేడు.

వాడికాపేరు పెట్టినందుకు వాళ్ల నాన్నని అభినందించాలి.

వాడేగాని కుసుకురాజైతే ... ?

వాళ్ల నాన్న ఏమనుకోనేవాడు? అసలేమన్నా అనుకొనేవాడా ? ...

తన తండ్రిలాగే వాడి తండ్రి పేరు పెట్టడంలో స్వార్థాన్ని యిమిడ్చి ఆ పేరు పెట్టి ఉంటాడా ?

నో ! ... అలా అనుకొని వుండడు...

ఎందుకుండడూ ? ఏ తండ్రికి మాత్రం తన కొడుకు గొప్పవాడు కావాలని ఉండదు ?

ఉంటుంది ... తప్పకుండా వుంటుంది ...

కాని అంచక్కని ఐడియా, ఆ ఫ్యూన్‌గాడి తండ్రికెక్కలిగివుంటుందా ? కలిగే వాడికాపేరు పెట్టాడా ?

ఏమో ! వాళ్లనాన్న ఏం అనుకొని పెట్టేడో గాని, వాడు తన పేరు సార్ధకం చేసుకున్నాడు.

తనకూ వుంది చక్కనిపేరు-లక్ష్మీనారాయణ అని ... కాని తన్ని సిరి వరించిందా ?

అయినా, ఫ్యూన్‌గాడితో పోల్చుకోడమేమిటి ? నాన్సెన్స్ ... తానెక్కడ ? వాడెక్కడ ? వాడు వాడే! తాను తానే ! ...

తనకి సీటు వేల్యూ అయినా వుంది. వాడికదిలేదు ...

లేదని ఎవడన్నాడు ? ఆ మాటకొస్తే తన కంటే వాడి సీటుకే వేల్యూ ఎక్కువ.

ఏ కాయితమన్నా కదలాలంటే స్టాంపు ముద్దరేయాలి.

ఆ పని వాడే చేయాలి. అజ్జేయాలంటే వాడి చెయ్యి తడి చెయ్యాలి.

కొందరయితే 'బాబ్బాబు, నాయిన్నాయివా' అని బతిమాలి, బర్కిలీ సిగరెట్టిచ్చి, బయటకి

తీసెళ్ళి కిళ్ళీ కట్టించి, బొడ్లో పదో పాతికో దోపి బయట పడుతుంటాడు ...

ఇంతాజేస్తే రాజుగారి తరఫున రాజముద్రవేసే సేవకుడిలాగ ఆఫీసరు తరఫున ఆయన సంతకం కింద ఆయన డిజిగ్నేషన్ స్టాంపు వేస్తుడువాడు.

ఇప్పుడాలోచిస్తే ఎవడు అధికుడు ? ...

నెల మొత్తమ్మీద పైగప్పీలు పదివందలదాకా కళ్ళజూసే కనకరాజు అప్పులిచ్చి ఆదుకోకపోతే ఆఫీసు జనాన్ని లచ్చివాణలాంటి శేష్మదేవి వైష్ణవపుత్రులు ఆదుకుంటారా ? ...

కాకాలూ బాకాలూ వాడిక్కాకపోతే తనకు పడతారా ?

ఈ రోజేమిటో ఆలోచన్లు ఓవర్ డోస్సై పోయేయి.

డోసెక్కువైతే బ్రెయిన్ డవునైపోద్ది ...

కట్టెయ్యాలి... ఆలోచనల్ని కట్టకట్టి విసిరెయ్యాలి...

మళ్ళీ గడియారంకేసి చూశాడు...

దిక్కుమాలిన కాలం దిక్కుదిక్కుమని బిక్కవాళ్ళాగ నడుస్తుందేం ?

టకటకా అరిస్టోక్రాట్ పర్సనాలిటీ వున్న వాళ్ళాగ నడవక...

అయినా దాంతో పనేమిటన్నట్టు కొందరు

కబుర్లు చెప్పుకొని కష్టపడిపోయినవాళ్లు అప్పటికే సీట్లలోంచి లేచారు.

కొందరు ఆఫీసు బాత్రూంల నాశ్రయించారు.

ఇంకొందరు నిద్రాదేవిని ఆహ్వానించి కలల కౌగిల్లో కరిగిపోతున్నారు.

లచ్చినాణ అవేమీ చెయ్యకపోయినా సీట్లోంచి లేచాడు

బయటకొచ్చి వరండాలో నిల్చున్నాడు.

రెండు మూడు గుంపులు లాన్‌లో హుషారుగా రాజకీయ రామాయణం పారాయణ చేస్తున్నాయ్.

ముబ్బులు పట్టేసినప్పుడు అక్కడక్కడ కన్పించే మొక్కల్లా కొందరు ఒక్కొక్కచోట ఒక్కొక్కడు రకరకాల విన్యాసాల్లో వివిధ భంగిమల్లో ఇంతవరకు ఆఫీసులో పడిపోయిన కష్టానికి రిలీఫ్ ఫీలవుతున్నారు.

టోటల్‌గా అందరి వదనాలూ ప్రసన్నంగానే వున్నాయ్

ఇక ఆ సాయంత్రం ఆఫీసులోపల ఉండాల్సిన అవసరం ఎవరికీ లేదన్నట్లు ప్రవర్తిస్తున్నారు.

లచ్చినాణకీ అటువంటి అభిప్రాయమే కలిగింది.

అది తనకి సొంతంగా కలిగిన అభిప్రాయం కాదు.

మిగిలిన వాళ్లందర్నీ చూసి అలా అనుకున్నాడతడు...

అలా అనుకున్న తక్షణం దాన్ని ఆచరణలో పెట్టాడు.

రెండు నిముషాల్లో ఆఫీసు కొద్దికొద్దిగా కనుమరుగైంది.

ఏడు రోడ్ల జంక్షన్ వచ్చింది.

తెగిన చెప్పు

రాజా సిల్కు పేలస్‌మీదా, ఉడిపి హోటల్ మీదా రంగు బల్బులు వెలుగుతూ ఆరుతూ, సుస్వాగతం బోర్డులో ఇరుక్కొని మావైపు కాస్త చూడండని మూలుగుతూ పిలుస్తున్నాయ్.

వాళ్లకూ తెల్సు — ఈ రోజు ఫస్టు తారీఖని. ఉద్యోగస్థులూ—వాళ్ల జేబులూ కళకళలాడతాయని

అందుకే ఆ డెకరేషనూ, ఎట్రాక్షనూ, ఆరాటమూ, ఆర్భాటమూ అంతానూ.

విజయనగరం రోడ్‌వైపు నుంచి శ్రీకాకుళం వస్తున్న బస్, స్టాండువైపు మలుపు తిరుగుతోంది

నలుగురు రిక్షావాళ్లు బీడీదమ్ము కొట్టుకుంటూ ప్యాసింజర్ సీట్లో సవిలాసంగా పడుకొని, తొక్కే సీటుమీద కత్తెర మార్కులో కాళ్లు పెట్టుకొని, అరమోడ్పు కళ్లతో పట్టణ సాయంత్రాన్ని వీక్షిస్తున్నారు

'సూర్య మహల్లో సినిమా అందుతుందో అందదో ?... మురళీకి పోదాం రా' అని పరుగులు తీస్తున్న వాళ్లు కొందరు.

'ఆంజనేయస్వామి గుళ్లో రాత్రి హరికథ వుందిట' వెంకటేశ్వరస్వామి గుడినుంచి వస్తున్న బోడెమ్మల గుంపొకటి పెద్దగా చర్చించుకుంటూ రోడ్డువారగా నడుస్తోంది.

కూరల సంచీ ప్రైవేటు కుర్రాడి చేతికిచ్చి పొగాకొట్లో దూరి బేరాలాడుతున్నారో చిన్న బడి హుష్టారు.

కంసాలి దుకాణం దగ్గర 'అరతులం బంగారప్పినర్లో అరణాలెత్తు రాగి కలిపి అంట గట్టేస్తావా ? నీకిది నేయంవేనా ?' అని తగూకి దిగిందో ఇల్లాలు.


నాలుగు చక్రాల స్వీట్‌బండీ దగ్గర నిలబడి, 'శోకేల అద్దాల మధ్య రుచులూరిస్తున్న పదార్థాల వంక చొంగ కార్చుకుంటూ నిలబడ్డారిద్దరు నగటు ఫామ్లీ కుర్రాళ్లు.

అలవోకగా ఒకే ఒక రఫ్ నోట్‌బుక్ తప్ప ఇంకేం పట్టుకున్నా తప్పయిపోతుందన్నట్లు చేతు లూపుకుంటూ నడుస్తున్న హైస్కూలు కుర్రాళ్ల మంద మధ్యన ఇన్‌సర్టు చేసిన గిరజాల జుట్టు కుర్రాడొకడు ఇటీవల తాను చూసిన హిందీ సినిమాలో అమితాబ్‌బచ్చన్‌కీ, శత్రుఘ్నసిన్హాకీ జరిగిన వార్‌ని, డిక్షేరో డిక్షటో చేస్తున్నాడు.

స్టెప్స్ ప్రాక్టీస్ చేస్తున్నట్లు నడుస్తున్న ఇంజనీరింగ్ కాలేజీ వాళ్ల వాలకం చూస్తే, వాళ్లు ఇళ్లకో మరెక్కడికో బోధపడడం లేదు.

చంకని సాపాయినో బిందెనో వేసుకోవాల్సిన అవసరం మున్ముందు కలుగుతుంది కాబట్టి, దాని కిప్పట్నుంచే ప్రాక్టీసు ప్రారంభిస్తే మంచిదని భావించిన అమ్మాయిలు పుస్తకాల్ని ఆ ఫక్కీలో ఎత్తుకుని హిందీ మేడమ్ వేసుకొచ్చిన కొత్తరకం రింగుల గురించీ, ఇంగ్లీషు లెక్చరర్ వేసుకొచ్చిన షిఫాన్ చీర గురించీ ముచ్చటించుకుంటున్నారు.

పరీక్షపోయి ట్యుటోరియల్ కాలేజీల ద్వారా నెక్స్టు సెప్టెంబర్‌కో మళ్లీ మార్చికో ప్రిపేరౌతున్న



కొందరు కుర్రాళ్లు ఆడగాలి కోసం సెంటర్లోకి చేరుకుంటున్నారు.

నాగావళినది కొళాయిల ద్వారా సప్లయ్ చేస్తున్న నీళ్ల చాలని కొన్ని ఉమ్మడి (తడీ–మడీ వున్న) కుటుంబాలవాళ్లు నీళ్ల స్టోరేజీ కోసం నానా యాతనా పడుతూ పరుగెడుతున్నారు బిందెల్తో.

పాడుబడిపోయిన పార్కుల్లోకెళ్లి పాములూ – పురుగుల వాతబడి చావడమెందుకని బతుకుమీద ఆశచావని వయసు మళ్లినవాళ్లు కొందరు పాపం – పెళ్లాలికోసమో, పిల్లల్తో సహా వీచే చల్లగాలి కోసమో పంచె ఎగ్గట్టుకొని మరీ నడుస్తున్నారు.

ఇన్ని లైఫ్ స్కెచెస్‌నీ తీరిగ్గా చూసుకుంటూ, ఆ వేళ జేబుల్లో డబ్బులు దండిగా ఆడుతున్న గుమస్తాన్ రావులు, పూలకొట్టు కన్పించగానే పెళ్లాం గుర్తుకొచ్చి 'పోన్లేపాపం! నెలకోరోజు గదా! కొసరి–కొసరి సరసమాడ' పని కొస్తాయని ముందు జాగ్రత్త పడుతున్నారు.

లచ్చినాణకీ తన పెళ్లాం గుర్తొచ్చింది.

ఇంట్లో ఆ యిందిరాస్కెల్ ఏం చేస్తుంటుందీ పాటికి ...

ఏం చేస్తుందేవిటి ? తన కోసం ఎదురు చూస్తూంటుంది. తనకొచ్చే ముష్టి మూడొందల కోసం వెయిట్ చేస్తుంటుంది.

దానిపేరు ఇందిర. తాను తగిలించి ముద్దుగా పిల్చుకొనే రాస్కెల్ పదంలో కూడా ఒక అక్షరాన్ని పొదుపు చేసేశాడు.

పొదుపు ! పొదుపు !! పొదుపు !!!

ఏదీ ఎక్కడుంది ?

ఎక్కడున్నా లేకపోయినా జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ బోర్డులో వుంది.

తలొంచుకుని నడుస్తున్న లచ్చినాణ తలెత్తి చూశాడు.

కొంచెం దూరంలో నేషనల్ సేవింగ్స్ వాళ్ల బోర్డుమీద పట్టులోకి తేనె చేరవేస్తున్న తేనెటీగ ఒకటి క్లోజప్‌లో కన్పించింది.

దాన్ని చూడగానే ఇంట్లోకి తేవాల్సిన సరుకులు గుర్తొచ్చేయి.

ఇందిరాస్కెల్ ఇచ్చిన కాగితాన్ని బైటికి తీశాడు.

గత నెల్లో కనిపించని పదార్థాలు ఈ నెల్లో కొన్ని చోటు చేసుకున్నాయి.

ఏమిటబ్బా అవి...? అమూల్ పాలడబ్బా ఒకటి, పారాచూట్ బ్రాండ్ కొబ్బరినూనె సీసా ఓటి, షికాకాయ్ సబ్బొకటి.

డామిట్ ! దీనికి మరీ బుద్ధిలేకుండా పోతోంది.

కంపెనీ పేర్లతోసహా రాసిచ్చింది–వివిధ్భారతిలో వచ్చే అడ్వర్టయిజ్‌మెంట్ల ప్రభావమో ఏమో...

పొదుపు చేయండి బోర్డు ప్రక్కనే 'ఇద్దరు లేక ముగ్గురు చాలు -- పిల్లల మధ్య అంతరానికి డాష్ డాష్ డాష్... వాడండి.'

కుటుంబ నియంత్రణవారి బోర్డుమీద చిరునవ్వుల చిన్నారి పాపలు తండ్రి రెక్కపట్టుకొని ఒకళ్లూ, తల్లి చెయ్యి పట్టుకొని ఒకళ్లూ సరదాగా అడుగులేస్తున్నారు. దానికింద 'పావలాకు మూడు–అన్నిచోట్లా దొరికే' ప్యాకెట్ సిద్ధంగా వుంది. అవును ! నిరోధించాలి.

తనబోటి మిడిల్ క్లాసు ఫామిలీగాళ్లు తప్పకుండా పాటించాల్సిందే !

కాని అదేవిఁ–... ఆ మూడు క్షణాలూ, కాంతామణి కౌగిట్లో కలిసిపోయినప్పుడు, కాలం ఆగిపోయినప్పుడు ఈ నియంత్రణలూ, నిరోధ్‌లూ గుర్తుకు రావు.

దానికి ఫలితంగా – మరో బిడ్డకు బర్త్...

అందుకు ప్రతిఫలంగా – కొన్ని సుఖాలు డెత్...

జీవన్మరణ సమస్య అంటే – ఇదే ! ఇదే !! ఇదే !!!

చేతిలో వున్న లిస్టులో ఆఖర్న సినిమా కూడా వుంది. దీని ఐడియా... భలే బావుంది. తాను పూర్తిగా డబ్బులు ఖర్చు పెట్టేస్తాడేమోనని, దానికోసం కొంచెం వుంచమని జ్ఞాపకం చెయ్యడం అన్నమాట దాని అర్థం... 'ఆడవారి రాతలకూ అర్థాలే వేరులే' గొణుక్కున్నాడు సన్నగా.

అంతలో లచ్చినాణ ఆలోచన్లకు బ్రేక్ వేస్తూ

ఉద్యోగుల చేయూత !

జపానులో వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న ఉద్యోగులు తాము పనిచేస్తున్న కంపెనీల పురోభివృద్ధికి తగిన సలహాల నిస్తుంటారు. ఇటీవల యీ సలహాల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు, యివి పారిశ్రామికాభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తున్నట్లు తెలుస్తూంది. ఎలక్ట్రానిక్, విద్యుత్తు రంగాలలో పనిచేసేవారు సలహాల నివ్వడంలో అగ్రస్థానంలో ఉన్నారు. పొదుపు చర్యలు, నాణ్యతాభివృద్ధి, కార్మిక భద్రత, ప్రమాదాల నివారణ, ఉత్పత్తి ఖర్చుల తగ్గింపు గురించిన సలహాలు ప్రాధాన్యత వహిస్తున్నాయి. వీటిలో సగం అమలుపరచటం ద్వారా కొన్ని లక్షల డాలర్ల లాభం కలుగుతున్నది. ప్రయోజనకరమైన సలహాల నిచ్చినవారికి నగదు బహుమతులు ఇస్తారు.

కారు హారన్ మోగింది – వెనకనుంచి. ఒక్కసారి తుళ్లిపడి, అసంకల్పిత ప్రతీకార చర్యగా ప్రక్కకు గెంతాడు.

అనుకోకుండా తక్కున తెగింది చెప్పు. ఇంకేవుందీ ? దాని పని అయిపోయింది. తెగిపోయి రిటైరైపోయింది. నో ! నో ! తన వైఖరి నచ్చక అదే రిజైన్ ఇచ్చేసింది.

ఇప్పుడు తన బాధ వర్ణనాతీతం. కాలు ఈడుస్తూ రెండడుగులు వేశాడు... అదేం – అందరూ తనవంక అలా వింతగా చూస్తున్నారేం ? వీళ్లకి తనకి మూడ్డమే పనా ?...

అరె ! ఆ అమ్మాయిలంతా అలవోకగా నవ్వుకుంటున్నట్టున్నారే...

బోడెమ్మలు ముసిముసిగాను, కాలేజీ కుర్రాళ్లు హేళనగాను, హైస్కూలు కుర్రాళ్లు గట్టిగాను, బడి మాష్టారు బడబడా, తగువుపడ్డ ఇల్లాలు గిలగలా, పరీక్షపోయిన కుర్రాళ్లు కిలకిలా, ముసలాయనబు మూతి బిగించి మరీ నవ్వుకుంటున్నారు.

ఏం ? నడిబజార్లో వాళ్ల చెప్పలెప్పుడూ తెగలేదా ? తెగితే వాళ్లు బాధపడలేదా ? అప్పుడు నలుగురూ వాళ్లని చూసి నవ్వుకోలేదా ?

అయినా తప్పు చెప్పది. అది తెగిచచ్చింది. అది ఛస్తూ తన్నీ చంపింది. దానికి తానేం చెయ్యగల్డు ?

ఎదురుగా బాటా షాపుమీద నియాన్ బూట్లు ఒక్కసారి వెలిగాయి.

'ఉండండ్రా ! మీ పని చెప్తాను. హన్నా ! నన్ను చూసి నవ్వుతారా ? వెధవది నా చెప్పు తెగిపోయిందనే కదూ మీరు నవ్వుతున్నారు. మీ నవ్వు కట్టించేస్తా...ఎన్ని అవసరాలున్నా వాటన్నిటీ ఓ పక్కకిపెట్టి, ఓ మూలకి నెట్టి బూట్లు కొనేస్తా ! ...


ఇంట్లో ఆ రాస్కెల్ ఏమన్నాసరే ! ... ఈ నెల్లాళ్లూ పస్తు పడుకున్నాసరే ! ... అప్పులాళ్లు ఎగిరి మీదకి దూకి పీక పట్టుకున్నాసరే !


కొనెయ్యాలి ! బూటు కొనేసి వీళ్లందరికీ బుద్ధి చెప్పెయ్యాలి !

బాటా షాపులోకి దారి తీశాడు లచ్చినాణ.

చిన్నసైజు లాలీక్కర ఓ కొసకి జేబురుమాలు గుడ్డ సెట్‌చేసి దాంతో లేనిధూళి దులుపుతున్న ఓ పాతికేళ్ల సేల్స్‌మెన్ 'రండి సార్రండి సార్రండి' అంటూ మొదటి పిలుపులోనే రెండు 'సార్లు' ఇరికించి గౌరవ వాచకంతో సాదరంగా సీటుమీద బైఠాయింపజేసేడు.

ఏటి కావాలని వాడడుగుతాడు. బూట్లు కావాలంటాడు తాను. 'ఎంతలో?' అంటాడు వాడు. తనకి తెలిసినట్టుగా 'ఓ పాతికా – అరవందా లోపున ఇమ్మంటాడు' తాను. తనని ఎగాదిగా చూసి 'ఇదెప్పుడూ బూటు ఎరిగున్న మొహంలా లేదు' అనుకొని వాడు పైన అరలోంచి తీస్తున్న బూట్లు కిందవదేసి 'అంత తక్కువలో బూట్లు వుండవు సార్' అంటాడు వాడు. 'మరెంతలావ్' అని కూపీ లాగుతాడు తాను. వంద దగ్గర్లో చెప్తాడు వాడు. కాలికింద నలిగే చెప్పుకోసం కళకళా, తళతళా, ఫెళఫెళలాడే వంద రూపాయల నోటు తగలెయ్యడమా ? అని ఆలోచిస్తాడు తాను. తన మౌనాన్ని అంగీకార సూచకంగా భావించి అన్ని అరల్లోంచి ఓ పాతిక జతల బూట్లు, ఎగ్జిబిషన్లో పెట్టినట్లు తనముందు వుంచుతాడు. వాటి మెరుపూ, వాటి నునుపూ, వాటి టీపీ, అందులో దర్జా చూస్తూంటే తనకి ఆఫీసు బాస్ బెంగాలీ బాబు గుర్తొస్తాడు. మెరిసే నున్నటి వాడి బట్టతల గుర్తొస్తుంది. ఏది కావాలో చూసుకోమనీ, ఎంచుకోమనీ సతాయిస్తాడు వాడు. తన నాన్చుడు వ్యవహారంతో వాడికి సహనం చచ్చిపోతున్నా, బిజినెస్సులో కోపతాపాలు పనికిరావన్న ప్రప్రథమ సూత్రం అంతలోనే గుర్తొచ్చి వాడు 'ఇది బావుంటుంది సార్ ! ఈ బూటు మీకు బాగా సూటవుతుంది సార్' అని సాధ్యమైనంత శాంతంగానే రికమెండ్ చేస్తాడు. నిజానికి వాడు సూచించిన సదరు బూట్లు జత బాగానే వుంటుంది. దాని ఖరీదు ఇంకా బాగుంటుంది. అంటే వందకు దగ్గర్లో చెప్తాడన్న మాట ! తాను చింతపండులాగ





పేరం చెయ్యబోతాడు. వాడు నిశ్శబ్దంగా కాష్ బాక్సుకు దగ్గర్లో పెట్టిన బోర్డులవేపు చూపిస్తాడు. అక్కడ టర్మ్స్ కాష్, ఫిక్సెడ్ రేట్స్, నో క్రెడిట్ లాంటి 'పెద్ద అర్థాల్నిచ్చే చిన్న పదాల బోర్డులు' నాల్గయిదు వుంటాయి. అందులో మధ్య బోర్డు తనలాటి వాళ్లకోసం ఉద్దేశించబడిందని వాడి తాత్పర్యం. అవన్నీ చూసేసరికి తనకి ఒళ్లు మండి పోతుంది. ఇలాటిదేదో జరుగుతుందని వాడు ముందే ఊహిస్తాడు కాబోలు — గుప్‌చుప్‌గా ఎప్పుడార్డ రిచ్చేస్తాడో ఏమోగాని, సమయానికి సరిగ్గా కూల్‌డ్రింక్ ఒకటి తెప్పించి తనని ఐస్ చేసేసి కూల్‌గా మార్చేస్తాడు. దాంతో తాను చల్లబడిపోయి, చల్లగా ఓ వందనోటుకి నీళ్లధార వదిలేసి, చివర్లో వాడొదిలిన వెకిలినవ్వుని రిసీవ్ చేసుకుని, రిసీట్ తీసుకుని బయటపడతాడు తాను.

కూర్చున్న రెణ్ణిముషాల్లోనే ఇంతాలోచనా రీల్ తిరిగినట్టు గిర్రుమని తిరగ్గా, స్ప్రింగ్ యాక్షన్ వచ్చినవాళ్లాగ ఒక్కసారి లేచి చక్కా బయటికి వచ్చేశాడు లచ్చినాణ. వెనకనుంచి షాపువాడి పిలుపు మళ్లీ విన్పించకపోలేదు — అయినా సరే !

తెగిపోయిన చెప్పు కాళ్ల కడ్డంపడి, అడుగేయు డానికి అంతరాయం కల్గిస్తోంది.

మళ్లీ అందరి చూపులూ తనకేసి తిరిగాయ్. మళ్లీ అందరి పెదాలపైనా అదే చిర్నవ్వు కదులాడుతూ కంటిన్యూ కాసాగింది.

'పెద్ద బూటు కొనేసేవాళ్లాగ షాపులోకి దూరేవ్. చేతకాక చచ్చు చెప్పుతోనే తిరిగి తగలడ్డావ్' అనుకుంటూన్నారు కాబోలు. అనుకోనీ! వాళ్లనుకుంటే మాత్రం తనకేమిట్ట నష్టం? అనుకున్నవాళ్ళూ, నవ్వుతున్నవాళ్ళూ తన బాధ ఆర్చగలరా ? తీర్చగలరా ? వాళ్లిష్టం వచ్చినట్టు నవ్వనీ.

ఇదేంవిటి ? ఈ చెప్పు కూడా తెగివచ్చిందే! ఇప్పుడెలా ?

'అయ్యయ్యో చేతికి చెప్పులు వచ్చెనే ! అర్రెర్రే చాలా తిప్పలు వచ్చెనే !' ట్యూనింగ్ బిట్‌లో రిథమ్‌కి చిరుదరహాసం మెరిసింది లచ్చినాణ పెదవులమీద.

లచ్చినాణ అటూ ఇటూ చూశాడు...

తెగిన చెప్పు

— దగ్గర్లో చెప్పులు కుట్టే చమారీ వెధవ ఎవడైనా తగలడ్డాడేమోనని.

పాతిగ్గజాల దూరంలో ఓ బక్క ఆకారం సగం కోసిన పాతటైర్ల మధ్యా—రిపేరు చెయ్యాల్సిన చిన్నపైజా చెప్పులగుట్ట మధ్యా పనిలో నిమగ్నమై వుంది.

అక్కడికి వెళ్లాలి తాను...

చెప్పులు తన కాళ్ల నొదిలేసి దిక్కులేని శవాల్లా రోడ్డువార్న ఆగిపోయాయి. కాళ్లు పెట్టి ఈడ్చినా, తన్నుకుంటూ వెళ్లినా రానంటున్నాయి.

లాలించి, బుజ్జగించి చేతుల్లోకి తీసుకోక తప్పదంటున్నాయి. సరే ! వాటి కోరిక నెందుక్కా దనాలని చెప్పులు చేత్తో పట్టుకొని, వాడి దగ్గరకు నడక ప్రారంభించాడతడు.

చేతుల్లో వున్న చెప్పులు జ్వరం తగిలిన పిల్లాడు మాటిమాటికీ మెడకాయ వాల్చేస్తున్నట్టు, వ్రేళ్లాడి పోతున్నాయ్.

ఆ స్థితిలో లచ్చినాణని చూసిన ఇందాకటి జనమంతా వెయ్యి గొంతుకల్తో వికృతంగా నవ్వు తున్నారు గట్టిగా... గోలగా... పగలబడి... విరగబడి నవ్వుతున్నారు.

'నవ్వుతున్నారు. నన్ను నవ్వులపాలు చేస్తున్నారు' అనుకుంటూ నడుస్తున్న లచ్చినాణ వడివడిగా చమారీ వాడి దగ్గరకు పరుగుతీశాడు.

చెలియలికట్ట

విప్పారి వాసనల్ గుప్పుచు న్నున్న
సూనంబులన్ జూడ నానంద మొదవు;
వన్నెలు చెడి నేలబడి వాడియున్న
అలరుల జూడ నమ్మలికమ్మ కలుగు;
సంతోష సంతాప సాగరమ్ములకు
కూలముల్ నిర్మింప జాలదా మనసు ?
అశ్రవ మందస్మితార్ణవమ్ములకు
చెలియలికట్ట రచించును పెదవి !

— వఝల కాళిదాసు

నాలుగు అంగల్లో అక్కడికి చేరుకొని, చేతిలోని చెప్పుల్ని కిందపడేసి "ఇవి కుట్టిపెట్టు కాస్త" అన్నాడు.

దీక్షగా కుదుతున్న చెప్పును అవతలపెట్టి, కొత్త బేరం టేకప్ చెయ్యడానికి తలెత్తాడు చమారీవాడు.

వాట్ని చూడగానే రిపేరింగ్ కేసు తీసుకోవా లన్న ఆసక్తి — ఆశా చచ్చిపోయాయి వాడిలో.

ఏంచెప్పాలో తోచక 'నాబంనేద్సార్ ! అట్టుకు పోండి' అని ఒక్క ముక్కలో చెప్పేశాడు వాడు.

"అంటే ?" అర్థంకాక అడిగేడు లచ్చినాణ.

"అంటేనా ?... ఇంకేటియి కుట్టనానిక్కూడా పనికిరావనినెక్క" అనేసి వాడు తన అభిప్రాయం ప్రకటించేసేడు ఓపెన్‌గా.

"అయితే ఏమిటంటావ్ ! కావాలంటే రూపాయిస్తాను. వాట్ని కాస్త రిపేర్ చేద్దూ !" బతిమలాడబోయేడు లచ్చినాణ.

"మీ రూపాయికో దణ్ణం కాని, దయచెయ్యండి బాబూ ! నావోల్లగాదు. ఆ రూపాయిమీన ఇంకో లొమ్మిది రూపాయిలెట్టి ఆనాయి చెప్పులు కొనుక్కోండి" సలహా జెప్పేడు వాడు.

"ఇంతకీ వీటనేం చెయ్యమంటావ్?" లచ్చినాణ అడిగేడు.

"అదికూడా నానే సెప్పాలా బావ్ ! అటి పారిపీసు సరి. సార్పోయిపోయినోల్లని ఏటజేత్తారు బాబూ ? రిట్మైర్మెంటిచ్చి ఇంటికి తోలేత్తారా నేదా ? ఈట్ని అంతే సెయ్యాల ! తీసెపెట్టి యిసిరి సైడు కాలవలోకి గిరాటు కొట్టేయాల" తక్షణ కర్తవ్యం బోధించాడు వాడు.

"ఆ పనేదో నువ్వే చేద్దూ" అనేసి నిరసంగా అక్కణ్ణుంచి కదిలాడతడు.

తెగిన చెప్పులు దీనంగా చూశాయి లచ్చినాణ వంక.

వాటి మొహం చూడలేక లేక వాటికి మొహం చూపించలేక, తెగిన చెప్పులాంటి తన డెయిలీ లైఫ్‌కి అడ్జస్ట్‌మెంట్స్ అనే అతుకులు వేసుకోడానికి ఇంటి దిక్కుగా బయల్దేరేడతడు.


ఇప్పుడతని కాళ్లు ఎంతో ఫ్రీగా, రిలీఫ్‌గా వున్నట్లనిపించాయి. ★

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా!
Bournvita
Bournvita
తాగండిక బోర్న్‌విటా.
మీ కుటుంబంలోని వారికి క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా యివ్వండి దానిలోని రుచి అంటే వాళ్ళందరికీ మహా యిష్టం బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల కోకో, మాల్ట్, పాలు, పంచదార సమృద్ధిగా వున్నాయి. దీన్ని తయారుచేసింది, 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య పానీయాలు తయారు చేయడంలో ప్రత్యేకత గణించిన క్యాడ్‌బరీవారు
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా
Cadbury's Bournvita
Money-Saving Refill Pack
500
డబ్బు ఆదాచెయ్యండి...
అందరూ కోరుకునే
రీఫిల్ ప్యాక్ తెచ్చుకోండి!
OBM-7538 T



'కృష్ణార్జునులు'లో శ్రీదేవి, జయప్రద

శ్రీనాథ్ మూవీస్ తొలి చిత్రంలో ప్రత్యర్థులైన ఏకోదరులు

రాత్రి అందరూ అదమరచి నిద్రోతూన్న సమయం ఆ భవనంలో మాత్రం కొందరింకా

'మా ఇంటాయన కథ'లో జయమాలిని



మేల్కొనే ఉన్నారు. హాల్లో సోఫామీద లాయర్ శ్రీనాథ్ ఏదో పత్రికను చేత బట్టుకుని కూర్చొనున్నాడు. అతనికి నటించడం తెలీదు. అందుకే ఆ పత్రికను చదువుతున్నట్లు నటిస్తున్నాడని తెలిసిపోతూనే ఉంది. ఇంతలో వంటమనిషి సన్యాసి వచ్చి, టీ ఇచ్చాడు.

సన్యాసి చెవిలో రహస్యంగా "నాన్నగారొస్తారు. శ్రీకాంత్ చూడకుండా జాగ్రత్తపడాలి," అని శ్రీనాథ్ అంటూండగానే చేరువలోనున్న గదిలోంచి ఎస్. ఐ. శ్రీకాంత్ వచ్చాడు.

"సన్యాసీ! సన్యాసీ! నాకోసం ఫోన్ వస్తే, ఎంత రాత్రయినా కనెక్షన్ ఇవ్వాలి," అంటూ హుకుం జారీ చేశాడు శ్రీకాంత్.

వెనుతిరిగి గదిలోకి వెళ్లబోతూన్న శ్రీకాంత్‌కు వినిపించేలా "ఒరే, సన్యాసీ! నాకూ నిద్రొస్తోంది ఈ పుస్తకాలన్నీ తీసుకెళ్లి నా ఆఫీస్ రూమ్‌లో పెట్టు," అని శ్రీనాథ్ బిగ్గరగా చెప్పి, మెల్లగా "ఊరికెనే," అన్నాడు సన్యాసి చెవిలో.

తల ఊపి సన్యాసి వెళ్లిపోయాడు.

శ్రీనాథ్ (శోభన్‌బాబు), శ్రీకాంత్ (మురళీమోహన్)లు అన్నదమ్ములు. ఒకరంటే ఒకరికి మించిన ఆత్మీయతాభావం. కాని, వృత్తిరీత్యా మాత్రం ఉత్తర దక్షిణ ధ్రువాలు. ఎవరినో పట్టుకోవాలని ఎస్. ఐ. నిద్రకూడా మానేసి కాచుకోనుంటే, ఆ వ్యక్తిని తప్పించాలని లాయర్ ఎత్తుకు పైఎత్తులో ఉన్నట్లుంది. ఈ కథనానికి ఆ ఇల్లే వేదిక కాగలిగిందంటే ఆ వ్యక్తికీ, ఆ కుటుంబానికీ సంబంధం ఉండి ఉండాలి. అందుకే ఆ ఇంట్లో గంభీరమైన వాతావరణం అలుముకొని ఉంది.

"ఆ వ్యక్తి ఆ కుటుంబంలో ముఖ్యుడే!" అని ఆ షాట్‌ను ఓకే చేశాక తెలియజేశారు డైరెక్టర్ గుత్తా బాపినీడు.




సినిమా

"రెండవ షెడ్యూల్ ఫిబ్రవరి 6 నుంచి 20 వరకు జరిగింది," అన్నారు ఈ చిత్ర నిర్మాత ఆలపాటి రంగారావు.


"కయ్యాల అమ్మాయి - కలవారి అబ్బాయి"

చంద్రమోహన్, రాధిక, సత్యనారాయణ, నిర్మల, పి ఆర్. వరలక్ష్మి, మమత పాల్గొనే శ్రీ దాక్షాయణి కంబైన్స్ వారి పై చిత్రం తొలి షెడ్యూల్ ఫిబ్రవరి 8 నుంచి 17 వరకు మద్రాసులో జరిగింది. టి. అప్పదాస్ సమర్పణలో సామిసెట్టి సుబ్బారావు, బెండా వెంకటేశ్వరరావు నిర్మాతలు. విజయకృష్ణ కథకు భమిడిపాటి సంభాషణలకర్త, కృష్ణ — చక్రి స్వరకల్పనలో వేటూరి గీతాలు రాశారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పంతో క్రి రమణారావు, 'గోపాల కృ జి. ఎస్. వి. భాస్కరరావు సహ నిర్మాతలు. గణేశ్ నాగేశ్వ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు. జరుగ



విశేషాలు

-జి. వి. జి.



'అమ్మడు అలిగింది'లో సరిత, చంద్రమోహన్

"ఏకలవ్య"

"ఏకలవ్యునిగా కృష్ణ, అతని మరదలు గౌరిగా జయప్రద, అర్జునుడుగా శరత్‌బాబు, ద్రోణాచార్యులుగా గుమ్మడి, అశ్వత్థామగా సుధాకర్, ఒక హాస్య పాత్రలో మాడా—ఇంతవరకు నిశ్చయించాం," అన్నారు నిర్మాత ఎం. ఎస్. రెడ్డి. కౌముదీ ఆర్ట్స్ వారి పై చిత్రానికి ఫిబ్రవరి 9న మల్లెమాల గీతం ధ్వనిముద్రితమైంది. ఈయన పద్యాలు కూడా ఈ చిత్రంలో ఉంటాయి. కొండవీటి వెంకటకవి రచయిత. ఎస్.ఎస్. లాల్ ఛాయ, వాలి—భాస్కరరాజు శిల్పం, మార్తాండ్ కూర్పు, పి. శ్రీనివాసరెడ్డి సహ దర్శకత్వం నిర్వహిస్తారు. "మద్రాసులో మార్చి 4 నుంచి నెలాఖరువరకు, ఏప్రిల్ 10 మంచి నెలాఖరువరకు రెండు షెడ్యూల్స్ ఉంటాయి. మే నెలలో పాచ్ వర్క్‌లో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు డైరెక్టర్ విజయారెడ్డి. ఈ చిత్రానికి కె వి. మహాదేవన్ సంగీత దర్శకుడు

తెలుగు పరివర్తనం పొందే చిత్రాలు

లావణ్య ఆర్ట్స్ · "మేమూ మనుష్యులమే, భలేపాప" చిత్రాల అనంతరం అలనాటి నటి, నిర్మాత వాసంతి పూనుకున్న కొత్త చిత్రానికి ఫిబ్రవరి 3న పూజా కార్యక్రమాలు జరిగాయి. మురళి, సురేష్, రాధ, విజయశాంతి, రాజసులోచన, కరాటే మణి ప్రభృత తారాగణం. వేటూరి మాటలు, ఆత్రేయ గీతాలు, జె వి. రాఘవులు సంగీతం, లోకేష్ ఛాయతో రామనారాయణ దర్శకుడు. మార్చి విడుదల.

టి. ఏ. ఇంటర్నేషనల్ : కె. మహేంద్ర నిర్మించే "సంసారంలో సరాగాలు"లో ప్రతాప్‌పోతన్, ఉమ, పూర్ణిమ పాత్రధారులు. వసంతకుమార్ మాటలు, శ్యామ్ – ఎ. ఎ. రాజ్ సంగీతం, గోపి గీతాలు, శ్రీరామ్ ఛాయ, నాయని మహేశ్వరరావు కూర్పు, రాజా నిర్వహణలో మౌళి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు.

సరోజినీదేవి ఆర్ట్స్ · కమలహాసన్, విదుబాల, శోభ, జయన్, సోమన్ ముఖ్య భూమికలు ధరించిన "పార్వతి మళ్ళీ పుట్టింది" చిత్రానికి సేతుమాధవన్ దర్శకుడు. గోపి మాటలు, పాటలు రాశారు. ఎం. ఎస్. విశ్వనాథం, రోహిణీచంద్ర సంగీత దర్శకులు. ఎస్. గోపాలకృష్ణ సమర్పణలో అశోక్‌కుమార్ నిర్మాత.

క్రియేటివ్ కమర్షియల్స్ : విజయవంతమైన "టిక్ టిక్ టిక్" తమిళ చిత్రాన్ని కె. ఎస్. రామారావు తెలుగులో నిర్మిస్తున్నారు. కమలహాసన్, మాధవి, స్వప్న, సారిక, రాధ పాత్రధారులు. వసంతకుమార్ మాటలు, ఆత్రేయ పాటలు రాశారు ఇళయరాజా సంగీతం, కొటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో భారతీరాజా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు.





'బంగారు కానుక'లో అల్లు రామలింగయ్య, కృష్ణవేణి



'షంషేర్ శంకర్'లో శ్రీదేవి

సినిమా

నిప్పుతో చెలగాటంలో భార్యగా నటన

రేఖ (జయసుధ) డాన్సు ప్రాక్టీస్ చేస్తోంది. హఠాత్తుగా మోహన్ (కృష్ణంరాజు) రావడంతో ఆమె ముఖంలో ఆశ్చర్యం, ఆనందం ఒక్కసారిగా కనిపించాయి.

"రేఖా, నువ్వు నాకో ఉపకారం చేయగలవా?"

"ఆ అర్హత నాకుందంటారా ?"

"నాలాంటి మనిషికి ఎవరినీ ప్రేమించే హక్కు లేదు. అయినా – నువ్వు నాకు సహాయం చేస్తావనే నమ్మకంతోనే వచ్చాను. కొన్నిగంటల్లో మా నాన్న చచ్చిపోబోతున్నాడు. ఆయనకు నేనిచ్చిన మాట నిలబెట్టుకోలేక పోతున్నాననే నిజం — ఒక్కక్షణం కిందటే తెలిసింది. అయినా, ఆ నిజం నాన్నకు తెలియకూడదు. చచ్చిపోయేముందు నా వల్ల అశాంతి పాలుకాకూడదు. అబద్ధం చెప్పయినా ఆయన్ని ఆనందపరచాలని వచ్చాను. ఆ అబద్ధమేమిటో తెలుసా ? నేను నిన్ను ప్రేమించానని చెప్పడం. చెప్పు, రేఖా ! మా నాన్న సమక్షంలో ఒక గంట నా భార్యగా నటిస్తావా ?"

"భార్యగా నటించడమా ! హుం ... జీవితమంతా నటిస్తున్నాను. కిరాయికి చిరునవ్వులమ్మా, డబ్బుకోసం ఆనందాన్ని – అన్నిటినీ నటించాను. కాని, ఈ ఒక్కపాత్రనే నేను నటించలేను. ఎందుకో తెలుసా ? మిమ్మల్ని మనసారా ప్రేమిస్తున్నాను కనుక; జీవితమంతా మీ పాద దాసిగా బ్రతకాలను కుంటున్నాను గనుక. ఆ అదృష్టం నాకు కలుగుతుందో — లేదో తెలియకపోయినా, మీరిచ్చిన ఈ గంటసేపు ఆ పాత్రలో జీవిస్తాను," అంటున్నప్పుడు రేఖ కనుకొలకుల నీటి బిందువులు ఉద్భవించాయి. అవి ఆనందభాష్పాలో, దుఃఖాశ్రువులో గుర్తించకుండానే "థాంక్యూ, రేఖా ! థాంక్యూ !" అంటూ మోహన్ ఎకాయెకీన బయలుదేరాడు.

అతని వంకే గుడ్లప్పగించి చూస్తూండి పోయింది రేఖ.

వై. వి. రావ్ నిర్మించే రవిచిత్రా ఫిలిమ్స్ "నిప్పుతో చెలగాటం" చిత్రానికి కొమ్మినేని దర్శకుడు.



"మీరు తీసిన సినిమా నేనుకూడా చూసి సెన్సార్ చేస్తాను — తర్వాతే దాన్ని విడుదల చెయ్యాలి, తెల్సిందా ?"

అమ్మా, బాబుకి తగిలిన గాయంలో ఏకాస్త మట్టి చొరబడినా దాన్లో సూక్ష్మజీవులు చేరచ్చు



సూక్ష్మజీవులు చేరకుండా రక్షించండి

BAND-AID
BRAND

పట్టీలతో

తెలివిగల తల్లులు, రేగిన గాయాలలోకి సూక్ష్మజీవులు చేరకుండా బ్యాండ్-ఎయిడ్‌తో రక్షిస్తారు. ప్రతి బ్యాండ్-ఎయిడ్ పట్టీలో:

- మరింత సౌకర్యంతో, త్వరగా గాయాన్ని మాన్పడం కోసం, అతుక్కోని కొత్త పట్టీ ఉంది.
- పగిలిన చర్మాన్ని సరిచేయడంకోసం, ఋజువైన క్రిమి నిరోధక పదార్థం ఉంది.
- గాయం త్వరగా మానడానికి లోపలికి గాలిని చొరనిచ్చే సూక్ష్మ రంధ్రాలున్నాయి.

బ్యాండ్-ఎయిడ్ బ్రాండ్ ప్యాక్‌ను ఎప్పుడూ దగ్గర ఉంచుకోండి.



ఇది 25 మరియు 50 స్ట్రిప్స్ గల ప్యాక్‌లలో దొరుకుతుంది.

Johnson & Johnson*



'శ్రీ రాజలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్' మూడవ చిత్రంలో రాధ, శోభన్‌బాబు

సినిమా

దాసరి దర్శకత్వంలో ఎ. ఎన్. ఆర్., కృష్ణ నటించే ఊరంతా సంక్రాంతి

"మార్చి 1 నుంచి 10 వరకు కృష్ణాజిల్లా మానికొండ పరిసరాలలో తొలి షెడ్యూల్ జరుగుతుంది," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు వహించే కోటగిరి ఫిలిమ్స్ వారి "ఊరంతా సంక్రాంతి" చిత్రానికి ఈయన రాసిన "సంబరాల సంకురాత్రి" అనే బృంద గీతం ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం స్వరకల్పనలో సుశీల, జానకి, బాలు, మరికొందరు గాయనీ గాయకులు పాడగా ఫిబ్రవరి 9న లాంఛనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఎ.ఎన్.ఆర్., కృష్ణ, శ్రీదేవి, జయసుధ ఆదిగాగల వారు పాల్గొంటారు. కోటగిరి గోపాలరావు నిర్మించే

ఈ చిత్రానికి వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, భాస్కరరాజు శిల్పం, కోటగిరి కూర్పు, నందం హరిశ్చంద్రరావు, సూరపనేని రాధాకృష్ణ సహ దర్శకత్వం, జి. వి. కృష్ణారావు నిర్వహణ బాధ్యతలు వహిస్తారు.

జనరంజని ఆర్ట్ ప్రొడక్షన్

మార్చి 1న మదరాసులో చిత్రీకరణ మొదలయ్యే ఈ సంస్థ తొలి చిత్రానికి ఇటీవల పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది చక్రవర్తి స్వరకల్పనలో ఆరుద్ర, గోపీ, కేదారి గీతాలు రాశారు. పి. సుశీలతోపాటు కొత్త గాయకుడు నందమూరి రాజా పాడారు. కేదారి హరిబాబు రచన, దర్శకత్వంలో జి. రమేష్‌బాబు సహ నిర్మాత టి. రామారావు, కె. నాగరాజు నిర్మాతలు

ఎల్. వి. రామయ్య పేరిట ఆడిటోరియం

మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆవరణలో దాదాపు ఇరవై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడానికి నిశ్చయించిన ఆడిటోరియంకు రెండున్నర లక్షల విరాళాన్ని ఇచ్చిన వారి పేరు పెడ్తామని అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ డి. రామానాయుడు లోగడ సూచించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ఎల్. వి. రామయ్య ఆ విరాళాన్ని తాము ఇస్తున్నట్లు సంక్రాంతి పర్వదినాన అసోసియేషన్ ఆవరణలో జరిగిన సాంస్కృతిక విభావరి సందర్భాన ప్రకటించారు.


మీ మనసులోని మధురస్మృతుల మౌనగీతాలు వినిపిస్తే
రాజ్‌కమల్
కాటన్ ప్రింటెడ్ చీరలు

పట్టువలె మృదువైనది
పగడంవలె అందమైనది



HTM-PIL-2647

పాండ్స్
వ్యానిషింగ్ క్రీమ్

నాజూకుగావుండే అనువైన మేకప్
ముఖ పౌడర్‌కి సంపూర్ణమైన ఆధారం
చర్మానికి ఉత్తమమైన రక్షణ

POND'S



'తల్లీకొడుకుల అనుబంధం'లో కృష్ణంరాజు, సుహాసిని

ఇరుగు - పొరుగు

★ సైరాబాను, దిలీప్‌కుమార్‌లు ఇటీవల బెంగళూరు వెస్ట్ ఎండ్ హోటల్లో కొన్ని రోజులపాటు బస చేసి, బొంబాయికి తిరిగి వెళ్లిపోయారు. బొంబాయికి చేరుకున్నాక అతి విలువైన ఒక వజ్రాల హారాన్ని ఆ హోటల్‌లో పడక కింద మరచివచ్చిన విషయం సైరాకు గుర్తుకొచ్చి, గాభరాతో వెంటనే బెంగళూరికి ట్రంక్ కాల్ చేసింది. ఆ హోటల్ మేనేజర్ "మీరు ఖాళీ చేసి వెళ్లిపోయాక మీ గదిని శుభ్రం చేసిన రాజు అనే కుర్రాడికి ఆ హారం కనిపించింది. దాన్ని వెంటనే మాకు అప్పగించాడు. అదిప్పుడు మావద్ద భద్రంగా ఉంది," అని తెలియజేశాడట. ఏకాయెకీన విమానంలో బెంగళూరుకు చేరుకున్న సైరా, రాజుకి మూడు వేల రూపాయలు బహూకరించిందట. హోటల్ యజమాని కూడా ఆ కుర్రాడికి ఒక పతకాన్ని ఇచ్చారట.

★ చక్కగా ప్రసంగించేవారు, కమ్మగా పాడేవారు, హర్షధ్వానాలు స్వీకరించే క్రీడాకారులు, నొక్కుల జుట్టు గలవారంటే నాకెంతో ఇష్టం... మా చెల్లాయి రాధకు కారు డ్రయివింగ్ తెలుసు; నాకు తెలీదు. నాకు గుర్రపు స్వారీ వచ్చు; మా రాధకు రాదు," అంది నటి అంబిక. ఇటీవల ఈమె తిరువనంతపురం నుంచి మద్రాసుకు బయలుదేరిన విమానంలో ఎం. జి. ఆర్. కూడా పయనించారట. "నేను ముందుగా ఫిలిమ్ ఫీల్డులో ప్రవేశించి ఉంటే, మీ సరసన కూడా నటించి ఉండేదాన్నేమో! ఆ భాగ్యానికి నోచుకోకపోయాను," అని అంబిక అంటే, ఎం. జి. ఆర్. చిరునవ్వుతో మలయాళంలో మాట్లాడారట. ఈమెకు ఓ అభిమాని ఇటీవల 500 పేజీల ఉత్తరం రాశాడట. "సాధారణంగా నేను నటించే చిత్రాల ప్రారంభోత్సవాలకు హాజరవను. ఒక ప్రారంభోత్సవానికి హాజరైన రోజు మలయాళ నటుడు సత్యన్ మరణించాడు. మరో రోజు శోభ చనిపోయింది. అన్నట్లు మరో విషయం – ఒక రోజు నేను షూటింగ్ నుంచి ఇంటికి తిరిగొచ్చేసరికి మా నాన్న విచిత్రంగా ప్రవర్తించసాగారు. నా వంక కొన్ని క్షణాలపాటు అలాగే చూస్తూండిపోయారు. తర్వాత డాక్టర్‌కు ఫోన్ చేశారు. ఎందుకేమిటని అడిగాను. 'ఏమీ లేదమ్మా' అన్నారేగాని, ఆయన అంతర్గతంగా ఏదో బాధ పడిపోతున్నారని నేను గ్రహించకపోలేదు. అప్పుడప్పుడు డాక్టర్ వచ్చి నన్ను చెక్ చేసిపోవడం, మా నాన్న సదా నన్నో కంట కనిపెట్టి ఉండడం భరించలేక ఒకరోజు 'మీరేదో దాస్తున్నారు. చెప్పకపోతే నామీద ఒట్టే' అనేశాను. దాంతో ఆయన అప్పటికి కొన్ని రోజుల క్రితం దుబాయ్ నుంచి వచ్చిన ఓ ఉత్తరాన్ని నాకు చూపించారు. అందులో 'శోభలాగే మీరూ అచిరకాలంలోనే జ్వాజ్వల్యమానంగా ప్రకాశిస్తారు. చివరికి ఆమెలాగే మీ జీవితమూ అంతమొందుతుంది. జ్యోతిష్య శాస్త్రరీత్యా నేని విధంగా రాస్తున్నాను,' అని ఉంది. దాంతో నాకు నవ్వాగింది కాదు," అంది అంబిక.

సినిమా

దైవశాసనం

భమిడిపాటి "దైవశాసనం" నాటకాన్ని తెరకెక్కించాలని దూంతి చిరకాల వాంఛ. ఇప్పుడది ఈయన సమర్పణలో పి. శ్రీనివాసరావు సన్స్ పతాకంలో త్వరితగతిన రూపు దిద్దుకుంటోంది "సుబ్బారావుకి కోపం వచ్చింది" అనంతరం పి. జి బెనర్జీ నిర్మించే చిత్రమిది. "అంతా కొత్తవాళ్ళతోనే తీస్తాం," అన్నారు నిర్వహణ బాధ్యతలు వహించే పి. బాల్జీ. పి. ప్రేమ్‌కుమార్ సహ నిర్మాత. "మార్చి నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు డైరెక్టర్ ధవళ-సత్యం.

భార్గవ విఠల్ కంబైన్స్

"ఏప్రిల్ నుంచి ఒకే షెడ్యూల్లో పూర్తవుతుంది," అన్నారు ఎం. ఎస్. కోటారెడ్డి. ఈయన దర్శకత్వంలో కె. సత్యనారాయణ సమర్పించే పై సంస్థ తొలి చిత్రానికి "కుటుంబం ఒరు కదంబం" అనే విజయవంతమైన తమిళ చిత్రం ఆధారం. ఎస్. గోపాలరెడ్డి నిర్మాత.



'మనసా కవ్వించకే'లో సంగీత, శ్రీధర్

"అమ్మడు అలిగింది"

కె. వాసు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వడ్డే కిశోర్ నిర్మించిన విజయమాధవీ సినీ ఎంటర్‌ప్రైసెస్‌వారి పై హాస్యప్రధాన చిత్రంలో చంద్రమోహన్, సరిత, ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, పద్మనాభం, జానకి, శ్రీలక్ష్మి, పి. జె. శర్మ, రాళ్ళబండి, చలపతిరావు, నర్రా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సత్యానంద్ మాటలు, గోపీ పాటలు రాశారు. జె. వి. రాఘవులు సంగీతం, ఎస్. నవకాంత్ ఛాయ నిర్వహించారు. ★

ఉచితం!



మైసూర్ శ్యాండల్ సబ్బు

1.5 కె.జి పాయింట్ ప్లాస్టిక్ జాడితో




స్టాక్ ఉండేవరకు
ఈ ఇనాము లభించును
ఈ ఇనాము రహితకూడా
పాయింట్ దొరకును.

పాయింట్

డిటర్జెంట్ ఉతికే పౌడర్

కర్నాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్, బెంగళూరు వారి నాణ్యమైన ఉత్పాదన.
మార్కెట్ చేయువారు : మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగళూరు.

MCA-PDP-65 Tel



సీరియల్

(గత సంచిక తరువాయి)

పదిహేను రోజుల తర్వాత నిన్ననే వెంకటరత్నం ఇంటికి వచ్చాడు.

అతనింట్లో ఉన్నా, లేకపోయినా కూడా ప్రతి క్షణం గుండెల్ని అరచేతుల్లో పెట్టుకుని ఉంటున్నట్లుగానే ఉంటోంది.

పిల్లలు, రాజా ముందు గదిలో పడుకున్నారు.

తార, వెంకట్ వంట గదిలో పడుకున్నారు.

సుమారుగా అర్ధరాత్రి దాటి ఉంటుంది. ఇంకా తారా, వెంకట్ నిద్రపోలేదు.

ప్రశాంతంగా ఉన్న ఆ సమయంలో ఉన్నంట్లుండి బయట బూట్ల చప్పుడు విన్పించింది. ఆ చప్పుడు క్రమంగా ఇంటి చుట్టూ విన్పించటం మొదలైంది.

చటుక్కున లేచారు. ముందు గదిలో పడుకున్న రాజా అప్పటికే లేచి, ఏం చేయాలో ఆలోచించి, ఎలా లేపాలా అని తచ్చాడుతున్నాడు. అతని ఆలోచన ప్రకారం వెంటనే వెంకట్‌ను పరుపులో పడుకోబెట్టి చుట్టచుట్టి తాళ్లతో కట్టేసి దుప్పటి కప్పేసారు. అప్పటికే తలుపులు దబదబా బాదేస్తున్నారు. వంటగదిలో నుండి ఒక దిండు తెచ్చి ముందు గదిలో వేసేసి పిల్లల మధ్య రాజాని పడుకోమని, తార వెళ్ళి తలుపులు తీసింది. పావు గంట సేపు ఇల్లంతా వెదికి, ఏవేవో చొప్పదంటు ప్రశ్నలు వేసి—వెళ్ళిపోయారు.

తర్వాత మట్ట విప్పదీసాక వెంకట్ చాలా కష్టపడ్డాడు పాపం — గాలి అందక! ఇంకాసేపు ఆ పోలీసులు అక్కడే ఉంటే అసలు ప్రాణాలు కూడా పోయేవేమో! ఆ కంగారులో, ఆ సమయంలో మరో ఉపాయం తోచక— తప్పక అలాంటిది చేయవలసి వచ్చింది. ఇలా ఎన్నాళ్ళు?

'అసలు గుడ్లవల్లేరులో ఉండటం అంతమంచిది కాదు' అన్పించింది.

సామానులన్నీ మూటలు కట్టేసి తారనూ, పిల్లల్ని రాజా తీసుకెళ్ళి మాజెల్లలో వదిలేసాడు. తిరిగి వచ్చేటపుడు రాజా చిన్నపిల్లాడిలా ఏడ్చేసాడు. తారకు కూడా కళ్ళు చెమ్మగిల్లాయి. "ఎలాగో కష్టపడి చదువుకో రాజా! ఎపుడు ఏ సహాయం కావాల్సి వచ్చినా ఎలాటి సంకోచాలూ పెట్టుకోకుండా మా దగ్గరకు రా, మాకు చేతనయినంత వరకూ తప్పకుండా చేస్తాము." అంది తార.

ఎప్పటికప్పుడు జరుగుతూన్న గొడవలు తెలుస్తూనే ఉన్నా కూడా కాసేపు సత్యవతమ్మ అలవాటు ప్రకారం సాధించింది. ఆ తర్వాత మళ్ళీ మామూలుగా అయిపోయి మనుమరాళ్ళను దగ్గరకు తీసుకుని ముద్దులాడింది.

* * *

ఒక్క వెంకటరత్నమే కాదు; ఇలాటి మరెందరో వెంకట్‌లు ఇంతకంటె కూడా భయంకరమైన పరిస్థితుల్లో చిక్కుకున్నారు.

తారకు కనిపించని ఏ శక్తి సహాయం చేసిందో గానీ — మొత్తంమీద ఆ పసిపిల్లలతో అర్ధరాత్రి పూట అలా మొండితనంగా, ధైర్యంగా బయలుదేరినందుకు — ఎలాటి విపత్కర పరిస్థితులలోనూ చిక్కుకోకుండా, క్షేమంగా ఇల్లు చేరుకోగలిగింది.

కాని, కొన్ని కుటుంబాలు, ఎన్నో ప్రాణాలు అతిదారుణమైన పరిస్థితుల్లో చిక్కుకున్నాయి!

సుబ్బారావు — మరో విప్లవ నాయకుడు! అతనిది కుదరవల్లి గ్రామం! నిజంగా అది ఒక మారుమూల ఉన్న పల్లె అనవచ్చు! అలాటి గ్రామంలో కూడా సుబ్బారావుమీద పోలీసుల నిఘా ఎక్కువయింది! కొంత కాలం అటు తప్పించుకుని, ఇటు తప్పించుకుని ఎలాగో తంటాలుపడ్డాడు. చివరకు మరీ విపరీతమయిన పరిస్థితుల్లో అతను తప్పనిసరిగా ఆ ఊరు వదలాల్సి వచ్చింది. పైగా సుబ్బారావునే కాకుండా, అతనికి ఎవరైనా సహాయం చేస్తున్నట్లు అనుమానం వచ్చినా, వాళ్ళందర్నీ కూడా పీడించుతుండేవారు!

అది సుబ్బారావు అయినా ఒకటే! వెంకట్ అయినా ఒకటే! మరో చలపతిరావయినా, అంతే! మరొకరు... మరొకరు... ఏ విప్లవకారుడయినా అంతే గతి! అతనికిగానీ, అతని కుటుంబానికిగానీ, చివరకు అతని కుక్కకయినాసరే ఎలాటి సహాయమూ చేయకూడదు.

అది — ఆనాటి ప్రభుత్వాజ్ఞ! ఆవాడయినా, ఈవాడయినా, ఏవాడయినా సరే — ఎదుటి మనిషి చేస్తూన్న పనిని 'చేయకూడదు' అని ఆజ్ఞాపించే అధికారం ఎవరికీ లేదు! ఆ పని చూసేవాళ్ళకు తప్పుగా ఉండవచ్చు! కానీ, అది చేసేవాడికి చాలా గొప్ప పనిక్రిందే లెక్క! అలాగే ఈ చూసేవాడు చేసే ఏదో పని మరో చూసేవాడికి తప్పుగా ఉండవచ్చు! కాబట్టి ఈ ప్రపంచంలో ఒకదానికన్నా మరొకదానికి ఆకర్షణ ఎక్కువగా ఉన్నట్లే — ఒకరు చేసేపని, మరొకరికి తప్పుగా కన్పించనూవచ్చు! వచ్చుకపోనూవచ్చు! అంత మాత్రంచేత ఆ పనినో, ఆ పని చేసేవాడినో — నిషేధించేటంతటి గొప్ప అధికారం — తోటి మానవులయిన ఏ ఒక్కడికీ ఉండదు! చేతనయితే ఆ పనివల్ల ఉన్న నష్టాలు వివరించు! అదికాకుండా ఏంచేస్తే మంచి ఫలితాలనిస్తుందో ఆ పనిని చెప్పు! అతనికి చేతకాకపోతే నేర్పించు! మనిషిలో మానవత్వాన్ని మేలుకొల్పటానికీ, ప్రేమను పెంచటానికీ, మనిషి మనిషిగా బ్రతకటానికీ సహాయపడాలి! అంతేగానీ మనిషినే సజీవ సమాధి చేయటానికి ప్రయత్నించటం నిజంగా

జరిగిన కథ—13 రాఘవయ్య, నాగరత్నం దంపతులకు తార, సరళ—రామారావ్, రామ్మోహన్, చంద్రం సంతానం. కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులలో ఒకడుగా పేరు తెచ్చుకుంటాడు వెంకటరత్నం. శ్రీనివాసరావ్‌తో కలసి ప్రసాద్ పెళ్ళికి వెళ్ళిన వెంకటరత్నం మదిలో 'అమకోని సంఘటన' ద్వారా ముద్రవేసుకొంటుంది తార. ఎవరెన్ని విధాల నచ్చజెప్పినా వినక వెంకటరత్నాన్నే పెళ్ళి చేసుకొంటుంది తార. భర్తపైన ఉండే గౌరవంకొద్దీ అతను పంపే ఉత్తరాలతోపాటు పార్టీ పుస్తకాలు కూడా చదువుతూ ఆనాటి రాజకీయాలను అవగతం చేసుకొంటుంది తార. బెజవాడలో జరగబోతున్న మీటింగులకి వెళ్దాం రమ్మని తారకు ఉత్తరం ద్వారా తెల్పుతాడు వెంకటరత్నం. తండ్రి వెళ్ళొద్దని వారించినా వినక ఎన్నో బాధలకోర్చి అతన్ని కలుసుకొంది తార. రాఘవయ్య నిరాదరణతో వెంకట్ వెంట వచ్చిన తార అత్తగారింటి పరిస్థితుల్ని అవగాహన చేసుకుంటుంది. అల్లుడి ద్వారా తార గర్భవతి అని తెలుసుకొన్న రాఘవయ్యగారు పరమానందభరితులై, రెండు మూడు రోజుల్లో వచ్చి చూస్తానని చెబుతారు. పురిటికి పుట్టింటికి వెళ్తుంది తార. కూతురి పేరు 'స్వప్న' అని పెట్టుకొంటాడు వెంకట్. చదువు కోసం గుడివాడ వెళ్లిన కళ్యాణి పార్టీలో పనిచేసే సీతారామయ్యని ప్రేమించి అతన్నే పెళ్లి చేసుకొంటానని ఖచ్చితంగా ఇంట్లో చెప్తుంది. సత్యవతమ్మ గొడవచేస్తుంది. ఎలాగైతేనేం సత్యవతమ్మను ఒప్పించి కళ్యాణిని సీతారామయ్య కిచ్చి వివాహం చేస్తారు. గుడ్లవల్లేరు ఫిర్కాకు పార్టీ కార్యదర్శిగా వెంకట్‌ను నియమించడంతో తన కుటుంబంతో అక్కడ కాపురం పెడ్తాడు. తారకు ఈసారి మళ్లీ ఆడపిల్లే పుడుతుంది. ఆ పాప పేరు 'రేణుక' అని పెట్టుకొంటుంది. తను పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకొనడంతో ఏం గొడవ చేస్తుందో అనుకొన్న వెంకటరత్నం తార మనసులోని మాట తెలుసుకొని అభినందించకుండా వుండలేకపోతాడు. ప్రకాశం మంత్రివర్గం ఏర్పాటయిన తరువాత కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. తత్ఫలితంగా వెంకట్‌ను పట్టుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తుంటుంది పోలీసుశాఖ. అతనిప్పుడు పూర్తి గా వేషం మార్చేసి తప్పించుకు తిరుగుతుంటాడు.

క్షమించరాని నేరం! ఆ నేరం చేస్తూన్న ప్రభుత్వానికి ఎవరు ఏ శిక్ష వేయగలరు? అంతేకాదు — 'బాధ్యతలు నెరవేర్చినవారికే హక్కులూ ఉంటాయి!' అని అనాదినుండీ పాడుతూన్న పాటే!

ప్రతి మనిషీ హాయిగా బ్రతకటానికి అనువయిన పరిస్థితులను కల్పించే బాధ్యత ప్రభుత్వానిది కాదా! అది చేయగలిగిందా? 'ప్రతి పౌరుడూ ప్రభుత్వానికి సాయపడాలి! ఇది ప్రజారాజ్యం!' అని గొంతుకలు చించుకుని ఉపదేశాలు చేస్తుందే ప్రభుత్వం! మరి — దీనిని ఎందుకు నిషేధించటం? ఇది పౌరులు చేస్తున్న సహాయం కాదా? ఇది మాత్రం ప్రభుత్వం నిర్వహించాల్సిన కర్తవ్యం కాదా?

అవును! దాని కర్తవ్యం! దాని బాధ్యత! చేయాల్సిన కనీస ధర్మం దానికుంది!

కాని, ప్రభుత్వం చేయదు! చేయనివ్వదు!

దానిక్కారణం —

ప్రభుత్వం అంటే ఏ కుర్చీనో, టేబిలో కాదుగా! కొందరు వ్యక్తుల సమూహం!

వారూ మనుషులే!

సామాన్య మానవులకుండే అన్ని బలహీనతలూ వారికీ ఉంటాయి!

సిరిసంపదలు ఎంతగా కళ్ళను మూసేస్తాయో, అధికార దాహం కూడా అంతే!

అది తీరదు!

తృప్తి పడరు!

దాన్ని నిల్పుకోవడానికి చేసే ప్రయత్నమే— ఈ నిరంకుశత్వ పరిపాలన!!

తారతమ్యాలనేవేవీ లేకుండా మనుషులందరూ హాయిగా బ్రతికేస్తుంటే ఈ అధికారాలూ, ఈ పదవులూ ఉండవేమో అని భయం!

వ్యక్తి అయినా అంతే!

ప్రభుత్వం అయినా అంతే!

బాధ్యతను విస్మరించినపుడు శాసించే అధికారం ప్రభుత్వానికయినా ఎక్కడ నుంచి వస్తుంది? కాని, 'ఆ అధికారం ఉన్నది' అని ప్రవర్తించే కొందరు మహానుభావుల వల్లనూ, కొన్ని సంస్థల వల్లనూ ఎన్ని అనర్థాలయినా జరుగుతుంటాయి!

ఉన్న సామాన్లలో ఎంతో అవసరమనుకున్నవీ, కొన్ని బట్టలూ మూటలు కట్టుకుని భార్యనూ, పదేళ్ళ కూతుర్నీ, ఎనిమిదేళ్ళ ఆరేళ్ళ కొడుకులనూ, మరో మూడేళ్ళ చిన్న కూతుర్నీ తీసుకుని ఊరు వదిలేందుకు సిద్ధమయ్యాడు, సుబ్బారావు! అతనికి ఎవరూ సహాయం చేయకూడదు! చేయరు! మనసులో ఎంతయినా సానుభూతి ఉండవచ్చు! కానీ చేతలలో చూపించలేరు! ఏం చేస్తే ఎక్కడ నుండి ఎవరు వచ్చి మన పీకలు పట్టుకుంటారోనని ఊరి ప్రజలకు భయం!

అంతేకదా, మరి! లేనిపోని విషయాల్లో కలుగ జేసుకుని అనవసరమయిన చిక్కులు నెత్తిన చుట్టుకోవటానికి ఎవరుమాత్రం ముందు కొస్తారు? సముద్రం నిండా పొంగిపొరలే నీరు ఉన్నా ఏ ఒక్కడి దాహాన్నీ తీర్చలేదు! అలాంటిదే- ఆ ఊరి ప్రజల సానుభూతి కూడా!



ఊరుదాటి బయటకు వస్తున్నారు! ఈ లోపునే పోలీసుల హడావుడి ముంచుకొచ్చింది. పోలీసుల వాసన కనిపెట్టగానే సుబ్బారావు మొత్తం బాధ్యతవంతా భార్య మీద పెట్టి, అక్కడే ఉండమని చెప్పి పారిపోయాడు.

పిల్లల్నీ, సామానునీ పెట్టుకుని చెట్టు క్రింద కూర్చున్నాది, అతని భార్య– స్వరాజ్యం!

పోలీసులొచ్చారు! 'ఎవరు' అన్నారు! ఇలాటి పనికిమాలిన ప్రశ్నలు మరికొన్ని అడిగి– ధాం ధూమ్మని కేకలువేసి– బూట్లు టకటకలాడించి అవతలకు వెళ్ళిపోయారు.

సాయంత్రమయింది! సుబ్బారావు జాడలేదు! ఆ పిల్లల్ని తీసుకుని ఎక్కడికెళ్ళాలో స్వరాజ్యానికర్థం కావటంలేదు! ఒక వైపున చీకటి పడబోతున్నాది! మరో వైపున ఆకలితో ఉన్న పిల్లలు!

తల్లి మనసు నలిగిపోతున్నాది!

వేరే దారి లేక ఆ చెట్టుక్రిందే నాలుగు రాళ్ళు పెట్టి, కాసిని పుల్లలు ఏరి అన్నం వండింది. ఊరగాయ పచ్చడి, నెయ్యి వేసి పిల్లల కడుపులు నింపగలిగింది.

"ఇంటికి వెళ్దామమ్మా," అని మారాం చేస్తూన్న, వివరం తెలియని పిల్లల్ని ఎలాగో సముదాయించుతోంది.

కాని – ఎంతసేపు ?

తలెత్తి బాగా చూస్తే ఊరూ కన్పిస్తోంది! జాలిగా చూసే మనుషులూ కన్పిస్తున్నారు! కాపలా కాస్తూన్న పోలీసులూ కన్పిస్తున్నారు!

'వెనక్కు తిరిగి ఇంటికి వెళ్దామా' అంటే సుబ్బారావు వస్తాడేమో! వచ్చి, కన్పించకపోతే అతనెక్కడ, ఎట్లా వెదుకుతాడో– పైగా ఒకపక్క యమభటుల్లాగా ఉన్న పోలీసులు!

మొదట – పోలీసులు – సుబ్బారావు కుటుంబంతోసహా ఎక్కడికో వెళ్ళిపోయాడనే అనుకున్నారు. కాని, స్వరాజ్యం ఎంత చీకటి అవుతున్నా ఆ చెట్టుక్రిందే ఉండటంతో – వాళ్ళకు 'ఇది తప్పకుండా సుబ్బారావు సంసారమే!' అని అనుకుని అక్కడే గుంటనక్కల్లాగా కూర్చున్నారు.

పిల్లలకు కళ్ళు మూతలు పడుతున్నాయి! గుడ్డిలో మెల్ల! అంతటి క్లిష్టపరిస్థితుల్లో కూడా కలసివచ్చిన అదృష్టం ఏమిటయ్యా అంటే–

తా ర

ఆకాశంలో అష్ట కళలతోనూ వెలిగిపోతూన్న చంద్రుడు!

ఇంక ఏంచేయలేక ఆ చెట్టుక్రిందే రెండు మూడు దుప్పట్లు ఒకదానిమీద మరొకటి పరచి పిల్లలను వరుసగా పడుకోబెట్టింది.

'ఏం జరిగితే అదే జరుగుతుంది! అయినా, ఇంతకన్నా జరగబోయేది ఇంకేముంటుంది!' అనే మొండి ధైర్యంతో తెల్లవార్లూ ఆ చెట్టుక్రింద అలాగే కూర్చుంది.

ప్రకృతి మాత ఒళ్ళు విరుచుకుని మరీ నిద్ర లేచింది! ఎర్రటి చీరె కట్టుకుని తొంగి చూస్తున్నాది! ప్రభాత కిరణాల జడివానలో తడిసిన ప్రపంచం ఉలిక్కిపడి నిద్రలేచి కళ్ళు తెరచింది!

అప్పటివరకూ ఒక రాతిబొమ్మలాగా బిగదీసుకుపోయి కూర్చుని ఉన్న స్వరాజ్యానికి 'తెల్లవారింది' అని తెలుస్తూంటే దిగులు ముంచుకొస్తున్నాది. 'ఇపుడీ పిల్లలకు పాలెక్కడ తేను? ఈ పిల్లల్ని ఎంతసేపని సముదాయించను?'

ఎదురుగా ఇంకా లాఠీకర్ర పట్టుకుని ఎర్రటోపీవాడు చూస్తూనే ఉన్నాడు. చెట్టుక్రింద నించుని బీడీ కాలుస్తున్న వాడి కళ్ళల్లో 'అనలీవిడ ఆడమనిషేనా?' అన్న భావం చదివిన స్వరాజ్యం పేలవంగా నవ్వుకుంది.

మళ్ళీ గబగబా వంట చేసి పిల్లలకు భోజనమే పెట్టేసింది.

ఏదైనా ఒంటరిగా ఉంటే, దానికి విలువ ఉండదు! కష్టాలు కూడా అంతే కాబోలు!

ఉన్నట్లుండి ఆకాశం అంతా మేఘావృతమైంది! అది చూసి స్వరాజ్యం చాలా భయపడింది! వర్షం వస్తుంది కాబోలు! ఈ పిల్లలతో ఎట్లా! ఛా! ఇదీ ఒక బ్రతుకేనా! ప్రతి క్షణం ఛస్తూ బ్రతికే ఈ బ్రతుకెందుకు! ఇదుగో – ఈ పిల్లలే గనుక లేకుండా ఉన్నట్లయితే ఈపాటికి ఏదో ఒక తెగింపుకు లేదా ఏదో ఒక నిర్ణయానికి వచ్చేసేది!

పదకొండు గంటలయి ఉంటుందేమో! ఆ సమయం నుండీ నెమ్మది నెమ్మదిగా ఏటిలోని నీరు పెరగటం గమనించింది స్వరాజ్యం! 'బాప్‌రే! అంటే పైన ఎక్కడో వర్షం పడుతూన్నట్లుంది! దాంతో బుడమేరు పొంగుతూ ఉండి ఉండాలి! అందుకే ఇలా ఏటిలోని నీరు పెరుగుతూ ఉంది!'

అలా అనుకుంటూన్న స్వరాజ్యం చూస్తుండగానే సాయంత్రానికి నేలంతా ముంచేసింది. అప్పటివరకూ తెచ్చిపెట్టుకున్న ధైర్యంతో ఎలాగో నిబ్బరంగా ఉన్న స్వరాజ్యం ఒక్కసారిగా బేల అయిపోయింది! అయినా కూడా ఎలాగో లేని ఓపికని బలవంతంగా తెచ్చుకుని ఇంకాస్త దూరంలో ఉన్న గుట్టమీదకు సామానుల్నీ, పిల్లల్నీ చేరవేసింది!

సమయం గడిచేకొందీ నీటిమట్టం కూడ పెరుగుతూనే ఉంది! 'తెల్లవారేసరికి ఈ గుట్టంతా మునిగిపోవచ్చు! 'అంతా కట్టకట్టుకుని గంగలో దూకండి' అని నాయనమ్మ తిట్టేమాదిరిగా అందరం ఒకేసారి పోవచ్చు! దిగులు లేదు! ఇంకొకళ్ళేమయిపోయారో అనే బెంగలేదు! చింత లేని చావు!' అనుకుంటోంది స్వరాజ్యం.

ఊరు పల్లం! అందుమూలంగా చాలామంది– చాలామందేమిటి, దాదాపు అందరూ బళ్ళు కట్టుకుని ప్రక్క ఊళ్ళకు వెళ్ళిపోతున్నారు. తమ ముందునించే వెళుతూన్న ఆ బళ్ళను అట్లా చూస్తూ ఎక్కువ సేపు ఓర్పుగా ఉండలేకపోయింది స్వరాజ్యం.

ఎంతైనా తల్లి మనసు! ఎంతోమందిని బ్రతిమలాడింది! తమనుకూడా కాస్త ఊరవతలకు చేరవేయమని ఎంతగానో ప్రాధేయపడింది!

ఊహూఁ – ఒక్కళ్ళుకూడా ఆమె మొరను ఆలకించలేదు!


'కనీసం పిల్లల్ని అయినాసరే అవతలకు చేర్చి పుణ్యం కట్టుకోమంది!'


'అమ్మయ్యో! అది పుణ్యమా! కాదు, కాదు! మా పాలిట మహాశాపం అవుతుంది!' అన్నట్లుగా చూసారే తప్ప సహాయం చేయటానికి ఎవ్వరూ ముందుకు రాలేకపోయారు.


ఊరంతా ఖాళీ అయిపోయినట్లుగా ఉంది! బళ్ళు ఇందాకటంత ముమ్మరంగా రావటం లేదిపుడు! అక్కడక్కడా ఒకటే అరా కేకలూ, అదిలింపులూ, ఎడ్ల గంటల చప్పుడూ, చక్రాల రాపిడి శబ్దాలూ - ఉండి ఉండి వినిపిస్తున్నాయి!

నీటి హోరూ, గాలి వేగమూ మాత్రం ఎంతటి ధైర్యవంతుల్నీ కూడా పిరికివాళ్ళుగా మార్చేసేట్లుగా ఉన్నాయి!









చీకట్లు అలుముకుంటున్నాయి. పైగా ఆకాశంలో మేఘాలు కూడి ఉండటం వల్ల మరీ తొందరగా చీకటయిపోతూంది ! స్వరాజ్యానికి ఇహ సుబ్బారావు వస్తాడనే ఆశ సన్నగిల్లిపోతూంది. అసలు ఇక్కడ్నుంచీ 'ప్రాణాలతో బయటపడగలం' అనే నమ్మకమే ఆమెలో లేదు.

'అందుకే ఏది ఎట్లాగయినా జరగనీ' అన్నట్లు మొండితనంగా కూర్చుని ఉన్నది. పిల్లలకు మొదట్లో పెరుగుతూన్న నీటిని చూస్తూ, నీళ్ళ మధ్యలో దిబ్బమీద కూర్చోవటం గమ్మత్తుగా, ఆటగా ఉన్నది. కానీ చూసి చూసి విసుగేస్తోంది ! చీకటి పడేకొద్దీ భయం కూడా వేస్తోంది.

''అమ్మా! చీకటయిపోతూందమ్మా! భయంగా ఉంది. ఇంటికెళ్ళిపోదాం'' అని చిన్నది అంటూంటే పెద్దకూతురు పెద్ద ఆరిందాలాగా దాన్ని సముదాయిస్తోంది. ''ఇప్పుడు మనింట్లోకి నీళ్ళు వచ్చేసాయి. అందుకని ఇక్కడే కూర్చోవాలి! ఇంకొంచెం సేపట్లో నాన్న వచ్చి మనల్ని తీసుకెళ్తారు. అమ్మ మన దగ్గరే ఉందిగా ! భయమెందుకు !''

అంత బాధలోనూ స్వరాజ్యానికి నవ్వు వచ్చింది. ఆ పిల్లల మనసుల్లో అమ్మా, నాన్నలపై ఎంత నమ్మకమున్నాది !

అవును !

మిన్ను విరిగి మీద పడుతున్నా తల్లి పిల్లలను కాపాడుకోవటానికే ప్రయత్నిస్తుంది. మరి, 'అమ్మ దగ్గరుండగా మనకు భయం దేనికి!' అని వాళ్ళకున్న నిశ్చింతను తను కాపాడగలదా ! తనపై వాళ్ళు ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాళ్ళను ఏ విధంగా రక్షించ గలుగుతుంది !

'నట్టేట్లో ముంచి పోవటమంటే' ఇదేనేమో! అలా వెళ్ళిపోయిన ఆయన మళ్ళీ వచ్చి ఈ పిల్లలను సురక్షిత ప్రదేశానికి చేరవేస్తారా ! వీళ్ళకు అసలు భవిష్యత్తు అనేది ఉందా ! వీళ్ళను గురించి కన్న కలలు ఎన్ని ! వాళ్ళను ఎంతో బాగా చదివించాలనీ, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలనీ, కేవలం మంచి పౌరులుగానే కాకుండా తండ్రిలాగే ప్రయోజనకరమైన పనులు చేస్తూ పదిమందిలో గుర్తింపు తెచ్చుకుంటూ, పరువు ప్రతిష్ఠలను పెంచుకునే సమర్థులుగా చేయాలనీ — ఓహ్ ! అవన్నీ ఏమౌతాయి ! కేవలం ఈ ఏటి నీటిలో కలసిపోవటమేనా ! అసలు — వీళ్ళు రేపటి సూర్యోదయమైనా చూడగలరా !'

పరిపరి విధాలుగా ఆలోచిస్తూన్న స్వరాజ్యం తమవైపుగా ఎవరో రావటం గమనించి ఉలిక్కి పడింది. చీకటిని చీల్చుకుంటూ పరీక్షగా చూసింది.

తాటిచెట్టు దొన్నెలు రెండు చెట్లమధ్యన నీళ్ళపై తేలుతూ వస్తున్నాయి !

అవును !

సందేహం లేదు !

అవి తమవైపే వస్తున్నాయి ! తమను రక్షించేందుకే వస్తున్నాయి ! తన పిల్లలను, తన ఆశాజ్యోతులను కాపాడటానికే వస్తున్నాయి !

ఎంతో ఆనందపడిపోయింది — స్వరాజ్యం !

ఎంత విచిత్రమయినదో — మానవ స్వభావం !

ఒక క్షణంలో ఉన్న ఆలోచనకూ, మరు క్షణంలో ఉండే ఆలోచనకూ సంబంధం లేకుండా ఆలోచించగల నేర్పు ఒక్క మానవజాతికే ఉన్నదేమో!

క్రితం క్షణం వరకూ 'ఛస్తే చచ్చాములే' అనే ఉదాసీనతతో ఉన్న స్వరాజ్యం — మరుక్షణంలో ఎంత సంబరపడిపోతున్నాది ! క్షణంలో బ్రతుకుమీది ఆశని కొండంతగా పెంచేసుకుని — ఇంకాస్త కుతూహలంగా చూస్తున్నాది.

అవి చాలా దగ్గరకు వచ్చేసాయి.

''రాజూ'' మెల్లగా వినిపించిన ఆ పిలుపు స్వరాజ్యంలో వేయి జ్యోతులను వెలిగించింది.

''పిల్లలను లోపలకు ఎక్కించు.''

రెండు నిమిషాల్లో పిల్లలను ఒకదానిలోనూ, సామానులు ఒకదానిలోనూ చేర్చారు.

''నువ్విక్కడే ఉండు ! అందరూ ఒక్కసారే కనిపించకుండాపోతే ఆ పోలీసులకు అనుమానం వస్తుంది. మళ్ళీ ఒక అరగంటలో నేను వచ్చేస్తాను. ఈ లోపున గనుక పోలీసువాడు వస్తే పిల్లలు నీళ్ళల్లోపడి కొట్టుకుపోయారని చెప్పేసెయ్యి.''

చూస్తుండగానే వాళ్ళు దూరంగా వెళ్ళి పోయారు.

చీకటి భయంకరంగా ముట్టు ముదుతోంది ! ఎటు చూసినా నీళ్ళే ! ఎటు చూసినా చీకటే ! అసలు అంత ఏకాంత ప్రదేశంలో, భయంకర వాతావరణంలో, దాదాపు నిర్మానుష్యమైన ఆ ప్రాంతంలో ఒక్కదాన్నే ఉన్నాను అనే భావమే లేదు స్వరాజ్యానికి! ఏ విధమయిన భయమూ, బెరుకూ లేకుండా నిశ్చలంగా కూర్చుని ఉన్నాది! ఇంతకు ముందు పిల్లల కోసమయినా భయపడేది ! ఇపుడు వాళ్ళు కూడా లేరుగా ! ఇంకా నిశ్చింత !

దూరంగా మిణుకుమంటూ ఒక సన్నని వెలుగు మెరుస్తోంది. ఆ వెలుతురుని కుతూహలంగా చూసింది స్వరాజ్యం ! అది క్రమంగా దగ్గరవుతూండటం కూడా గమనించింది. అంతే కాకుండా ఆ వెలుతురు అటూ ఇటూ ఆడటం గమనించి, అది టార్చిలైటు వెలుతురుగా అనుకుంది. మరికొద్ది సేపట్లో నీళ్ళల్లో నడుస్తూన్న శబ్దం స్పష్టంగా వినిపిస్తున్నాది.

దగ్గరగా వచ్చిన వాళ్ళను చూసి స్వరాజ్యం తెల్లబోయింది.

వాళ్ళు — నలుగురు !

ఆ నలుగురూ — పోలీసులు !

అవును !

పోలీసులే — !

'ఓరినీ ! వెధవల్లారా ! ఏరు పొంగి, ఊరు మునిగి, ప్రాణాలు పోతున్నా కూడా మమ్మల్ని పట్టుకోకపోతే మీకు నిద్రలు పట్టవన్నమాట ! ఆఁ -- ఎంత సిన్సియర్‌గా కాపలా కాస్తున్నారా ! ఆయన చెప్పింది నిజంగనే నిజం అయింది.'

''ఏమే ! నీ పిల్లలు ఏరి ?''

మాట్లాడలేదు స్వరాజ్యం.

''నిన్నే ! అడుగుతూంటే వినిపించటంలేదూ ?''

ఈసారి ఇంకాస్త తీవ్రంగా అడిగాడు.

అప్పటికీ స్వరాజ్యం మాట్లాడలేదు.

''నీ కెంత పొగరే ! అడుగుతుంటే జవాబు చెప్పవ్ !'' కర్ర ఎత్తాడు ఒకడు.

స్వరాజ్యానికి కోపంతో ఒళ్ళంతా సెగలుకక్కుతున్నాది! కేవలం మాటలతో వాళ్ళను ఎదుర్కోవటం కాకుండా—వాళ్ళను 'ఏదైనా చేయాలి' అనిపిస్తోంది! కాని, 'ఏం చేయాలి' అని ఆలోచిస్తోంది !

వాళ్ళు నడుం వరకూ నీళ్ళల్లో ఉన్నారు ! 'ఎటు చూసినా నీళ్ళే ! చిమ్మ చీకటి! ఒంటరివాన్ని! ఏం చేయగలను !' అనే నిరాశలో మునిగిపోయింది మళ్ళీ !

అంతలోనే చటుక్కున మెరుపులాగా ఒక ఆలోచన వచ్చింది. ఏం మాట్లాడకుండా ఆ దిబ్బ

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరించబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకి ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

— సం॥

మించి క్రిందికి దిగింది. బాగా నడుంపైదాకా నీళ్ళల్లో మునిగిపోయింది.

"ఎక్కడికే?"

వాడు మర్యాద లేకుండా ఒక బజారు మనిషితో మాట్లాడినట్లు మాట్లాడుతూంటే స్వరాజ్యానికి అంత నిలువులోతు నీళ్ళల్లోకూడా ఒళ్ళు మండిపోతోంది.

జవాబు చెప్పకుండా ముందరకు నడిచింది.

స్వరాజ్యం వెనకాలే వాళ్ళూ వచ్చారు!

స్వరాజ్యం అట్లా ఉలుకూ పలుకూ లేకుండా ఊరి వైపుకు నడవటం వాళ్ళకు ఓ క్రొత్త అర్థాన్నిచ్చింది. దానితో వాళ్ళు కల్లు త్రాగిన కోతుల్లా చాలా అసభ్యంగా మాట్లాడటం మొదలు పెట్టారు. ఎంతో ఓర్పుగా అవన్నీ వింటూనే నడుస్తోంది స్వరాజ్యం!

స్వరాజ్యానికీ, వాళ్ళకూ మధ్యన నిడెనిమిది అడుగుల దూరం మాత్రమే ఉన్నాది. ఒకసారి వెనక్కు తిరిగి చూచింది. చటుక్కున ఎడమవైపున ఉన్న ఒక పెంకుటింట్లోకి నడిచింది.

వాళ్ళ అనుమానం నిజమైంది.

"అది మనకోసమే వచ్చింది."

బీడీలు తీసి వెలిగించి, గట్టిగా దమ్ము లాగారు.

నీళ్ళల్లో తడిసిన శరీరం! బీడీ ఇచ్చే వెచ్చదనం! ఎటు చూసినా చీకటి! నర సంచారం లేని ప్రదేశం! ఇంట్లోవాళ్లకోసమే కాచుకుని ఉన్న ఆడది!

ఓహ్!

మొదట 'ఎవరు వెళ్ళాలి' అనుకున్నారు. 'నేనంటే నేను' అని పోటీపడ్డారు! చివరకు నలుగురూ కలిసే లోపలకు వెళ్ళాలి అనుకున్నారు.

ప్రపంచాన్నే జయించినంత ఆనందంగా లోపలకు వెళ్ళారు.

ఇంట్లో కూడా నీళ్లే! మోకాలి పైగా ఉన్న నీళ్ళల్లో ఇంట్లో వదిలేసిన సామానంతా తేలుతున్నాది. వాళ్ళకు ఏవేవో తగుల్తున్నాయి! టార్చి లైటు వెల్తురులో అటూ ఇటూ చూస్తూ 'ఆడ శరీరం' కోసం వెదుకుతున్నారు.

అప్పటికే వెనుకనించి బయటకు వెళ్ళిపోయిన స్వరాజ్యం వెనుక తలుపులు బయట గొళ్ళెం పెట్టేసింది. చుట్టూ ఉన్న తలుపులన్నీ బయట బిగించుతూ ముందర వైపుకు వచ్చి నించుంది.

వాళ్ళు బీడీలు వెలిగించి లోపలకు వెళ్ళాక రెండు మూడు నిమిషాలు ఇంటి ప్రక్కనే నిలబడి ఆ తర్వాత మెల్లగా శబ్దం కాకుండా వచ్చి, తలుపుల్ని దగ్గరగా లాగి, చటుక్కున గొళ్ళెం పెట్టేసింది.

వాళ్ళు లోపల నీళ్ళల్లో వెతుకుతూ, కాళ్ళకు అడ్డం వచ్చిన వాటిని అసహనంతో తున్నుతూ, కన్పించని ఆడదాన్ని బండ బూతులు తిడుతూండటంతో కనీసం చప్పుడయినా విన్పించలేదు వాళ్ళకు!

స్వరాజ్యం మళ్ళీ గబగబా వెనక్కు తిరిగి దిబ్బ దగ్గరకు వస్తున్నాది. ఎంత వేగంగా వద్దామన్నా ఆ నీళ్ళల్లో ఈదుతూ నడిచేసరికి ఆలస్యమే అయింది.

ఒక విధమైన ఉద్రేకంతో, ఆవేశంతో, నీళ్ళల్లో, చీకట్లో, సుబ్బారావు వచ్చేస్తాడనే

సమాధానం!

పదిమంది పిల్లలున్న
ఓ తండ్రి ఇంటికి —
పొరపాటున వెళ్ళి ...
'మీరు కుటుంబ నియంత్రణ
ఎందుకు పాటించలేదు? ... '
అని...జాలిచూపుతూ అడిగాను! ...
"పంచదార, పామాయిలు
కాల్‌గేసు, కిరసనాయిలు
వగైరా ... వగైరాల
లైనుల్లో ... నిలబడ్డానికి
ఈ 'మందే' చాలడం లేదు"
అని ఆయన కోపంగా ...
సమాధానం ఇస్తే,
ఆ ప్రశ్న— అడిగినందుకు
నన్ను నేనే తిట్టుకుంటూ
తల చేత్తో పట్టుకుని ...
బయటపడ్డాను ఆ యింట్లోనించి

- కోరిమిల్లి సూర్యశంకర్

ఆత్రుతతో, తడిసిపోయిన చీర అడ్డం పడి నడవలేక రెండు మూడుసార్లు తూలి పడబోయి అంతలోనే నిలదొక్కుకుంటూ నడిచి రావటమూ, రెండు రోజులుగా తిండిలేకపోవటమూ, రాత్రంతా నిద్రలేకపోవటమూ — అన్నీ కలిసి స్వరాజ్యం చాలా అలసిపోయేట్లు చేసాయి! ఆయాసంతో ఎగసెగసి పడే గుండెలతో — ఆ దిబ్బమీదికి ఒరిగిపోయింది.

కళ్ళు మూసుకుని అట్లా కొంచెంసేపు ముడుచుకుని పడుకుంటేగానీ స్వరాజ్యం మళ్ళీ మామూలు మనిషి అవ్వలేకపోయింది.

ఆ తర్వాత సుబ్బారావు వచ్చాక 'పోలీసులు వచ్చారా?' అని అడిగినపుడు కూడా అతని ప్రక్కన కూర్చుంటూ చిన్నగా నవ్విందే తప్ప సమాధానం చెప్పలేదు.

మరో నాలుగు రోజుల తర్వాత దినపత్రికలో 'కుదరవల్లిని, దాని చుట్టుప్రక్కల గ్రామాలను ముంచేసిన ఏరు తగ్గుముఖం పట్టిందని వ్రాస్తూ, కుదరవల్లి గ్రామంలోని ఒక ఇంట్లో నీళ్ళల్లో మునిగి, బాగా ఉబ్బిపోయి, బిగదీసుకుని పడి ఉన్న నలుగురు పోలీసుల ఆచూకీ తెలిసిందని' ప్రచురించిన వార్త చదివి తనలో తనే కసిగా నవ్వుకున్నది స్వరాజ్యం!

ఆ సంగతి అలాగే ఆమె గుండెల్లో భద్రంగా సమాధి అయిపోయింది.

ఇలాటి సంఘటనలూ, భయంకర అనుభవాలూ, ఊహించటానికికూడా వీలుకాని నిజాలూ— ఒక్క సుబ్బారావుకో, వెంకట్‌కో మాత్రమే అనుభవం కాదు! ప్రతి విప్లవనాయకుడూ, అతని కుటుంబమూ ఏదో ఒక రీతిలో అనుభవిస్తున్న విషయాలే! అవి కూడా రామరామా అలవాటయి పోయాయి!

(ఇంకా వుంది)

క్రొత్త ప్రెస్టీజ్




100% భద్రత

గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన క్రొత్త ప్రెస్టీజ్ అత్యంత భద్రమైన ప్రెషర్ కుక్కర్

ఆహార పదార్థములచే వెయిట్ వాల్వ్ మూయబడినచో ప్రెషర్ కుక్కర్‌లో హెచ్చు ఒత్తిడి కలుగును. మామూలు కుక్కర్లలో అలాంటప్పుడు ప్రేలిపోకుండా నివారించగల శక్తి ఒకేఒక సేఫ్టీ ప్లగ్ మీద మాత్రమే ఆధారపడియుండును. కానీ ఆ సేఫ్టీ ప్లగ్ నకిలీదైతే-అప్పుడేమౌతుంది? సేఫ్టీ ప్లగ్ నకిలీదో, అసలైనదో మీరు గుర్తించలేరు. అందువలనే ప్రెస్టీజ్ వారు పూర్తి భద్రత కలిగిన ప్రెషర్ కుక్కర్‌ను రూపొందించినారు. సేఫ్టీ ప్లగ్ నకిలీదైనాకూడా ఫరవాలేదు.


క్రొత్త ప్రెస్టీజ్ పూర్తి భద్రత కొరకు రూపొందించ బడింది.

వంటగదిలో ప్రమాదాల నివారణకు సేఫ్టీ ప్లగ్ పై మాత్రమే ఆధారపడవలసిన అవసరములేని ఏకైక ప్రెషర్ కుక్కర్ "క్రొత్త ప్రెస్టీజ్". అందువలన నకిలీ విడిభాగాల విషయమై మీరు చింతించాల్సిన అవసరమేలేదు. మౌలికంగానే "కొత్త ప్రెస్టీజ్" పూర్తి భద్రతతో తయారుచేయబడినది. ఎలాంటి పరిస్థితిలోనైనా అత్యంత భద్రత కలిగిన దానిగా అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ దానిని తీర్చి దిద్దుతుంది.




అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఎలా పనిచేస్తుంది.

ఏ హెచ్చు ఒత్తిడి మిగతా కుక్కర్లను ప్రమాదకరమైనవిగా మారుస్తుందో, అదే ఒత్తిడి క్రొత్త ప్రెస్టీజ్‌లో రూపొందించబడిన సేఫ్టీ సాధనాన్ని పనిచేయిస్తుంది. ప్రెషర్ కుక్కర్ మూతలో అమర్చబడిన 'గేస్కెట్ రిలీజ్ సిస్టమ్' రబ్బర్ గేస్కెట్‌ను సాగేలాచేసి, అధికమైన ఒత్తిడిని వదిలివేస్తుంది. కుక్కర్ బ్రద్దలవడం చిందర వందర కావడం ఏమీ ఉండదు



క్రొత్త ప్రెస్టీజ్ మీకు ఎక్కువ సౌకర్యము నిచ్చును

గేస్కెట్ ఆవిరిని వదిలి పెట్టగానే మీరు చేయవలసింది దాని స్థానములోనికి దానిని తోయడము మాత్రమే. అప్పుడు మీ కుక్కర్ తిరిగి. వాడకానికి కొన్ని క్షణములలో సిద్ధము.



క్రొత్త ప్రెస్టీజ్ ఎంతో మన్నిక కలది

అవిరి ఒత్తిడి సమయమునైనను అపాయకరమైన స్థితికి చేరదు కనుక, కుక్కర్‌కు అరుగుదల చాల తక్కువ అందుచేతనే మిగతా మామూలు కుక్కర్లకన్న క్రొత్త ప్రెస్టీజ్ చాలాకాలము మన్నును.



క్రొత్త ప్రెస్టీజ్ వల్ల ఎన్నో అధిక లాభములు

* ఎక్కువ మన్నికైన దళసరి అడుగు.
* మన్నికైన స్టెయిన్‌లెస్ స్టీలు స్క్రూలతో బిగించిన దృఢమైన పిడులు
* ఎప్పుడు వేడెక్కని, పట్టునిచ్చు క్రొత్త "అక్సులరి" పిడి
* పటుత్వము, దృఢత్వము కలిగిన క్రొత్త "బ్రివేట్"

మరియు ఏ లాభములవలన భారతదేశములో 30 సంవత్సరములకు పైగా ప్రెస్టీజ్ కుక్కర్ అందరికి కావలసిన కుక్కర్ అయినదో ఆ లాభములన్నీ ఇందులో వున్నాయి.

tt తయారి.

Prestige



భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు

గుడ్ బై

రాయప్రోలు హైమ



రేడియోలో వాతావరణ సూచనలేవీ వినిపించకుండానే ఆకాశంలో అప్పటికప్పుడు ప్రోగుపడి ఒబాటువాన కురిపిస్తున్న మబ్బుల్లాగ వర్షిస్తున్నాయి కుమారి స్వతంత్ర భారతి కళ్ళు. ముడతలు పడుతున్న ఆమె చెంపలమీద కారుతున్న కన్నీళ్ళు బండరాతిమీద చాలుకట్టి జారుతున్న కొండవాగు ప్రవాహం తలపిస్తున్నాయి. ఆమె కళ్ళు మాత్రం కన్నీటి తెరలని లక్ష్యపెట్టకుండా ఉత్తరం చదువుతున్నాయి. విషయం మస్తిష్కానికి చేరవేస్తూనే ఉన్నాయి. ఆమె కాళ్ళు గడగడ వణికిపోతున్నాయి. గుండె మూలుగుతోంది. చేతులు పట్టుజారిపోతున్నాయి. అయినా నిలదొక్కుకుని ఉత్తరం పూర్తిగా చదివింది. రెండోసారి మళ్ళీ చదివింది. మూడోసారి అక్కడక్కడ ముఖ్యమయిన విషయాలున్న పేరాలు ఎంచి చదివింది. ఎన్నిసార్లు చదివినా, ఏ విధంగా చదివినా ఒకటే సంగతి. తను మరొక్కసారి ఒంటరి అయిపోయింది.

ఉత్తరం మడిచి హేండ్ బాగ్‌లో పడేసి, రెండు నిముషాలు గడపలో నిలబడిపోయింది. ఏదో ఆలోచించింది. చివరికేదో నిర్ణయానికి వచ్చింది. ఇందాకటి భావ సంచలనం ఆమె మొహంలోనించి మాయం అయింది. తటాక గాంభీర్యం తాండవించింది. బ్రతుకు కిటుకు అర్థం చేసుకున్న బ్రహ్మయోగిలాగ చిరునవ్వులు చిందిస్తూ లోపలికి నడిచింది.

సమ్మక్క అందించిన చన్నీళ్లతో కాళ్ళు, చేతులు, మొహం కడుక్కుంది. డ్యూటీ బట్టల్లో నుంచి ఇంటి బట్టల్లోకి మారింది. తిన్నగా పడకగదిలోకి వెళ్లి మంచంమీద వాలిపోయింది. ఏమీ ఆలోచించకుండా 'సీలింగ్ ఫ్యాన్' తిరగడం గమనిస్తున్న భారతికి తన బ్రతుకొక సీలింగ్ ఫ్యాన్ లాగ తోచింది. బయలుదేరిన చోటికే పరుగు పరుగున చేరడం.

"అట్లా ఉన్నవేమాయెనమ్మా!"

"డ్యూటీనించి రాగానే ఇంత 'చా' కలిపి తను తాగి తమ్ముని కోసం ఫ్లాస్కులో పోసి, మిగిలింది సమ్మక్క కిచ్చేసి వంటకి ఉపక్రమించే 'భారతమ్మ' ఈ దినం ఇలా డల్లుగా ఎందుకుంది!" అర్థం కాలేదు సమ్మక్కకి.

"ఏమాయెనమ్మా" మళ్ళీ పిలిచింది.

వినిపించిందో లేదో! చలనం లేదామెలో. ఎలా ఉన్న దలాగే సీలింగు ఫాన్ చూస్తూ ఉండిపోయింది. సమ్మక్కకేం పాలుపోలేదు. అలాగే గది గుమ్మంలో నిలుచుంది. నిలబడి నిలబడి ఇక చాతకాక అక్కడే కూర్చుంది.

అలా ఎంతసేపు కూర్చుందో! భారతిలో కదలిక లేదు. పోనీ నిద్రపోతోందా అంటే కళ్ళు తెరుచుకుంటున్నాయి. మూసుకుంటున్నాయి. విషయం అర్థం కాలేదు సమ్మక్కకి.

"పానం మంచిగ లేదా దొరసాని" సాహసించి మంచం దగ్గరగా నడిచి పలకరించింది భారతిని. భారతి ప్రశ్నార్థకంగా చూసింది.

"జొరంగిట్ల వచ్చినాదమ్మ! గట్లున్నవేంది?"

తల్లి పడే ఆవేదన ధ్వనించింది సమ్మక్క గొంతులో! చటుక్కున లేచి కూర్చుంది. "నామీద ఎంత అభిమానమే నీకు" అనుకుంది. సమ్మక్కవేపు ఆప్యాయంగా చూసింది.

"వంట్లో బాగానే ఉంది సమ్మక్కా! ఎందుకో బద్ధకంగా ఉంది. కొంచెం 'చా' చేసిపెడతావూ."

''గదెంత పని దొరసానీ...'' వంటింట్లోకి ఉరికింది సమ్మక్క. మళ్ళీ నడుం వాల్చింది భారతి. ''ఏమీ ఆలోచించకూడదు. ఎలా జరిగే దలా జరుగుతుంది.'' తనలో తనే గొణుక్కుంది. కాని మనసు గుర్రం పూరుకోలేదు. గతం నుంచి వర్తమానంలోకి వర్తమానం నుంచి గతంలోకి 'ఆనులోకండి'-లాగ అటూ ఇటూ పరుగులు పెట్టింది. ఆలోచనలు నసాళం అంటుకుని బుర్ర గిర్రుమంటూండగా వేడి వేడి 'చా' అందించింది సమ్మక్క.

''సమ్మక్కా! నువు 'చా' తాగేవా...''

''నేనాగుతలెయ్ దొరసానీ... నీకేమయిన సర్ది జేసిందంటె జెప్పు! గోలీ గిట్ట దెమ్మంటె దెచ్చిస్తా...''

''ఏమీ అక్కర్లేదులే! ఒక సోలెడు బియ్యం కడిగి అత్తెసరు పడేసి పో... ఈ పూట వంట చెయ్యాలన్నా బద్దకంగా ఉంది...'' కాళీ కప్పు సమ్మక్కకి అందించింది.

''నే వండిపెట్టి పోతలే దొరసానీ ... సోలెడన్ని జాలంటవా'' —

''చాలు''

''మర్వి దినం ఉపాసమున్నవా దొరసానీ'' అటో ఇటో తేల్చుకుంటే కాని వదలదు సమ్మక్క.

''ఉపాసం లేదు. పాడు లేదు. నాకు ఒక్క దానికే సోలెడు బియ్యం చాలవా ?...'' ఈ సట్టు కొంచెం కోపం ధ్వనించింది భారతి గొంతులో.

''అదేనవ్వా... ఏడబోయిన్ను...''

''నాకు తెలిస్తేగా! నీకు చెప్పడానికి! ఎక్కడికెళ్లేడో? ఏదర్ హి కమెట్, తిథర్ హి గోయత్'' ఏమవాలో తోచక ఏదో అస్పష్టంగా గొణిగింది భారతి.

''అట్లనా...'' ఏమీ అర్థం కాకపోయినా అంతా తెలిసిపోయినట్లే మొహంపెట్టి నిలబడింది సమ్మక్క.

''వాల్ల దేశం పోయిన్నుగావచ్చు. నాకెందుకులే...'' వంట గదివేపు నడిచింది.

మళ్లీ భారతి మనసు గుర్రం 'ఆనులోకండి' అయింది. కొంచెంసేపు అటూ ఇటూ తిరిగి పడుగులో పోగులు చిక్కులుపడితే ఆగిపోయినట్లు... పదిహేనేళ్ల క్రిందటి ఒక చలికాలపు ప్రాతఃకాలాన ఆగిపోయింది.

అదే! ఆ రోజు. దట్ ఫాటల్ డే ... ఆ వెధవగాడు నా జీవితంలో ప్రవేశించేడు. తను పిలవకుండా తన గడపలో కాలుపెట్టేడు. తనని మమత వలలో పడేసేడు. పని పూర్తిచేసుకుని తనవారి తను చూసుకున్నాడు.

అమ్మమ్మ ... ఎంత నాటకం ఆడేడు వెధ ... వా ... కసితీరా నరేంద్రని తిడదామని శాపనార్థాలు పెడదామని అనుకుని నోరు విప్పబోయిన భారతి పెదాలు కదల్లేదు. సగం తిట్టు గొంతులోనే ఆగిపోయింది. మాతృహృదయం విలవిల్లాడి మాట పూర్తి కానివ్వలేదు. ఆనాటి సంఘటన కళ్లముందు మెదలినట్లయి గుండె చెమర్చింది.

* * *

ఆ రోజు శనివారం. తెల్లవారి అయిదోగంటకల్లా లేచి కాలకృత్యాలు తీర్చుకుని జనం కిటకిటలాడే సిటీ కారెక్కింది. ఆ రోజు తనకి స్పెషలు డ్యూటీ ఉంది. లేటు మార్కు పడుతుందని భయపడుతూనే ''కె జీ హెచ్'' ఇన్ గేటు ముందు దిగింది. కట్టుకున్న షిఫాన్ జార్జిట్ చీర కాళ్లకి బంధాలు పడుతుంటే సర్దుకుంటూ ఆదరా బాదరగా గేటు వైపు నడుస్తున్న తన కళ్లకి 'ఆ ఒంటి చెయ్యి కుర్ర ముష్టాడు బిచాణా పరుచుకుంటూ కనిపించేడు.

''ఓరి పిచ్చివెధవాయి. టయిమ్‌కల్లా డ్యూటీకి హాజరయ్యే ఉద్యోగిలాగా తెల్లారకుండా వచ్చేసేవేరా!'' జాలిపడింది. గేటుదాకా వచ్చేక నడక స్పీడు తగ్గించి హేండు బాగ్ తెరచి చిల్లరడబ్బుల కోసం వెతికింది.

''అరె! చిల్లర పైసలు చేతికి తగలడం లేదే ... '' వాడుక ముష్టాళ్ల కోసం ప్రతి ఉదయం చిల్లర డబ్బాలోంచి, నాలుగు పదిపైసల బిళ్లలుతీసి హేండు బేగ్‌లో పడేసుకుంటుంది తను. ఆనాడు స్పెషల్ డ్యూటీ హడావుడి. గుర్తులేదు.

''అయ్యో'' నీరసంగా నిలబడిపోయింది గేటు ముందు. తను నాగా లేకుండా దానం చేసే పది పైసల కోసం ఆశగా ఎదురుచూసే నలుగురు ముష్టాళ్లని తల్చుకుంది.

''వాళ్ల ఖర్మ... మర్చిపోయేను... ఏం చెయ్యను ? ? ? !'' లోపలికి అడుగు పెట్టబోయింది. బిచాణా పరుచుకుంటున్న కుంటిచేతి కుర్రముష్టాడి కూనిరాగం చెవిన పడింది. ఆగి వాడికేసి జాలిగా చూసింది.

''వెర్రివెధవ! ఎంత మధురంగా పాడతాడు'' అనుకుంది.

''ఎంత పెద్ద కళ్లిచ్చేడు దేవుడు వాడికి'' పది పైసల బిళ్లవాడి 'జోలి'లో పడేస్తున్నంతసేపూ వాడి కళ్లవేపే చూస్తుంది తను.

''ఆ వుంగిరాల జుట్టు... ఆ కళ్లు... ఒక్క చెయ్యి ఉంటేనా... రాజా కొడుకులాగ ఉండేవాడే'' నిట్టూర్చింది.

ఎంత వెతికినా చిల్లర కనపడలేదు బాగ్‌లో. అలవాటుగా చేస్తున్న పని. వాడి అందమయిన కళ్లు చూడకుండా లోపలికి పోబుద్ధి కాలేదు తనకి.

''పోనీ కుర్ర వాగమ్మకి ఓ రూపాయి పడేస్తే! ఈ రోజు నా పుట్టిన రోజు కదా... నెలకి పది మూళ్లకి పైనే సంపాదించుకుంటోంది తను. వాడికి ఒక రూపాయి పడేస్తే తన సంపదేమీ తరిగిపోదు.'' ఒక నిర్ణయానికి వచ్చింది. నాలు గడుగులు ఎదరకి వేసింది. ''వీడికి రూపాయిస్తే పాపం మిగతా ముగ్గురి సంగతి ? వాళ్లకి అన్యాయం చేసినట్లు కాదూ...''

లంచ్ అవర్‌లో ద్వారకా హోటల్‌కి వెడితే అక్కడ బోసినోటితో 'తత్వాలు' పాడే సన్యాసి ఎదురవుతాడు. అంత పెద్దవాడయ్యుండి, ఎండనక, వాననక అక్కడ కూర్చుని అడుక్కోకపోతే అతనికి బండి నడవదు. ఎలా లేదనడం!...

సాయంత్రం 'న్యూ కోలని'లో సిటీబస్సు దిగగానే మాసికలు వేసిన గౌనుతో సగం అరిగిపోయిన హవాయి చెప్పులేసుకుని, ఇంగ్లీషులో ఏమేమో గొణుక్కుంటూ ఆంగ్లో ఇండియన్ — ముష్టిది... ఎదురవుతుంది. ఇంగ్లీషు మాట్లాడేవాళ్ళు ముష్టెత్తుకొంటే తన గుండె కరిగిపోతుంది. ఇక సాయంత్రం తను గుడికి వెళ్లినప్పుడు అక్కడ శఠగోపం నెత్తిమీదపెట్టి దక్షిణ కోసం ఆశగా చూస్తూ కనబడతాడు పూజారి. ''దేవస్థానం వారిచ్చేజీతం ఇతని గంపెడు సంసారానికేం చాలుతుంది పాపం ?'' తను ప్రతిరోజూ చేసే ధర్మంలో చివరి కోటా దేవుడి హుండీలో వెయ్యకుండా పూజారి పళ్లెంలో వేస్తుంటుంది.

''మరి ఈ రోజెలా ... '' నిముషంపాటు ఆలోచించింది.

''అందరికీ తలొక రూపాయ పడేస్తే సరి. పుట్టినరోజు కదా! ఎలాగూ రోజూ కంటె ఎక్కువే ఖర్చవుతుంది ఎంత కాదనుకున్నాను !'' బేగ్‌లోనించి ఒక కొత్త రూపాయ కాగితం తీసి చేత్తోపట్టుకుని ముందుకి సాగింది. పదిగజాలు నడిచిందో లేదో తన కళ్లని తనే నమ్మలేని దృశ్యం ఒకటి కనిపించింది.

''ఏమిటి! నేను వాడుకగా డబ్బులిచ్చే కుర్రాడే వీడు ... ''

వెనక్కి తిరిగి పేవ్‌మెంటుమీద బిచాణా పరుచుకుంటూ, ఇంకో ముష్టిపిల్లతో నవ్వుతూ ఏవేవో కబుర్లు చెప్పేస్తున్నాడు. తనలాగే నిలబడి వాడి చేష్టలు గమనించింది.

మొదటి పేవ్‌మెంటు గచ్చు శుభ్రం చేసేడు. జోలిలోనించి అతుకుల పాతగుడ్డ తీసి దులిపేడు. దూసుకుపోతున్న సిటీబస్సుని లెక్క చెయ్యకుండా పరుగున రోడ్డు క్రాస్‌చేసి అవతలి పక్క రాళ్ల గుట్టలోనించి నాలుగు రాళ్లు ఏరి తెచ్చేడు. పాత గుడ్డ పేవ్‌మెంటుమీద పరిచేడు. ఎగిరిపోకుండా నాలుగు చెంగులమీదా నాలుగు రాళ్లు పెట్టేడు. ఇప్పుడు జోలిలోంచి అల్యూమినియం 'బొచ్చె' తీసి గుడ్డ మధ్యగా పెట్టేడు. తంబురా శృతి చేసుకున్నాడు.

అలాగే ఆశ్చర్యపోతూ నిలబడింది తను. ''ప్రతి రోజూ నేను బిచ్చమేసే కుర్రవెధవే వీడు? నా కళ్లు నన్నే మోసం చేస్తున్నాయా!'' కళ్లజోడు తీసి అద్దాలు తుడిచి మళ్లీ పెట్టుకుంది.

సందేహం లేదు. వాడే...ఆ గుబురు క్రాపు... బిరుసు బుగ్గలు ... చేపకళ్లు ...కాని వాడికి రాత్రికి రాత్రి ఆ కుడి చెయ్యి ఎక్కణ్నుంచి మొలిచింది! ఎవరయినా ధర్మదాతలు ఇయతలవి వాడికి ప్లాస్టిక్ చెయ్యి ... అబ్బె! కాదు. ఫ్లెష్ అండ్ బ్లడ్ ... సజీవమయిన దక్షిణ హస్తం!

''నాయుడూ ... '' కెజీహెచ్ ఇన్ గేటు పక్కనే ఉన్న బడ్డీకొట్టు ఓనరు సూర్నాయుడికేసి తిరిగింది తను!

నాయుడు నములుతున్న కారా కిళ్లీ తుపుక్కున ఉమ్మేసేడు. ''ఏటంతరమ్మా! ... వక్కపొడియ్యమంతరేటి ... ''

తన చేతిలో కొత్త రూపాయనోటు చూసి పొద్దున్నే మాంచి బోణీ తగిలిందని సంబరపడిపోతూ దుకాణం యెక్కేడు నాయుడు.

''ఓ అయిదు వక్కపొడి పొట్లాలియ్యి'' రూపాయందించింది.

''చిల్లర్లేదమ్మా! మిగిలిన డబ్బులికి మరేదన్న ఇచ్చీమంతరేటి ... '' రూపాయి గల్లా పెట్టెలో పడేసుకున్నాడు.

''ఆ డబ్బులికి కూడా వక్కపొడి పొట్లాలిచ్చీ...

కాని అటు చూడు... ఆ కుర్రాడు రోజూ అక్కడ కూర్చుని పాటలు పాడేవాడేనా..." తన కళ్ళని మోసం చెయ్యలేదనే అనుకుంటోంది తను.

"అల్లా తంబురా వాయిస్తాడూ! అల్లా జోరుగా హుషారుగా... పాట – గంటసాలగోరిది పాడతాడూ... ఆడేనమ్మా! అదుగో! బిచాణా పరుచుకుంటున్నాడు..."

"వాడికి ఒక చెయ్యి లేదుగా మరి..."

"హిహిహి!..." వెకిలిగా నవ్వేడు నాయుడు.

"ఆడికి నిజంగా చెయ్యి లేదనేసి నమ్ముతున్నారేటి... దొంగవాయాలు. నిజం చెయ్యి సొక్కా నోపల బిగించేస్తాడు, కర్రముక్కోటి నవరగా చెక్కించి... జబ్బకి బిగించి... మొండిచెయ్యినాగ బయటకెట్టేసి... అడుక్కుంతడు. మరేటనుకుంతన్రు... మానాగ కష్టపడే వోళ్లకాడ దమ్మిడీలు పైసలు బేరమాడతరు తమరు..."

తాడుకి వేలాడుతున్న వక్కపొడి పొట్లాలు తుంచి లెక్కపెడుతూ చెప్పుకుపోతున్నాడు నాయుడు.

తనకి కంపరం ఎత్తిపోయింది.

"ఎంత మోసం! చిన్నవయసులో ఇంతలేసి మోసాలు నేర్చిన వెధవ..." ఒళ్ళు తెలియని కోపం వచ్చింది.

"ఆడి పొట్ట కొట్టేక ఎవరికీ చెప్పొంవెండి! ఆడి సంగతి ఇక్కడోళ్లందరికీ తెలుసు. అద్నాటి బిడ్డలు మాకూ వున్నారు కదా! అయినా... ఈడొక్కడేనేటమ్మా, సింహాచలం కొండమీద తమరిక్కనిపించే కుంటోళ్లందరియ్యి బయటక్కనిపించే కర్రకాళ్లు మాత్రం కుంటెయ్యి. అసలు కాళ్లు లుంగీల్లోపట నిచ్చేపంలాగుంటాయి..."

నాయుడు చెప్పేది వింటూ ఆ కుర్రాడికేసే చూసింది తను. ఇంతలో వాడిటు చూసేడు. తనని గుర్తించేడు. కంగారుపడుతూ జోలిలోనించి 'కర్ర చెయ్యి' తీసి జబ్బకి తగిలించేడు. పక్కనే కూర్చున్న పిల్లతోటి ఏదో నవ్వుతూ మాట్లాడేడు. వాడి నవ్వు మరీ చిరాకెత్తించింది తనకి.

"సిగ్గులేక ఇంకా నవ్వుతున్నాడు వెధవ. తనెంత బాగా ప్రజల్ని మోసం చేస్తున్నదీ... ఆ కుర్రముండతో చెబుతున్నాడు కబోలు." కోపం పట్టలేక పెద్ద పెద్ద అంగలేస్తూ వాడివేపు నడిచింది తను.

"అమ్మో! అడవులొత్తోంది... నాగమల్లి కోనలోన...నక్కాలి లేడికూన..." వెకిలిగా నవ్వుతూ, నవ్వు దాచుకోడానికి ప్రయత్నిస్తూ దుఃఖం మొహం మీద పులుముకుంటూ పాట అందుకున్నాడు కుర్రాడు... వాడి వెటకారపు ప్రవర్తన తనని క్షణంపాటు పశువుని చేసింది. ఒక్క అంగలో వాణ్ణి చేరుకుని, కూర్చున్నవాడిని జబ్బ దొరకబుచ్చుకుని లేవనెత్తింది.

'యూ... ఇడియట్...' కర్రచేతిని ఒక్క గుంజు గుంజింది. అది తన చేతిలోకి జారివచ్చింది. చొక్కా కాలరులోనించి రెండో చెయ్యి లోపలకి పోనిచ్చి వాడి అసలు చెయ్యి బయటకి లాగింది, ఊహించని ఈ పరిణామానికి ఖంగుతిన్నాడు కుర్రాడు. బిత్తరచూపులు చూస్తూ ఉండిపోయేడు.

"హౌ డేర్, యూ డెవిల్... ఇంతప్పట్నుంచీ ఎంతెంత మోసాలు చేస్తున్నావ్." కోపంతో పెదాలు వణికిపోయేయి తనకి. ఆపుకోలేక చాచిపెట్టి ఒక్క చెంపదెబ్బ కొట్టింది.

"పైగా మమ్మల్ని వెక్కిరిస్తున్నావు కూడానా బ్లడీ రోగ్ ..." మరో చెంప ఛెళ్లుమంది. "వళ్ళు వంచి పని చేసుకోలేవూ?...స్కౌండ్రల్..." ఈసారి జుట్టుపట్టి గుంజి నెత్తిమీద రెండు మొట్టికాయలు మొట్టింది. "ఇలా ఎంతకాలం సాగిద్దామనుకున్నావ్ ... రాస్కెల్. ఉండు నీ ఆట కట్టిస్తా – వెధవా ..."

తనేం చేస్తోందో తనకే తెలియని కోపంతో వాడి ముష్టిజోలి రోడ్డుమీదకి విసిరింది. అల్యూమినియం బొచ్చె నేలకేసి కొట్టింది. వాడి ఆనపకాయ తంబురా గాలిలోకి ఎగరేసింది ... వాడు గేదె లాగ అరుస్తూ ఏడుపు లంకించుకున్నాడు.

అప్పటికి ఏడు కూడా కాలేదు. రోడ్డుమీద జనసంచారం తక్కువగా ఉంది. ఉన్న వాళ్లందరూ ఈ రభస చుట్టూ మూగిపోయేరు. పదమూడో నెంబరు బస్సొచ్చింది. అక్కడ దిగవలసినవాళ్లంతా దిగేరు. ఎక్కడో దిగవలసిన వాళ్ళు కూడా దిగేరు. గొడవ తిలకించేరు. అట్టే సేపక్కర్లేకుండానే విషయం అందరికీ అర్థం అయిపోయింది. తలోమాట అన్నారు. కొందరు ఓపిక చేసుకుని బలిపశువులాగ నిలబడిన కుర్రాడి బుగ్గల్లో పొడిచేరు. బస్సు కదిలింది. తోచినంతసేపు తిట్టకలిగినన్ని తిట్లు తిట్టి ఎవరి దారిని వాళ్ళు వెళ్లిపోయేర.

తను మాత్రం శక్తి కోల్పోయి నిలబడింది. సమయానికి దేవుడిలాగా కొలీగ్ మోహనరావు రాబట్టి సరిపోయింది.

"లేటయిపోతోంది, పదండి భారతిగారూ! పోదాం. ఇలాటివాళ్లని కాలమే సరిచేస్తుంది. మనమేం చెయ్యలేం..." మారు మాటాడకుండా అనతన్ని అనుసరించింది.

ఆ రోజు తనేం చెయ్యలేకపోయింది. వర్కంతా పెండింగులో పెట్టింది. తెచ్చుకున్న టిఫెన్ బాక్సు అలాగే ఉంచేసింది. కాఫీ తాగలేదు. కొలీగ్సు ఎంత బ్రతిమాలినా లంచ్ టైమ్‌లో ద్వారకాకి వెళ్లలేదు. తను చేసిందేమీ తప్పు కాదనిపించినా "కుర్రవెధవమీద అనవసరంగా చెయ్యి చేసుకున్నానేమో" అని బాధ పడింది.

"పాపం వాడిది మాత్రం తప్పేముందని? హాయిగా ఆడుకుంటూ పాడుకుంటూ బడికి వెళ్లే వయసులో వాడిలాగ ప్రజల్ని మోసం చెయ్యడానికి పూనుకున్నాడంటే... వాణ్ణలా చేసిన సంఘాన్ని కూడా అనాలి..."

పిచ్చి పిచ్చి ఆలోచనల్తో పగలంతా గడిపేసి సాయంత్రం ఇంటి ముఖం పట్టింది. బస్‌షెల్టరులో నిలబడి వద్దనుకుంటూనే వాడు కూర్చునే స్థలంకేసి చూసింది. అక్కడంతా ఖాళీగా వుంది.

"బిచాణా ఎత్తేసి పోయేడేమో దొంగవెధవ... లేకపోతే వాడి ఆటలు సాగుతాయా ఇహ!..." చిన్న విజయగర్వం అనుభవించింది తను.

"మళ్లీ ఏ ఆఫీసు ముందు పెట్టేడో దుకాణం? ఇంకా ఎంతకాలం ఎంతమందిని మోసం చేస్తాడో?..." దూరాన్నించి పరుగెట్టివస్తున్న బస్సు నెంబరు చూడటానికి మెడ చాచింది. బిత్తరి చూపులు చూస్తూ వాడక్కడే నిలబడి ఉన్నాడు. కర్ర చెయ్యి లేదు. మామూలుగా రెండు చేతులు కనపడేటట్లు చొక్కా తొడుక్కున్నాడు. గుబురు జుట్టు నున్నగా దువ్వేడు. మాసికలు వేసినవే అయినా శుభ్రంగ ఉన్న నిక్కరు, చొక్కా తొడుగుకున్నాడు. కళ్ళు ఉబ్బినాయి. దెబ్బలు బాగా తగిలి ఉంటాయి. బుగ్గలు ఎర్రగావాచి పోయేయి. 'పావం ... వెర్రినాగమ్మగాడు ... ' చటుక్కున నాలుక కరుచుకుంది తను.

'అర్హతలేనివారి పట్ల ఆప్యాయత చూపించకూడదు' మొహం సీరియస్‌గా పెట్టుకుని బస్సురాగానే ఎక్కేసింది. బస్సు ఖాళీగావుంది. కిటికీ దగ్గర సీటులో కూర్చుంది. ప్రొద్దుటి సంఘటన మనసులో నించి తుడిచేసే ప్రయత్నం చేస్తూ షాపులకున్న సైనుబోర్డులు చదివింది. ప్రతి స్టేజీలోను క్లీనరు కుర్రాడు గీ పెడుతున్నాడు.

"ఎల్లమ్మతోట ... జైలు రోడ్డు ... దొండపర్తి ... మ్యాకోలనీ ..."

యాంత్రికంగా లేచి బస్సు దిగింది తను.

"అమ్మయ్య! ఇంటికొచ్చి పడ్డాను" చీర సవరించుకుని ఉమండే వీధివేపు తిరిగింది. నుగవాళ్ల గేటులోనించి దిగుతూ కనిపించేడు వాడు. విస్తుపోయింది తను.

"వెధవ నన్ను వెంబడిస్తున్నాడే ..." గబగబ నందు మలుపు తిరిగింది. పెద్ద పెద్ద అంగలు వేసింది. ఏమేమో ఆలోచించింది.

"కొంపదీసి నా మీద పగబట్టి రావటంలేదు కదా ..." వళ్లు గగుర్పొడిచింది తనకి. "వేలెడంత వెధవ నన్నేం చేస్తాడు!" ధైర్యం తెచ్చుకుంది.

"ఊరికెనే అనుమానపడుతున్నానేమో! వాడి తాలూకు వాళ్లెవరయినా ఇక్కడ ఉంటే వచ్చి ఉంటాడు. లేదా వాడి 'కుంటి నాటకం' ఇక్కడ మొదలెడదామని వచ్చేడో..." వెనక్కి తిరిగి చూసింది. బిక్కమొహంతో తన వెనకే వస్తున్నాడు వాడు.

"ఓర్నాయనోయ్! వీడు నామీద పగపట్టేడు" నడక స్పీడు హెచ్చించింది. ఇల్లు దగ్గర పడేకొద్దీ భయంకరమయిన ఆలోచనలు రాసాగేయి తనకి.

"వీడేదో దొంగల ముఠాకి చెందిన ఏజెంటయ్యుంటాడు. నా ఆచూకీ, ఆనూపానూ తెలుసుకుని వాళ్లకి చేరవేస్తాడు. వాళ్ల పని నడుస్తుంది. వీడి పగ కూడా చల్లారుతుంది..."

కంపించిపోతున్న చేతులతో తాళం తీసింది. "రాజన్నయ్యని ఈ రాత్రికక్కడ పడుకోమని ఫోన్ చేసి చెప్పాలి..." బెదురుతూ గడప దాటబోతున్న తన కాళ్లు ఎవరో పట్టుకుని లాగినట్లయింది. వెనుతిరిగి చూసింది.

వెక్కి వెక్కి ఏడుస్తూ కాళ్లమీద బోర్లాపడి ఉన్నాడు కుర్రకుంక. ఆశ్చర్యపోయింది కాని బింకంగా నిలబడింది. కొన్ని క్షణాలు గడిచేయి.

"బుడి బుడి దీర్ఘాలు తీస్తున్నాడు దొంగ చచ్చినోడు" అనుకుంది.

"చాల్లే నాటకం" కోపంగా కాళ్ళు వెనక్కి లాగేసుకోబోయింది. పట్టు వదల్లేదు వాడు.

కన్నీటితో సరికొత్త చెప్పులు తడిపేస్తున్నాడు. ''నాటకం కాదేమో! నిజంగా పశ్చాత్తాప పదుతున్నాడేమో?'' తన మనసు అట్టేసేపు గట్టిగా ఉండదని తనకి బాగా తెలుసు. కొద్ది కొద్దిగా కరిగిపోతోంది!

''నన్ను పెమించక్కయ్యా! వాన్తప్పజేసిన్ను. మరేటి సెయమంతవు! కడుపాకలి...తల్దండ్రుల్నేరు'' ఏడుస్తూ చెప్పేడు కుర్రకుంక.

''పన్జేసుకుని బతకమంతన్నవే! నాకెవరిస్తరేటి పని. కాల్లు సేతులు గట్టి సుంతె ముస్టివ లేస్తరూ! నన్ను పెమించక్కా! నాకు నీ పంచలో కుసెంత చోటివ్వవూ! నా చేత నడుమిరిగేలా పనుల్జెయించుకో! నీ ఎంగిలి మెతుకులు న కొడెయ్యి. నా కమ్మనేదు, నాన్ననేదు. పెంచిన ముసల్ది సచ్చిపోనాది. నీ గుమ్మంలో కుక్కనాగ కాపలాకాస్తాను.''

ఎక్కిళ్లొస్తున్నా లెక్కచెయ్యకుండా చెప్పదల్చుకున్నదంతా చెప్పుకుపోతున్నాడు. తన జాలి గుండె కరిగి కట్టలు తెంచుకొని కన్నీటి రూపంలో ప్రవహించింది.

కుర్రాణ్ని జబ్బ పట్టుకుని లేవనెత్తింది.

''చిన్నప్పుడు తీర్థంలో తప్పిపోయి మళ్లీయాల తిరిగొచ్చిన నీ చిన్న తమ్ముణ్నే అనుకో అక్కా...'' కన్నీళ్లు చొక్కాతో తుడుచుకుని రెండు చేతులు ఎత్తి దణ్ణం పెట్టేడు.

''ఛ! వెధవా! సినిమా డైలాగులు కూడా నేర్చేవు. నా తమ్ముళ్లెవరూ తప్పిపోలేదు. నువ్విక్కడే ఉందువు కాని... లే...''

తనా మాట అందో లేదో... బంగారంతో లక్క అతుక్కుపోయినట్లు అతుక్కుపోయేడు వాడు తనతో. మొదటి రోజుల్లో నర్సిగాణ్ని యెడంగా చూసేది తను. వేళకి తిండి పెట్టేది. కాని ప్రొద్దుట వండినది రాత్రి, రాత్రి వండిన మళ్లీ మర్నాడు ప్రొద్దుట... భోజనం చెయ్యడానికి — పింగాణి పళ్లెం... మంచినీళ్లు తాగడానికి సత్తు గ్లాసు కొంది. చిరిగిపోయిన దుప్పట్లు — పాత బొంతలతో వాడికి పక్క ఏర్పాటు చేసింది. కటకటాలలోనే వాడి నివాసం. ఆ పని ఈ పని అని లేకుండా అంట్లుతోమడం, నీళ్లు తోడటం, బట్టలుతకడం, బజారెళ్లి వెచ్చాలు తేవడం... రకరకాల పనులు చెప్పేది. మాటిపాటి మాటలతో వాణ్ని సవాలక్ష పరీక్షలకి గురిచేసింది. 'బెదిరి పారిపోతాడేమో! పీడవిరగడవుతుంది' అనుకుంది. వాడు కదల్లేదు. సరికదా — ఏడాది దాటిపోతున్నా ఎవరూ వాడికోసం రాకపోవడంతో 'నర్సిగాడికి నిజంగా దిక్కులేదు' అని గ్రహించింది.

వాడు మునుపు ఉండేచోటు — జారారుపేట. ఆ ప్రాంతం ముష్టివాళ్లందరిని అడిగింది నర్సిగాడి గురించి. నర్సిగాడు దేవుడమ్మ పెంచిన దిక్కులేని కుర్రాడని వాళ్లు చెప్పేరు. మూడేళ్ల గుంటడిగా బోడిగుండుతో సింహాచలం కొండమీద ఏడుస్తూ తిరుగుతున్న నర్సిగాణ్ని దేవుడమ్మ చేరదీసింది. 'మీవోడా' అని ఎందర్నో అడిగింది. ఎవరూ మావాడనలేదు వాణ్ని. తనకి తప్పదని వాణ్ని పెంచి పెద్ద చేసింది. వాడికి పదేళ్లు నిండేసరికి దేవుడమ్మకి వయసయిపోయింది. మంచాన పడింది. రెండేళ్ల పాటు అలాగే మంచంలో ఉంది. చచ్చిపోయేముందు కన్నీళ్లు కారుస్తూ ''నాయలు కన్నకొడుకివో... నా పాలబడినావు. నీకేటి యాస్తిపాస్తులియ్యనేకపోయినా బతటానికి నీకో దోవ చూపిస్తాను. ఈ లోకం మా చెడ్డది. కళ్లు కాళ్లు సరింగా ఉన్నోళ్లకి ముష్టి కూడా యెట్టరు. సూరప్పదుగోడ్నడిగి ఆడి మనవడు తీసేసిన క్రచెయ్యి తెచ్చుకుని జబ్బకి తగిలించుకో! అదే నీకు కూడెట్టిస్తాది'' అంటూ కళ్లు మూసింది.

మునిసిపాలిటీ పనివాళ్లు దేవుడమ్మ శవం 'చావుల మదుం'లో పూడ్చేసేక నర్సిగాడు వృత్తిలోకి దిగిపోయేడు.

అంతా విని ''పాపం'' అనుకుంది తను. కాని ఏ పుట్టలో ఏ పాముందో! నమ్మకంగా ఉన్నట్లే ఉండి, వీలుచిక్కగానే ఇంట్లో ఉన్న చెంబు, తప్పేలా... వెండి బంగారం చేజిక్కించుకుని పారిపోతే... రెండు సంవత్సరాలు గడిచేకగాని నర్సిగాడిమీద నమ్మకం ఏర్పడలేదు తనకి.

''తంతే గారెలబుట్టలో పడ్డట్టు చేరేడు వెధవ నా యింట్లో'' అనుకుంది చాలాసార్లు.

కాని ఎంతకాలం ఇతరులమీద ఆధారపడి బ్రతుకుతాడు! వాడికేదో శాశ్వతమయిన భృతి చూపించాలి. ప్రయత్నించింది. పరిచయమున్న మందుల షాపుల్లో 'సేల్సు బాయ్'గా వేసుకోమని అడిగి చూసింది. డైరెక్టుగా కాదనకపోయినా ''మెట్రిక్ వరకయినా చదివినవాడయితే అలాగే చూద్దాం'' అన్నారు వాళ్లు.

''ఇంత చేసినదాన్ని వీడికి నాలుగు ముక్కలు చదువు చెప్పలేనా!...'' తన విశ్వాసం వమ్ముకాలేదు. దేవుడమ్మ పెంపకంలో ఉండగా, వీధి బడికెళ్లి నాలుగునాకా చదివిన నర్సిగాడికి ఇంగ్లీషు, లెక్కలు, తియ్య నీటికి చేప ఎక్కినట్లు వచ్చేయి.

''ప్రైవేటుగా ఈ వెధవాయి చేత మెట్రిక్ పరీక్ష రాయిస్తే'' అలా ఆలోచిస్తుండగానే తనకి గుంటూరు బదిలీ అయింది. వేరే ఆలోచన లేకుండా, నర్సిగాణ్ని వెంటపెట్టుకుని గుంటూరు అరండల్ పేటలో మకాం పెట్టింది తను. దిగిన రోజే ఇల్లుగల పిన్నిగారు నర్సిగాణ్ని చూపించి ''మీ తమ్ముడా!'' అని అడిగింది. తను 'వన్స్‌ఫరాల్' అవునని చెప్పి వాడి సొంత 'అక్క'గానే తనని అందరికీ పరిచయం చేసుకుంది.


మర్నాడు వాడిని మెట్రిక్ కోచింగ్‌కి జాయిన్ చేసింది. నర్సిగాడికి 'నరేంద్రబాబు' అని నామకరణం చేసింది. అప్లికేషన్ ఫారంలో తండ్రి పేరు రాయాల్సినచోట నిస్సంకోచంగా తన తండ్రి పేరు రాసి వాడికి మంచి జన్మనిచ్చింది.

నరేంద్ర ఫస్టుక్లాసులో మెట్రిక్ పాసయ్యేడు. కృతజ్ఞత పట్టుకోలేక భారతక్కయ్య పాదాలు కన్నీటితో తడిపేసేడు.

ఆ తర్వాత తనకి వరంగల్ 'ఎమ్. జీ. యెమ్.' దవాఖానాకి ట్రాన్సఫరయింది. నరేంద్రబాబు ఇంటరు కూడా ఫస్టుకాస్లులోనే పాసయ్యేడు. డిగ్రీలో చేర్పుదామనుకుంటుండగా, తనకి చాలా జబ్బు చేసింది. టైఫాయిడ్, నలభయిరోజుల కాయిలా! క్షణం తన మంచం వదలకుండా, పగలు రాత్రి పంతత ధారాపాతంగా ఏడుస్తూ సేవలు చేసిన నరేంద్రని చూసి ''నువ్వే నాకు నిజమయిన తమ్ముడివిరా... నాతో రక్తం పంచుకుని పుట్టకపోయినా నీ రక్తం నాకు ధారపోస్తున్నావు'' కళ్లనీళ్లు పెట్టుకుంది.

ఎలాగో జబ్బు తగ్గింది. కాని నరేంద్ర భవిష్యత్తును గురించి చింత ఎక్కువయిపోయింది తనకి. జబ్బుతో గొప్ప వరాల బలహీనత పట్టుకుంది. అప్తమానం చచ్చిపోతానన్న ఆలోచనే! నలభయినాలుగేళ్లకే అందరూ చచ్చిపోతారా? అయినా





శరీరం శాశ్వతం కాదు కదా! హఠాత్తుగా తను 'హరీ' అంటే నరేంద్ర గతేం కాను! చదువుపూర్తి కాలేదు. ఉద్యోగమా లేదు. ఎటూ కాకుండా అయి పోయి మళ్లీ పాత స్థితికే దిగజారిపోతాడేమో ...

తన పలుకుబడి ఉపయోగించి కొత్తగా పెట్టిన ఒక ప్రైవేటు కాలేజీలో 'లేబరేటరీ అటెండరు' ఉద్యోగం వేయించింది. నరేంద్ర నైట్ కాలేజీలో చేరి డిగ్రీ పూర్తి చేసేడు. పైపు పరీక్షలు పాసయ్యేడు. కాలేజి సెక్రటరీగారి ప్రాపకం సంపాదించి అతి త్వరలోనే 'ఎల్డీసీ'గా ప్రమోషన్ అందుకున్నాడు.

ఇంతలో మామూలు గొడవలే ... ప్రైవేటు కాలేజీ స్టాఫ్‌తో మానేజిమెంటు 'క్లాష్ ...'

స్ట్రయికులు .. ధర్నాలు...నిరాహారదీక్షలు... చివరికి కాలేజీ గవర్నమెంటు తీసుకుంటోందన్న జి. వో. పుట్టింది. ఆర్డర్లు కాకుండా, అమలు పర్చబడింది.

"ఫర్వాలేదు బాగానే సెటిలయిపోయేడు జీవితంలో ... " నిశ్చింతగా ఊపిరి తీసుకుందామను కుంటోంది తను. ఇదిగో ... పిడుగుపాటల్లే ... ఈ ఉత్తరం.

* * *

గతంలోనించి వర్తమానంలో ప్రవేశించిది మళ్లీ భారతి మనసు.

'చదువు చెప్పించినందుగ్గాను వీడ్కోలు లేఖ రాసేడు.'' నవ్వుదామనుకున్న భారతి కళ్ళు చెమ్మగిల్లేయి -

"నా దారి నే చూసుకుంటాను. నీ ఖర్మ నువ్వనుభవించు" అని బాహాటంగా చెప్పేస్తే తనేం అడ్డుకోదుగా! మళ్లీ దానికో లేఖ వ్రాయలా! దర్జాగా వెళ్లిపోవచ్చు. ఎక్కడికయినా సరే! ఎంత పంది అలా నడిచిపోలేదు తన బ్రతుకులోనించి!!

గమ్యం తెలియని సీలింగ్ ఫ్యానుని చూస్తూ వర్తమానం గతంతో ముడిపెట్టే ఆలోచన చేసింది భారతి.

స్వతంత్రం రావడానికి దశాబ్దం ముందు పుట్టింది తను. తన తండ్రి దేశభక్తికి మొదటి పచ్చు

గుడ్ బై

తునక. స్వతంత్ర పోరాటంలో నాన్నగారికి పదవులేవీ మిగలకపోయినా ఆయనకి చివరి దశలో తీవ్రమయిన క్షయ వ్యాధి మాత్రం అంకురించింది. ఆస్తిపాస్తులు కరిగిపోయేయి.

ఒక బియ్యేస్సీ డిగ్రీ... గవర్నమెంటు మెడికల్ సర్వీసెస్‌లో రక్త పరీక్షా విభాగానికి చెందిన ఒక చిన్న ఉద్యోగం... అవాధ తల్లి, ఇద్దరు చిన్న తమ్ముళ్లనీ తనకి అప్పగించి... నాన్నగారు ఇహ లీలా సమాప్తి చేసుకుని వెళ్లిపోయేరు. తను తమ్ముళ్లని చదివించింది. తన చెయ్యి మంచిది. ఖర్చు పెట్టిన డబ్బుకి బాగా ఫలితం దక్కింది తమ్ముళ్ల 'ఎకడమిక్ కెరీర్' అద్భుతం. ఇద్దరూ అమెరికా వెళ్లిపోయేరు! వెళ్లకేం చేస్తారు మరి! వాళ్ల చదువు, తెలివితేటలకి తగ్గ ఉద్యోగాలు మన దేశంలో ఎక్కడున్నాయి? తర్వాత ఇద్దిరిదీ "వెడ్డింగ్ కార్డ్సు" అందేయి తనకి.

ఇక అమ్మ! తనని చేసుకుంటానని ముందుకి వచ్చిన ఒకరిద్దరు పెళ్లికొడుకులకి వంకలు పెట్టి చెడగొట్టింది. తను పెళ్లి చేసుకుంటే అమ్మకి "పట్టుకొమ్మ జారిపోతుంద"ని భయం. చేతులు కాలేక ఆకులు పట్టుకున్నట్లు ఆఖరి క్షణాల్లో "నిన్ను ఒంటరిదాన్ని చేసి వెళ్లిపోతున్నానే..." అని యేడ్చింది.

వెడితే వెళ్లిందిలే! తనేం బ్రతకలేదా! అంతమంది సొంతవాళ్లు వెళ్లిపోతేనే తను లక్ష్యపెట్ట లేదు... 'అల్ప్టాల్' వీడెంత!... పైగా ఒక ఉత్తరం ఒకటి... కథ రాసినట్టు రాసేడు...

గతమంతా తవ్వుకుని అవ్యక్తమయిన వేదన అనుభవించింది భారతి. అశాంతిగా అటూ యిటూ మంచంమీద దొర్లింది. వంటింట్లో సమ్మక్క వంట చేస్తున్న చప్పుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి

ఏదో గుర్తొచ్చినదానిలాగ మంచం దిగింది. హేండ్ బాగ్ తెరిచింది. ఉత్తరం చేతిలోకి తీసుకుని ట్యూబ్ లైటు ఆన్ చేసింది. వణికే చేతులతో ఉత్తరం విప్పి పంక్తుల వెంట దృక్కులు పోనిచ్చింది

"అక్కా!

నువ్వు హిమాలయోత్తుంగ శృంగానివి. నన్ను మురికిలోనించి లేవనెత్తేవు. మైలపడిన నా బ్రతుకు పవిత్రం చేసి నాకొక నేమ్ అండ్ అయిడెంటిటీ నిచ్చేవు నా చర్మంతో చెప్పులు కుట్టించి నీ కాళ్లకి తొడిగినా నీ ఋణం తీరదు.

నువ్వనేదానవు—మన తాతముత్తాతలు, అవ్వ ముత్తవ్వల శారీరక లక్షణాలతోపాటు వారి వారి మానసిక ప్రవృత్తి కూడా 'జీన్సు' ద్వారా మనకి సంక్రమిస్తాయని. నా తాత తండ్రులెవరో నాకు తెలియదు. నువ్వే నా తల్లి, నా తండ్రి, నా గురువు— నా దైవము, నీ లక్షణాలే నా 'జీన్సు'లో ఉన్నాయి

నేను కూడా ఒక మురికి మనిషిని లేవనెత్తేను సత్తి నాచిన్నప్పటి స్నేహితురాలు. దేవుడునాన్నమ్మతో పాటు అడుక్కునే తంబురా వీరన్న కూతురు మేం కలసి మెలసి ఆడుకునేవాళ్లం మొగుడు పెళ్లాలాట! నేను మొగుడు .. అది పెళ్లం. నేను బిచ్చమడిగి సరుకులు తేవటం ... అది వండటం .. నేను వంట బాగాలేదని దాన్ని కొట్టడం ... అది ఏడ్వటం ...

పదిరోజుల క్రిందట, పొట్టకూటి కోసం వ్యభిచారం చేసే పేవ్‌మెంటు వ్యభిచారిణిగా నా సత్తి నాకు తటస్థపడింది.

బాగా ఆలోచించేను. దానిని స్వీకరిస్తే నువ్వు నా కిచ్చిన సంస్కారం నిల్పుకున్నవాడి నౌతానని తోచింది నాకు. నీకు చెప్పకుండా సత్తిని పెళ్లాడేసేను. వర్రిగాడు నరేంద్రబాబయినట్లే సత్తి 'సత్యభామ' అయింది.

సీక్రెట్‌గా ట్రాన్స్‌ఫర్ ఏర్పాట్లు చేసుకున్నాను ఈ రోజు నా భార్యను తీసుకుని నా బ్రతుకు బాట పట్టిపోతున్నాను.

అక్కా! ఈ విశ్వాసం గల కుక్క నిన్ను వెదుక్కుంటూ మళ్లీ నీ దగ్గరికే వస్తుందిసుమీ!

సత్తి, నీ ప్రక్కన నిలబడేపాటి అర్హత సంపాదించుకున్నాక ఇద్దరం నీ దగ్గరకే వస్తాం! నువు నన్ను తీర్చిదిద్దినట్లుగానే, నేను సత్తిని ఓ మనిషిగా మార్చి నీ వద్దకి తెస్తాను. నేను వెళ్లి పోతున్నానని బాధపడకు. నిన్ను ఒంటరిగా వదలను.

నువ్వు నీ తమ్ముడు నరేంద్రుడు, నీ మరదలు సత్యభామ, నీ మేనల్లుడు, నీ మేనకోడలు [వాళ్ల పేర్లు నీ చాయిస్ ప్రకారం]తో హాయిగా గడిపే రోజొస్తుంది.

అందాకా గుడ్‌బై... అహహ... షెబ్బతేర్... కాదు. మళ్లీ వస్తానక్కా!


నీ

నరేంద్ర"

"పిచ్చిమొహం! ఒక్క ముక్క నాతో అంటే నేనే వైభవంగా నీ పెళ్లి జరిపించేదాన్నిగా! వెర్రినాన్న..." కొంగుతో కళ్లొత్తుకుంది భారతి.

"సమ్మక్కా! ఎదురింటి పిన్నిగార్నడిగి ఒక ఇన్లాండు కవరు అప్పు తేవే! నరేంద్రని భార్యతో వెంటనే ఇంటికి రమ్మని రాయాలి..." కళ్లజోడు తీసి తుడిచి మళ్లీ పెట్టుకుని, పెన్ను వెతుక్కుంటూ దృఢనిశ్చయం ధ్వనించే గొంతుతో అంది భారతి.

ఫిబ్రవరి 10వ తేదీన గుణదల మేరిమాత మహోత్సవంలో గాస్పెల్ మెసెంజర్స్ [విజయవాడ]వారు ప్రదర్శించిన 'బైబిల్' నృత్య రూపకంలో క్రీస్తుని ఊరేగింపుగా జెరూసలెం నగరానికి తీసుకు వెళ్తున్న దృశ్యం



ఫాలాక్షుని డైరీ

బాంక్ దోపిడి!

కేరళకు చెందిన నెడుంగడి బ్యాంకులో జనవరి 31న కొంతమంది దొంగలు జొరబడ, గ్యాస్ వెల్డింగ్ సహాయంతో ఇనప్పెట్టెలు పగ్గొట్టేసి 2121 గ్రాముల బంగారు నగలు, 82,000 నగదు ఎత్తుకు చక్కాపోయారట.

అచ్చొచ్చిన వృత్తి!

బొంబాయికి చెందిన దేశబంధు అనే ఒకతను ఎం. కాం ప్యాసయి, ఒక ప్రయివేటు ఇంజనీరింగ్ సంస్థలో పనిచేస్తూ, నెలకు పన్నెండు వందలు తెచ్చుకుంటూ కూడా రోజూ ఉదయం విశ్వవిద్యాలయం ముందు ఇడ్లీ అమ్ముతాడట. ఆతను చదువుకునే రోజుల్లో చదువుకు ఈ ఇడ్లీ అమ్మకమే సహాయం చేసిందట. నాయనా నీకు అచ్చొచ్చిన యీ వృత్తి మానకు అని అతని కాతని తల్లి చెప్పిందట.

భవనం విలువ 200 కోట్లు!

హైదరాబాదు నిజాంప్యాలస్ అమ్మజూపుతున్నారట. నిజాంరాజా మనుమడు బర్కత్ ఆలీఖాన్ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను ఏభైకోట్ల రూపాయిలు సుమారు చెల్లించాలట. ఈ భవనం వెల రెండువందలకోట్లరూపాయలట. హబ్బో! ఎవరు కొని పెంజైగలరబ్బా!

బాలుమహేంద్ర మీద కేసులు!

నిర్మాత, దర్శకుడు, డైరెక్టరాఫ్ ఫొటోగ్రఫీ ఐస్టర్ బాలుమహేంద్ర నటి శోభను హత్య చేశారా అనేవారు కొందరున్నారు. శోభ ఆయనను వివాహం చేసుకున్నాకనే చనిపోయింది. అదలా వుండగా ఇప్పుడాయన మీద పుంజెడు కేసులు నమోదు అయ్యాయట. పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో అలనాడు సీటు సంపాదించడానికి ఆయన పలు విధాలైన దొంగసర్టిఫికెట్లను పుట్టించారట. తానసలు ఎస్సెస్సెల్సీయే ప్యాసవకపోయినా, 1957లో లండన్ యూనివర్సిటీలో ఇంటరు పరీక్ష ప్యాసయినట్లు సర్టిఫికెట్టు పుట్టించారట. అంతేగాక సిలన్ ఫోటోగ్రాఫిక్ సొసైటీకి అలనాడు సెక్రటరీగావున్న హరిశ్చంద్ర రోహనా విజయతుంగ సంతకం తానేపెట్టి బిరాసర్టిఫికెట్టు! లెస్టర్‌జేమ్స్ అనే వో ప్రఖ్యాత సినీ దర్శకుడిచ్చినట్లు సర్టిఫికెట్టు, జాఫ్నా కాలేజి ప్రిన్సిపాలు సర్టిఫికెట్టు యీ మహాడు యిచ్చి, వాట సహాయంతో అలనాడు పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో సీటు సంపాయించారట. ఇదిలా వుండగా అప్పుడు సమాచారంయిచ్చి భారతదేశపు పాస్‌పోర్టు సంపాదించారన్న కేసు ఒకటి ఆయన మీద ఆయనభార్య అఖిలేశ్వరి మీదా మద్రాసుకోర్టులో ఉన్నదట.

క్రొత్త ఉద్యోగాలకోసం!

ఫ్రాన్సులో నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవడం ఎలా అని బుర్ర పగులగొట్టుకొన్న అక్కడి ప్రభుత్వం చివరికి పదవి విరమణ కాలాన్ని 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకి తగ్గించిందట. ఈ వయో పరిమితిని తగ్గించి, త్వరగా రిటైరు చేయడంవల్ల సుమారు ఆరు లక్షల మందికి ఉద్యోగ వసతి కలుగుతుందని అంచనా వేసుకున్నారట.

కారణం తెలీని హత్య!

ధర్మదాత అనే 32 ఏళ్ల కుర్రాడు సిలన్ నుంచి భారతదేశం వచ్చి చండీఘర్‌లో కామన్ వెల్త్ యూత్ ప్రోగ్రాంకి హాజరయి, అట్నుంచి, హైదరాబాద్ వెళ్లి వో పోలీసు స్టేషన్‌లో వున్న హెడ్ కానిస్టేబుల్ 55 ఏళ్ల మహమ్మద్ చిన్ బోషిన్‌ను కత్తితో కసకస పొడచి చంపేశాడట. అసలతను ఆ కానిస్టేబుల్ని ఎందుకు చంపాల్సి వచ్చిందో తెలియు లేదట.

వాడికి పెడితేమాత్రం?


తమిళనాడు రాణిపురం అనే వూరుకు చెందిన 25 ఏళ్ల పాచముత్తు అనే యువకుడు రోజూ వాడికగా నయినామలై అనే అతనివద్ద సారాయి కొనుక్కుంటూ వుండేవాడట. వో రోజు డబ్బులు లేక సారాయికి చుక్క పెడితే నయినామలైకి కోపం వచ్చి నీకు సంఅక్కె పెట్టిన సారాయి నీయబ్బ త్రాగతాడా అని తిట్టి, పాచముత్తుమీదకి కిరసనాయిలుదీపం విసిరేశాడట. అతనికి నిప్పంటుకుని భగ్గున మండి చనిపోయాడట.

రైలు ప్రమాదం!

27 వతేది జనవరి ఆగ్రా దక్షిణ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో ఒక కుటుంబానికి చెందిన పది మంగురూ చనిపోయారట. బంధుమిత్ర సపరివారంగావారు ఆగ్రాచూడబోతూ ఆగ్రాలు ప్రమాదంలో చనిపోయారట. ఆ కుటుంబ పెద్ద చంద్ అనే అతను ఆగ్రాలో ఉద్యోగం చేస్తున్నాడట. అతని భార్య, పిల్లలు, చుట్టాలూ అంతా వస్తూ యీ ప్రమాదంలో చిక్కుకుని చనిపోయారట. అతను మాత్రం బ్రతికుండి అందరశవాలనూ రిసీవ్ చేసుకున్నాడట.

హనుమాన్ చాలీసా మహత్యం!

బీహారుకు చెందిన హొప్పుతేలయా అనే వూరిలోని హనుమంతుని ఆలయంలో ప్రతి దినమూ నలభై రోజులపాటు హనుమాన్ చాలీసా పఠన జరుగుతున్నదట. ఈ చాలీసా పఠనం ప్రారంభం కాగానే వో కోతివచ్చి అక్కడో చెట్టు కొమ్మమీద కూర్చుని చాలీసా అంతా విని, ప్రసాదం తీసుకుని మరి వెళ్లిపోతోందట. కచ్చితంగా చాలీసా మొదలు పెట్టేసరికి వచ్చి కూర్చుంటోందట.





ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

భగవదర్పణ

మనకు అన్నిటనూ మార్గదర్శకుడూ, సుఖజీవనానికి సర్వమూ సమకూర్చే వాడూ ఆ భగవంతుడే అనే దృఢ విశ్వాసంతో ఉత్తమ మార్గాన నడుచుకునే వారికి లోపం ఉండదు. అడవుల్లో నివసిస్తూ తపస్సు చేసుకునే మహామునులకు అవసరమైన వాటిని ఆ భగవంతుడే సమకూర్చేవాడు. వారు ఇతరులపై ఆధారపడేవారు కారు.

ఛత్రపతి శివాజీ ప్రభువుకు సమర్థ రామదాస స్వామిపై అపార గౌరవం. ఆయనను భగవదవతారమూర్తిగా ఆ ప్రభువు భావించేవాడు. స్వామికీ ఆయనపై వాత్సల్యమే. ఆయన సదుపదేశాలు శివాజీకి శిరోధార్యాలు. నిరీహుడైన స్వామి శివాజీని ఎప్పుడూ ఏమీ కోరలేదు, ఏమియిచ్చినా తీసికోనేవాడుకాడు.

ఒకప్పుడు అవసరమైన వస్తువులనూ వస్త్రాలను, మధురమైన తినుబండారములనూ తన మనుష్యులద్వారా రామదాసు స్వామికి పంపాడు. ఆయన భోజనాదులకు శ్రమపడకుండా వుండాలనేదే శివాజీ సంకల్పం. ఆ మనుష్యులకు స్వామి దొరకడమే చాలా కష్టమయింది ఏమంటే — ఆయన స్థిరంగా ఒక చోట ఉండేవారు కారు. శివాజీ మనుష్యులు ఏలాగో ఆయనను దర్శించగలిగారు ఆయనను చూడకుండా వెనక్కి వెళ్ళితే తమ ప్రభువు తమ్ము క్షమించడని బాగా తెలుసు. వారు పరమానందభరితులై స్వామికి నమస్కరించి తాము తెచ్చిన వస్తువులన్నిటినీ ఆయన ముందు ఉంచారు. స్వామి "ఇవన్నీ ఎవరి కోసం తెచ్చారు ?" అని ప్రశ్నించారు వాళ్ళు "తమ కోసమే మా ప్రభువుగారు పంపారు" అని సవినయంగా విన్నవించారు. రామదాస స్వామి నవ్వుతూ "నాకోసమా ? ఇవి నాకెందుకూ ? నాకు కావలసినవన్నీ ఆ భగవంతుడే సమకూరుస్తూ ఉన్నాడు— ఆయనే ఇస్తూ ఉండగా, మరొకరివల్ల నే నెందుకు తీసుకోవాలి ! భగవంతుణ్ణే నమ్ముకుని, ఆతణ్ణే రక్షకుడుగా స్వీకరించే వారికి అన్నీ ఆయనే ఇస్తాడు. నాకేకాదు, అందరికి ఆయనే ఇస్తున్నాడు మీరు వీటిని తీసుకొనిపోయి ఆ భగవంతుడికే సమర్పించండి. ఆయనే అందరికీ పంచిపెడతాడు" అంటూ, వాటిని తీసుకోకుండా తిరిగి పంపివేశాడు వారంతా ఆశ్చర్యపడుతూ తిరిగిపోయి తమ ప్రభువుకు ఆయన అన్నది మనవిచేసి, ఆ పదార్థాలు ప్రభువు వద్ద ఉంచివేశారు.

(భగవాన్ సత్యసాయి బాబా చిన్నకథ ఆధారంగా వ్రాసినది.)

'కవిత'

భావ విత్తాన్ని
హృదయ గర్భంలో నాటితే
చివ్వున వెలువడుతుంది మొలక
తాత్కాలికంగా నా చుట్టూ
చీకటి ముసిరినా
విప్పారిన చివుళ్ళతో
వెలుతురు వైపు తల తిప్పి
సూర్యుడితో గుసగుసలాడుతుంది.

— శ్రీనివాస్ జయంతి



బలహీన వర్గాలకు చేయూత

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 20సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా బలహీనవర్గాల సంక్షేమానికి ఇటీవలి సంవత్సరాలలో అమోఘమైన పథకాలెన్నింటినో అమలు జరుపుతున్నారు.



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధాన మంత్రి)

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

సంక్షేమ కార్యక్రమాలలోని కొన్ని ముఖ్యాంశాలు :

★ మిగులు భూముల పంపిణీ: 74,062 మంది షెడ్యూలు కులాలవారికి 1.05 లక్షల ఎకరాలు 24,371 మంది షెడ్యూలు తరగతుల వారికి 39.9 వేల ఎకరాలు. 40,871 మంది వెనుకబడిన తరగతుల వారికి 58.7 వేల ఎకరాలు.

★ ప్రభుత్వ భూముల పంపిణీ : 4,63,672 మంది బలహీనవర్గాల ప్రజలకు 8.11 లక్షల ఎకరాలు.

★ 12 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ, వారిలో చాలా మంది బలహీన వర్గాల వారికి చెందినవారు ఉన్నారు.

★ 12,701 మందిని వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించారు, ఇంతవరకు 5,800 మందికి పునరావాసం కల్పించారు

★ వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల అమలు : వారిలో చాలామంది వెనుకబడిన తరగతుల వారు ఉన్నారు.

★ ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకానికి వెనుకబడిన తరగతులవారికి ఇచ్చే రిజర్వేషన్లను మరో 10 సంవత్సరాలకు పొడిగించారు.

★ వర్ణాంతర వివాహాలు చేసుకునేవారికి ప్రోత్సాహం కల్పిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు బడుగువర్గాలవారు ఎంతో ఉత్సాహంతో ముందడుగువేస్తూ ఉజ్జ్వల భవిష్యత్తువైపు పయనిస్తున్నారు.

సమాచార, పౌర సంబంధశాఖ డైరెక్టరు చే ప్రకటితము.

DIPR NO. 3-1/Advt I/C3/82 Advt NO. 49

అవధానికి మెలకువ వచ్చింది. సూపర్ ఎక్స్‌ప్రెస్ దిల్‌సుక్‌నగర్‌లో ఆగివుంది. కొంతమంది దిగుతున్నారు. అవధాని పైనుంచి సూట్‌కేస్ తీసుకుని ప్రక్కన పెట్టుకుని కూర్చున్నాడు. బస్సు తిరిగి బయలుదేరింది.

నగరం బద్ధకంగా చీకటి తెరల నుంచి తప్పుకుంటోంది. కాస్సేపటిలో వున్న గమ్యం అవధానికి భయం కలిగిస్తోంది. ఆతడు నిర్ణయం తీసుకునేటప్పుడు బాగానేవున్నాడు. ఈ ఎదుర్కొనే సమయంలో పిరికితనం చోటు చేసుకుంది!

బస్సు విల్తెటింగ్ స్టాండ్‌లో ఆగింది. అవధాని డిపోలోకి నడిచాడు, బస్సులు బారుగా నిలబడి వున్నాయి. ఎక్స్‌ప్రెస్సో కాఫీ తాగి సిగరెట్ వెలిగించాడు. బేగం బజారు ఓ ఆటోవాడు రానన్నాడు. రిక్షా ఎక్కాడు!

విమల అర్థం చేసుకుంటుందా? తనపనికి హర్షిస్తుందా? గోల చేస్తుంది. తప్పదు. తను నచ్చచెప్పాలి!

ఇదంతా ఎందుకు చేశాడు? తను తెలివి తక్కువగా ప్రవర్తించలేదు. ఒకవాడు చేసిన తప్పు సవరించుకున్నాడు.

రెండువైపులా మేడలున్న ఇరుకైన వీధిలో రిక్షా ఆగింది. అవధాని సూట్‌కేస్ తీసుకుని మెట్లు ఎక్కాడు.

క్రిందవున్న నల్లా దగ్గర ఆడవాళ్ళు గోలగా వున్నారు. ఆ మేడలోవున్న ఎనిమిది కాపురాలకి అదే నల్లా! అందులో విమల వుండేమోనని చూశాడు! లేదు.

అవధాని తలుపు కొట్టాడు. నాగేశం తీశాడు. విమల వంటింటిలో నుంచే పలకరించింది, "ఎప్పుడు బయలుదేరారు?"

అవధాని త్రాడు మీది లుంగీ చుట్టుకున్నాడు.

"అన్నయ్యేడి నాన్నా?" నాగేశం అడిగాడు.

అవధాని మాట్లాడలేదు. నాగేశానికి సమాధానమిస్తే విమలకి తెలిసిపోతుంది! అతడి మనసు యింకా పిరికిగా వుంది.

"ఎనిమిదయింది! యింకా స్కూలుకి పోవేంరా?" వాడ్ని కసురుకున్నాడు.

నాగేశం పుస్తకాల సంచి తీసుకుని పరిగెత్తాడు.

అవధాని బాత్‌రూంలోకి పోయి ముఖం కడుక్కుని వచ్చాడు. విమల పిలాకి పాలు పడుతోంది.

ఆగుదాం ఆలోచించుకుందాం

వెల్లూరి సీతారాజేశ్వరరావు



"కుంపటి దగ్గర పెట్టాను మీ కాఫీ. తీసుకోండి! రవిని తీసుకురాలేదా ?"

"అక్కడ వుంచాను" త్రాగుతూ గడప మీద కూర్చున్నాడు

"ఏం?" విమల ముఖం మారిపోయింది!

చెప్పాడు.

విమలకి అర్థం అయింది. అర్థం కానట్లుంది. రెట్టించింది. అవధాని మరింత విపులంగా చెప్పాడు!

విమల కూతుర్ని మంచం మీద పడుకో బెట్టి వంటలోకి దిగింది. అవధాని మరింత సేపు అక్కడ కూర్చున్నాడు. విమల ఆ విషయం మీద ఏమీ మాట్లాడక పోవడం బాధ వేసింది.

"విమలా! కోపం వచ్చిందా ?" దగ్గరకి వచ్చాడు.

విమల మాట్లాడలేదు – "ఆఫీసుకెళతారా ? అయితే వంట తొందరగా చేస్తాను!"

"వెళ్లను.. ఇవాళ లీవు వుంది. నేను అలా చేయడం నీకు నచ్చలేదు, కదూ!" ఆమె గెడ్డాన్ని పైకెత్తాడు!

విమల అక్కడి నుంచి ఏదో పని వున్నట్లు వెళ్ళిపోయింది. కావాలనే వెళిపోయింది. భర్తతో తర్జన భర్జన చెయ్యాలనిపించలేదు. అసహ్యం సిందుగా వ్యాపించింది ఆమెలో.

మధ్యాహ్నమయింది. భోజనానికి పొడిగా పిలిచింది. అవధాని విస్తరి ముందు కూర్చు న్నాడు. భార్యకేసి పరిశీలనగా చూశాడు. విమల ముఖం గంభీరంగా వుంది. అవధాని పలకరించ లేకపోయాడు!

ఈ తెరచాటు సమరం రెండు రోజులయినా ముగియలేదు. అవధానికి భార్య అలా వుండటం ఎంతో బాధగా వుంది. ఆమె పోట్లాడినా, ఖండించినా బాగుండును. అవధాని దగ్గర బోలెడు డిఫెన్సు వుంది. ఆ వాదనతో విమలనిదారికి తీసుకురావచ్చును! కాని అంత అవకాశం ఏది ? తనంతట తాను మొదలు పెట్టినా, త్రుంచి పడేస్తోంది!

"నాకెందుకు చెప్పడం ?"

"నీకేం బాధ్యత లేదా విమలా !"

సంభాషణ పొడిగించి చర్చలోకి దింపాలని అతడి తహ తహ. కాని నిశ్శబ్దం !

వారం గడిచింది. రవి దగ్గర్నుంచి ఉత్తరం కూడ వచ్చింది! "మన వాడు బెంగ పెట్టుకోలేదట విమలా ?"

విమల అప్పడాలు వత్తుతున్నది భర్త సమాచారానికి ఆసక్తి కనపరచలేదు!

"ఓ సారి వెళ్ళివస్తావా ? నాన్నని కూడ చూసినట్లు వుంటుంది."

"మీరెళ్లి చేసుకొచ్చారు కదా అంతా!" విమల కంఠంలో అక్కసు, ఆగ్రహం అసంతృప్తి.

అవధాని అక్కడ నిలబడలేక పోయాడు. చరచరా యింటి నుంచి బయట పడ్డాడు. ఇలు నరకంలా తోచింది. పిద్దియంబర్ బజారు వచ్చి సిటీబస్సు ఎక్కాడు! హుస్సేన్ సాగర్ చేరుకున్నాడు. పార్కులో కూర్చున్నాడు. సాయంతం, చీకటయింది. దీపాలు వెలిగినై!

తను విమలని ఒప్పించ లేడా ?

విమల అభిప్రాయం కూడా తెల్సుకోవల్సింది – ఆమె అంగీకరించదనే, తనే నిర్ణయించుకున్నాడు. తర్వాత నచ్చచెప్పవచ్చనుకున్నాడు, కాని ఇంత బిగిసిపోతుందనుకోలేదు!

ఇదంతా ఎలా ప్రారంభం ? ఆరంభం ...

...ఓ సాయంతం అవధాని ఆఫీసు నుంచి రాగానే తండికి ఒంట్లో బాగోలేదని టెలిగ్రాం!

బట్టలు సరుకున్నాడు.

"నేను వస్తాను నాన్నా" అన్నాడు రవి.

సెలవలే కదా తీసుకెళ్లాలనిపించింది అవధానికి! విమల వద్దంది, ఆమె వుద్దేశ్యం ఖర్చని.

ఆగుదాం...

వరదా వస్తున్నాడు రానీ, పెద్ద కోరికలు మనం ఎలాగూ తీర్చలేం!"

పెందరాళే భోజనం చేసి రవిని తీసుకుని బస్ డిపోకి వచ్చాడు. చివరి సీట్లు దొరికాయి.

నాలుగున్నరకి పాలెం మొగలో దింపింది బస్సు. అక్కడ రిక్షాలేం లేవు. అగ్రహారం మూడుమైళ్ళు.

"నడవగలవురా?"

రవి వుత్సాహపడ్డాడు!

రిక్షా కోసం ఎదురు చూసే కంటే బయలుదేరడం మంచిది. తొందరగా యింటికి చేరుకోవచ్చును. అవధానికి తండ్రి ఎలా వున్నాడోనని ఖంగారుగా వుంది.

వేకువ. ఓ వైపున పంట కాలువ, రెండవ వైపున చేలు, మధ్యన కొత్త తారు రోడ్డు. చేల వెనుక కొబ్బరి తోపుల నుంచి అరుణోదయం. పక్షులు రివ్వు రివ్వున ఎగిరిపోతున్నాయి. కాలువలో రహదారి పడవ శబ్దం చేస్తూ పోతోంది.

రవికి పన్నెండేళ్ళు. నడవడం కష్టంగానే వుంది. అయినా అతడికి వూహ వచ్చాక యిదే తొలి ప్రయాణం. అంచేత సరదాగా వుంది.

చెరువు... దానికి ఆనుకున్న పెంకుటిళ్ళ సముదాయం దూరానికి కనిపిస్తున్నాయి. తెలుస్తున్న ముఖాలు పలకరిస్తున్నాయి.

శివాలయంపక్కన పెంకుటిల్లు. ఎదురుగా రెండు కొబ్బరిచెట్లు వున్నాయి. తండ్రిని ఎలాంటి స్థితిలో చూడాలోనని బెంగ.

శాంత ముంగిలిలో ముగ్గు వేస్తోంది.

"ఎలా వుందమ్మా?"

బావగార్ని చూసి పయిట నిండుగా కప్పుకుంది. "రాత్రి జ్వరం తగ్గింది. నిద్రపోయారు ఆయనకి మిమ్మల్ని చూడాలని వుంది. వైర్ యిమ్మన్నారు. ఖంగారుపడతారన్నా వినలేదు!"

అవధానికి అలసట తగ్గినట్లనిపించింది.

"దుర్గా! పెదనాన్నగారికి నీళ్ళు తీసుకురా!"

ఇద్దరూ మండువాలోకి వచ్చారు. రామదీక్షితులు మంచంపై పడివున్నాడు. ఎనభై దగ్గరగా వుంటాయి.

మండువా అవతలి వైపున భట్టుమూర్తి సంధ్యావందనం చేస్తున్నాడు.

"ఎలావుంది నాన్నా?" తండ్రి దగ్గరకి వెళ్ళారు.

భట్టుమూర్తి వేగంగా ముగించి అన్నగారి దగ్గరకి వచ్చాడు. తండ్రి అనారోగ్యం గురించి చెప్పసాగేడు!

"మొఖం కడుక్కోనీయండి. కాఫీ తాగి స్థిమిత పడతారు ... ఏరా నాన్నా రవీ ... సిగ్గా" అంటూ శాంత వాడ్ని లోపలికి తీసుకెళ్ళింది.

అవధాని కాఫీ త్రాగుతూండగా భట్టుమూర్తి సైకిలు దింపాడు. విబూది రేఖలు దిద్ది, దర్భలు చేతిలో పట్టుకుని "నేను వూర్లోకి వెళ్ళివస్తానన్నయ్యా!" అన్నాడు

"డాక్టరు వస్తాడు కదా!"

"నేను పంపిస్తాను!"

రెండ్రోజులు గడిచాయి. రామదీక్షితులు క్షత్యం తిన్నాడు. అవధాని వెళ్ళిపోదామనుకున్నాడు. తండ్రి వెళనివ్వలేదు. సెలవు వుంది కదాని ఆగిపోయాడు అవధాని.

భట్టుమూర్తికి మగపిల్లలు లేరు. ఇద్దరూ ఆడపిల్లలే! కాని కలుపుగోలు పిల్లలు! 'అన్నయ్యా' అంటూ రవిని ఒక్క క్షణం వదిలేవారు కారు! రవికి పల్లెజీవితం వింతో సరదాగా వుంది—పైగా దేవీనవరాత్రుల రోజులు! వూరంతా సందడితో హడావిడిగా వుంది. పిల్లలంతా అక్కడే వుంటున్నారు!

రవికి వింతో హాయిగా వుంది. చదువు లేదు. సరదాగా గడిచిపోతోంది! శాంత అన్నీ కొసిరి కొసిరి తినిపిస్తుంది. దుర్గ, మనోరమ ప్రాణం పెట్టేవారు. వాళ్ళకి పట్నం కబుర్లు చెప్పేవాడు. వాళ్ళు రాజకుమారుల కథలు చెప్పేవారు.

రవికోరోజు క్షణంలా గడిచిపోతోంది.

అవధానికి మాత్రం రంపపు కోతలా వుంది. ఇరుకుగా వుంది. పైకి నవ్వుతున్నా అది దొంగ నవ్వు!

అతడిలో అలజడి బయలుదేరింది, అసంతృప్తి బయలుదేరింది! ఉలిక్కిపడుతున్నాడు!

ఇదంతా తన దవుము. చెయ్యిజారిపోయింది ద్విజం, దానికి ఎవరో కారణం కాదు. స్వయంకృతం!

అయిదవతరగతి ప్యాసవగానే తండ్రి వేదం చెబుతానన్నాడు. తను ఇంగ్లీషు బడిలో చేరతానన్నాడు. తల్లి సపోర్టు!

"కులవృత్తి పాడికుండ లాంటిదిరా! తరతరాలుగా పౌరోహిత్యం మనకి ఆచారంగా వస్తున్నది దీన్ని వదిలి మరో దానికి ప్రాకులాడటం నేలవిడిచి సాము చేయడమే!" తండ్రి ఎంతగానో చెప్పాడు!

పౌరోహిత్యం! తనకి వెగటుగా వుంది. గుండుపిలక, ఇంటింటికి తిరగాలి! ఏముంది పనిలో? చదువుకుంటే పట్నంలో వుద్యోగం చెయ్యొచ్చు!

తల్లి తనకి సపోర్టు!

"మీరు వెలగపెడుతున్నారుగా! చాలు! వాడ్ని చదువుకోనీయండి. వాడు మీలాగే ఎందుకు తయారవ్వాలి?"

ఫలితంగా బడిలో చేరాడు. యస్సెల్సీ తప్పాడు. తండ్రి మరల చెప్పాడు "పౌరోహిత్యం నేర్చుకోరా?"

జరిమానా చెల్లించిన జడ్జి!

కోర్టులో ముద్దాయికి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పిన జడ్జి తానే ఆ జరిమానాను చెల్లించిన సంఘటన పశ్చిమ జర్మనీలో జరిగింది. ఆదేశంలో వెస్ ఫారియా రాష్ట్రంలో ఏడిర్ బాన్ పట్టణంలో 55 సంవత్సరాల వయసుగల ఒక నిరుద్యోగిని కోర్టులో హాజరుపరిచారు. తాగిన మైకంలో యునిఫాం దొంగిలించినట్లు అతనిపై అభియోగం మోపారు. ఫిర్యాదును నిరూపించడంతో సదరు కోర్టువారు అతనికి పది జర్మను మార్కుల జరిమానాను విధించారు. కానీ నేరస్థుడు నిరుద్యోగి. అతనివద్ద చిల్లిగవ్వ లేకపోవడంతో ఆ జడ్జిగారు ఆ జరిమానాను తానే చెల్లించి అతడిని విడుదల చేయించారు.

నాగరికత కొంత తెల్సింది అప్పటికి — "తద్దినాలు పెట్టిస్తూ కాలక్షేపం చెయ్యలేను. అది నాకు చాల అవమానం."

ఎలాగో మళ్ళీకట్టి ప్యాసయ్యాడు — కాలేజీలో చేరాడు డిగ్రీ వచ్చింది. లంచాలు పోస్తే గుమస్తాగిరి వచ్చింది.

ఏనుగు ఎక్కినట్లు ఫీలయ్యాడు. తల్లిని కాపురం పెట్టుకున్నాక తన దగ్గరకి తీసుకెళదామనుకున్నాడు. ఆమె భవబంధాలు త్రెంచుకుంది!

తమ్ముడు నాన్న మాట విన్నాడు, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. నాన్న మూల పడగానే వాడందుకున్నాడు.

వెలిగిపోతున్నాడు! ఆ చుట్టు ప్రక్కలకి భట్టుమూర్తే శుభాశుభాలకి దిక్కు! ఉద్యోగాల వలలో బ్రాహ్మణులు వలస పోయారు!

భట్టుమూర్తిది నిత్యసంపాదన, పైగా తీయ తీయగా మాట్లాడతాడు! డబ్బే కాదు, పాలు, కూరలు, బియ్యం వగైరా ఉచితంగానే వస్తాయి. దీనికి సాయం కొబ్బరి వ్యాపారం చేస్తున్నాడు.

భార్యమెడలో బంగారం, ట్రాన్సిస్టరుంది, ఫ్రిజ్జి వుంది, గ్యాస్ వుంది, ఫ్యాన్లున్నాయి! సనాతన వృత్తిలో అధునాతనంగా వుంటున్నాడు. ఇంటా బయట ఎంత గౌరవం!

మరితను?

ఈ బురద నుంచి బయట పడాలనుకున్నాడు. పడ్డాడు అగాధంలో! తన జీవితం ఏమిటి? అదేమిచ్చింది ప్రతిఫలం?

రెండొందల చీకటి కొట్టులో కాపురం, లేవగానే పాలకీ, కూరలకీ పరుగెత్తడం, రేషను క్యూలు, సిటీబస్సు అందుకుని ఆఫీసు, సాయంత్రం తోటకూర కాడలా యింటికి రావడం. జీతం తప్ప మరో ఆదాయం లేదు. పెరుగుతున్న ధరలకి సమాధానం చెప్పలేదు.

ఆదాయం పెంచుకోలేక ఖర్చు తగ్గించుకోవడం, రాజీపడి పోవడం!

యాంత్రిక జీవితం; భవిష్యంపై భరోసా లేదు. రోజు గడిస్తే చాలన్న తపన! ఎవర్నో మోసం చేసుకోవడం కాదు, తమని తాము మోసం చేసుకోవడం?

ఎన్నాళ్ళు యిలా?

తను తప్పు చేశాడు. అది రుజువు అయింది. తను సవరించుకోలేదు. కాలం వెనక్కిరాదు. రాలేదు. రాబోదు.

కాని ...?

తను వదిలినదాన్ని రవి అందుకుంటే?

రవిని పిలిచాడు. "ఇక్కడుంటావురా నాన్నా" ఆప్యాయం అడిగాడు.

తండ్రి ఎప్పుడు బట్టలు సర్దుకోమంటాడోనని వాడు భయపడుతున్నాడు. ఇది విని ఎగిరి గంతేశాడు.

"మరి సంస్కృతం, మంత్రాలు నేర్చుకోవాలి!"

"గుళ్ళో విన్నాను నాన్నా! చిన్నాన్నని నేర్పమన్నాను. "మీ నాన్నని అడుగు. వుంచితే అలాగే నేర్పుతాను" అన్నాడు.

మధ్యాన్నం తండ్రి మంచం దగ్గర కూర్చుని "రవికి వేదం నేర్పించాలని వుంది నాన్నా" అన్నాడు.

ఆగుదాం...

"నీకూ జ్ఞానం వచ్చిందిరా పెద్దబ్బాయ్! అలాగే...అలాగే" ముసలాయన ముఖం వెలిగిపోయింది.

తమ్ముడు ప్రక్కనే వున్నాడు, 'రవిని వుంచుతాను' అంటే "నువ్వు వేరే చెప్పాలా అన్నయ్యా! రవి నాకు కొడుకే నాలుగూ నేర్పుతాను!"

శాంత పరేషరి, మగబిడ్డ ముద్దు తీరబోతోంది. దుర్గ, మనోరమ 'అన్నయ్య వెళ్ళడు' అనుకుని సంబరపడ్డారు.

అవధాని హైదరాబాదు ప్రయాణమయ్యాడు. రామదీక్షితులు పిలిచి "మీ ఆవిడ ఒప్పుకుంటుందిరా?" సందేహంగా అడిగాడు.

"నేను చెబుతాను..."

వర్షం! పార్కు నుంచి తడుస్తూ యింటికి వచ్చాడు – విమల ముభావంగా అన్నానికి పిలిచింది.

"నువ్వు మాట్లాడేదాకా భోంచెయ్యను." కోపంగా అన్నాడు!

"నేను ఎప్పుడు మాట్లాడలేదు?"

"రవిని దింపినప్పటి నుంచి నువ్వు మారిపోయావు. నేను అంత కానిపని ఏం చేశాను? పౌరోహిత్యం సిగ్గుమాలిన పని కాదు. మా వాడు రెండు చేతులా సంపాదిస్తున్నాడు? ఉద్యోగం చేసి మనం అంతకంటె ఏం వెలగబెడుతున్నాం?"

విమల మాట్లాడలేదు.

"నీ కొడుకు ఏదో పెద్ద వుద్యోగి కావాలనీ నీ తపన. అందరూ డాక్టర్లు, కలక్టర్లు కాలేరు. సంతృప్తి హోదానిబట్టి రాదు. సంఘంలో ఎవరి పాత్ర వారిది. పెద్ద యంత్రంలోనైనా చిన్న నట జారితే, పనికి రాదు.

మన పరిస్థితినిబట్టి రవికి పెద్ద చదువులు ఎలాగూ చెప్పించలేం. వాడ్ని అలాగయినా బాగుపడనీ; ఇప్పుడు మనం నాగేశాన్ని కాస్త ముందుకు చదివించవచ్చు. ఏమంటావు?"

విమలలో శ్రావణ మేఘాలు తొలిగినై!

"ఒకసారి రవిని చూసి వస్తావండీ, వాడి బట్టలు కూడ యిక్కడే వుండిపోయాయి!" తల్లి తనం విగిసిపడింది.

"కోపం పోయిందా?"

విమలని ఒళ్ళోకి తీసుకున్నాడు.

బేసిన్ తర్కారు

కావలసిన వస్తువులు : బంగాళ దుంపలు -4 శనగపిండి - పావుకిలో, టొమాటోలు -6, ఉల్లిపాయలు 7, ధనియాలు - 3 చెంచాలు, జీలకఱ్ఱ — అరచెంచా, లవంగాలు -4, ఏలకులు-2, గసగసాలు — అరచెంచా, మిరియాలు — అరచెంచా, పసుపు — అర చెంచా, తెల్ల ఉల్లి వలుకులు 4, మిరప కాయలు (పచ్చి) 6; అల్లం ముక్క, ఉప్పు, నూనె - తగినంత.

తయారుచేయు విధానం : బంగాళా దుంపలు ఉడకబెట్టి, పొట్టుతీసి, ముక్కలు తరిగి ఉంచుకోవాలి ఉల్లిపాయలు పొట్టుతీసి ముక్కలు తరిగి, ధనియాలు, జీలకఱ్ఱ, లవంగాలు, ఏలకులు, గసగసాలు, మిరియాలు అల్లం, తెల్లఉల్లి, మిరపకాయలు, ఉప్పువేసి మెత్తగా నూరి ఉంచుకోవాల. మరుగుతూవున్న నీళ్లలో శనగపిండి, ఉప్పు వేసి కాస్త దగ్గిరపడనిచ్చి, ఒక పళ్లెములో వేసి, సమాన సైజులో పరచి, ముక్కలు కట్‌చేసి, నూనెలో వేయించి ఉంచుకోవాలి. మసాలా కాస్త నూనెలో వేయించి టొమాటోలు వేయాలి. టొమాటోలు కాస్త మెత్తబడనిచ్చి బంగాళా దుంపలు, శనగపిండి, పసుపు, కాస్త నీళ్ళు పోసి జాగ్రత్తగా కలియబెట్టాలి. కూర కాస్త దగ్గిరపడనిచ్చి క్రిందకు దించుకోవాలి.

— పి. సుగుణ

కందమూల పంతువా

కావలసినవి : కందమూల దుంపలు — 1 కే జీ., మైదా — 100 గ్రా., చక్కెర-ముప్పావు కే. జి., కొబ్బరికాయ 1, మంచి నూనె-అర కే. జి.

చేయు పద్ధతి : కందమూల దుంపలను మెత్తగా ఉడికించి, నీటిని పారబోసి, పై తొక్కతీసి, మెత్తగా పిసికి ముద్దలా చేసి. మైదాను, చిటికెడు ఉప్పువేసి బాగా కలపాలి. ఈ ముద్దను చిన్న చిన్న ఉండలుగా చేసి వుంచాలి. తర్వాత కొబ్బరి తురిమి పావు కేజి చక్కెర వేసి పొయ్యిపై సన్నని సెగపై తీగ పాకం వచ్చేవరకూ ఉంచి కలుపుతూఉండాలి. పాకం వచ్చాక దింపుకుని కందమూల ఉండలను ఒక్కొక్కటి చొప్పున తీసికొని చేతితో వత్తి అందులో స్పూన్‌తో కొబ్బరి ముద్దను వేసి మళ్లా ఉండలా చేసుకుని



వంటలు

[కోవా] బిళ్లలా చేతితోనే ఒత్తుకోవాలి. ఇలాగే అన్ని ఉండలూ తయారయాక మిగిలిన చక్కెరను వేరుగా తీగే పాకంతీసి ప్రక్కన పెట్టుకోవాలి. పొయ్యిపై బాణలి వేసి నూనె కాగాక పంతువాలను వేపి ఎర్రగా వేగాక చక్కెర పాకంలో వేస్తుండాలి అన్నీ పూర్తయ్యాక ఒక గంటసేపు పాకంలో నానిన తర్వాత తింటే గులాబ్‌జామ్‌లా మెత్తగా ఎంతో రుచిగా ఉంటాయి.

— ఎల్. ఎ. ఉమ

జర్మన్ బాల్స్

కావల్సిన సామాన్లు : గోధుమరవ్వ — పావుకప్పు, బ్రెడ్ స్లైసెస్ — 3, కాబూలీ సెనగలు — ముప్పావు కప్పు, నిమ్మరసం — 2 టీ స్పూన్లు, అల్లం — కొద్దిగా, కొత్తిమీర — చిన్న కట్ట, జీలకఱ్ఱ-అరస్పూను. ఎండుమిర్చి — ఒకటి, పచ్చిమిర్చి — ఒకటి, నూనె, ఉప్పు.

తయారుచేయు విధానము : శెనగలు ముందరిరోజు రాత్రే నానబెట్టుకుని, మర్నాడు బాగా కడిగి ఉడికించి, ఉప్పువేసి రుబ్బి ఒక పాత్రలోకితీసి పెట్టుకోవాలి. తరువాత అల్లం, కొత్తిమీర, జీలకఱ్ఱ, పచ్చిమిర్చి, ఎండుమిర్చి యివన్నీ కలిపి రుబ్బి పెట్టుకోవాలి.

గోధుమ రవ్వను గిన్నెలో వేసి నిండా నీళ్ళుపోసి అరగంట నానబెట్టాలి. నానిన రవ్వలో నీళ్ళు ఒంపేసి ఓ గుడ్డలో పోసి మూటకట్టి పెట్టాలి. కాసిని నీళలో బ్రెడ్ ముక్కలు వేసి తీసి నీళ్ళు పిండేసుకోవాలి. ఒక బేసిన్‌లో గుడ్డలో కట్టిన గోధుమరవ్వ, బ్రెడ్, రుబ్బిన శెనగల పిండి, మసాలా, తగిన ఉప్పు యివన్నీ బాగా కలిసేలా కలిపి, నిమ్మరసం వేసి చిన్న చిన్న బాల్స్‌లా చేసి నూనెలో వేయించాలి. వేడివేడిగా కొబ్బరి పెరుగు పచ్చడిలో సర్వ్ చేయాలి. భలె రుచిగా ఉండే "జర్మన్ బాల్స్" రెండు మూడు రోజులు నిల్వ కూడా ఉంటాయి.

— వల్లిశ్రీ నాగరాజ

హైదరాబాద్ నోట్‌బుక్

—తిరుమల రామచంద్ర

ప్రతిపక్షాల కన్నీళ్ళు :

కాంగ్రెసు హైకమాండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యను తమ పాలేరులాగ చూస్తున్నదని. శ్రీ రాజీవ్‌గాంధీ తమ పర్యటనలోను ముఖ్యమంత్రిని ఈ విధంగానే చూచారని, ప్రతిపక్ష నాయకులు ఫిబ్రవరి 11వ తేదీన విధాన సభలో విమర్శించారు. కాంగ్రెసు హైకమాండ్ తమ ముఖ్యమంత్రులను గులాములుగా భావించడం ఉచితంగా లేదని, ఇది ప్రజాస్వామ్యం కాదని. దీనిని ఖండిస్తున్నామని మార్క్సిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అనగా, విధాన సభలో 260 మంది సభ్యులతో మెజారిటీ ఉన్న ప్రభుత్వం సుస్థిర పరిపాలనను నెలకొల్పలేకపోతే తన అసమర్థతను అంగీకరించి. కొత్త ఎన్నికలు జరపడం ఉచితంగాని, ముఖ్యమంత్రిని అవమానించడం అనుచితమని భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు అన్నారు. శ్రీ రాజీవ్ గాంధి శ్రీ అంజయ్యకు క్షమాపణ చెప్పుకోవాలని శ్రీ నాయుడు అన్నారు. శ్రీ అంజయ్యకు జరిగిన అవమానం ఆరుకోట్లమంది తెలుగువారికి అవమానమని, శ్రీ అంజయ్య ఆరుకోట్లమంది తెలుగు వారికి ప్రతినిధి అని శ్రీ సుందరయ్య అన్నారు.

రెడ్డొచ్చె మొదలాడు :

వర్తమాన తెలుగుదేశం రాజకీయ పరిస్థితిని చూస్తే, 10,11 శతాబ్దాల తెలుగు చరిత్ర పునరావృతమయిందా ?— అనిపిస్తుంది. ఆ శతాబ్దంలో తెలుగుదేశం సుస్థిర నాయకత్వంలేక చాళుక్యులు, చోళులు, హొయసళులు, వెంగీయులు మున్నగువారి యుద్ధాలతో చిరిగిన చెదరగా ఉండేది. ఏ విషయంలోను ప్రగతి సాధించలేకపోయింది. ఇప్పుడూ ఎటూ నాయకత్వ సమస్య తలెత్తడం. మరల అణగారడం. ఢిల్లీకి పరుగులు, అక్కడ పైరవీలు— ఇలాదినగండం నూరేళ్ళాయుష్షుగా ముఖ్యమంత్రులుగా రవుతున్నారు. సుస్థిర మంత్రివర్గానికి సమావాయ కారణం ఏమిటో ఏ రాజకీయ శాస్త్రజ్ఞుడూ తెలుసుకలేకపోతున్నాడు. విధానసభలో మెజారిటీ. ముఠాబలం. వైయక్తిక అర్హతలు. పైవారిపై భక్తి. వ్యక్తిత్వం — ఏదీ ముఖ్యమంత్రిత్వ సుస్థిరతకు దోహదం కాదని. ఒక దశాబ్దంగా తెలుగునాడులో జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పదవిని ఏదో ఉచ్చాటన పిశాచం పట్టుకున్నది కాబోలు! చిత్తశుద్ధితో ప్రజా సేవ బుద్ధితో పైవారిపై భక్తితో. చరణాసక్తితో పనిచేస్తున్న శ్రీ అంజయ్యనుకూడ కొంతకాలంగా ఈ పిశాచం పట్టుకున్నది. ఇక వదిలేట్టు లేదు. అప్పుడే తరువాత ఎవరు? కొత్త ఎన్నికల వరకు ఎవరు ? ఆ తరువాత ఎవరు ? మధ్యంతర నాయకుడే తర్వాతనూ నాయకుడుగా ఉంటాడా? మొదలైన సమస్యలు జుమ్మంటున్నాయి. దేశంలో పర్యాయ పద్ధతి శతాబ్దాలుగా ఉంది. ఉడిపి ద్వైత మతాచార్యులలో పర్యాయ పద్ధతి చాలా శతాబ్దాలలో సంప్రదాయం. ఇప్పుడది విశ్వవిద్యాలయాలలోను ప్రవేశించింది. ముఖ్యమంత్రి పదవి విషయంలోను దీనిని ఎందుకు ఆచరించరాదు. ఐదేళ్ళ శాసనసభా కాలంలోను నెలకొక ముఖ్యమంత్రిగా 60 మందికి అవకాశం ఉంటుంది. ఐదుమంది విధాన సభ సభ్యుల బలమున్న నాయకుణ్ని ముఖ్యమంత్రిని చేయవచ్చు. ఈ విధంగా జిల్లాకు ముగ్గురేసి ముఖ్యమంత్రులు అవుతారు. వారి సరదా తీరుతుంది. ప్రభుత్వ విధానాలను నిర్ణయించేది పార్టీ అధిష్టానవర్గము. వాటిని కొనసాగించేవారు ఆయా ప్రభుత్వశాఖల కార్యదర్శులు గనుక ఎవరు ముఖ్యమంత్రి అయినా ఫరవాలేదు. ఫరవా ఉండేదల్లా ప్రజలకే. ఐదేళ్ళలో సరాసరి ఐదుగురు ముఖ్య మంత్రులను సహించే అలవాటున్న ప్రజలు నెలకొక ముఖ్యమంత్రిని సహించే అలవాటు చేసుకొంటారు. నెలనెలా స్వాగతాలు, వీడ్కోళ్ళతో దేశం కళకళలాడుతూ ఉంటుంది. ఈ సంబరంలో ప్రజలు తమ సమస్యలను మరచి, ఆదమరచి నిద్రపోతారు. ముఠాల కీచులాటలూ, ఢిల్లీ యాత్రలూ, ఫిర్యాదుల పన్నాలు, పరిశీలనలు, పరిష్కారాలు ఏమీవుండవు. ఎవరితరువాత ఎవరు అనే తగాదా తలెత్తకుండా ముఠానాయకుల నామావళిని ముందుగానే నిర్ణయిస్తే సరి. ముఖ్యమంత్రిత్వం తప్పదనే నిశ్చింతతో నాయకులు హాయిగా ప్రజాసేవ చేసుకుంటుంటారు.

ఉపశ్రుతి :

విజ్ఞాన శాస్త్ర సాంకేతిక విద్యల కాలం ఇది. ఫిలాసఫీ వంటి వాటిలో డాక్టరేట్ పుచ్చుకొన్నా ఎవరడుగుతారు ? అన్నాడు ఒకనాయకుడు. విజ్ఞాన శాస్త్రేతర విషయాలను చులకన చేస్తూ. వాటివల్ల ప్రయోజనమూ లేదు—అన్నారు మరొక పెద్ద. అయ్యా, నేతినేతి అనడమనేది వేదాంతంలో ప్రధానం. దీనివల్ల ఇదికాదు, ఇది లేదు అని అన్నిటినీ తొలగించుకొని పరబ్రహ్మను తెలుసుకోవాలన్నారు తత్త్వవేత్తలు. నేను ఈ సిద్ధాంతాన్ని ప్రాపంచిక విషయాలకు అన్వయించి, వీడు ఫలానా వాడు ఫలానా అని వింగడిస్తూ, మంచిని ఏరుకోగలుగుతున్నాను — అన్యాయానికి దూరంగా వుంటున్నాను— అన్నారు వేదాంతశాస్త్ర పరిశోధకుడు టి. శేషశాయి. పెద్దల మొగం కోపంతో ముద్దయింది.

అవీ... ఇవీ... అన్నీ

విజయవాడలో అందాల రాణి పోటీలు

ఆంధ్రప్రదేశ్ ఫిలింటాలెంట్స్ అకాడెమీ విజయవాడ వారు ఈ సంవత్సరం మార్చి 28న తేదీన విజయవాడలో అందాలపోటీలు నిర్వహించనున్నట్లు అకాడెమీ కార్యదర్శి తెలియజేస్తున్నారు. ప్రవేశ రుసుము లేదు.

ఈ పోటీలలో మిస్ ఆంధ్రప్రదేశ్ —82గా ఎన్నికైన అందాల రాణికి రు. 5,000, మొదటి రన్నర్ -అప్‌గా వచ్చిన సుందరికి రు. 2000, రెండవ రన్నర్ -అప్‌గా వచ్చిన అందగత్తెకి రు. 1000లు నగదు బహుమతి లభిస్తుంది. పోటీలలో పాల్గొనే ప్రతి యువతికీ రానూపోనూ రెండవ తరగతి రైలు ఛార్జీలు, భోజన, వసతి సౌకర్యాలు నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీలు పంపడానికి గడువు తేది— 17—3—82. ఎంట్రీ ఫారములు, తదితర వివరాలకి కాంపిటీషన్స్ ఎగ్జిక్యూటివ్, ఆంధ్రప్రదేశ్ ఫిలిం టాలెంట్స్ అకాడెమీ, విజయవాడ-520002 అన్న చిరునామాకు రాయాలి.

ఉత్తమ గ్రంథాలకి బహుమతులు

చొక్కాపువారి సరస్వతీ నిలయం గ్రంథాలయ రజితోత్సవాల సందర్భంగా పద్య, గద్య, గేయ ప్రక్రియలలో ఒక్కొక్క దానికీ రు. 151లు చొప్పున మూడు బహుమతులు ఉంటాయి. 1971 నుంచి 81 వరకూ అచ్చయిన గ్రంథాలు మాత్రమే. ఒక్కొక్కటి రెండేసి ప్రతుల చొప్పున మార్చి 31వ తేదీలోగా పంపాలని నిర్వాహకులు తెలియజేస్తున్నారు. బహుమతులలో కమిటీదే తుది నిర్ణయం. రచయితలు రచనలని శ్రీ చొక్కాపు నారాయణస్వామి, కృష్ణదేవరాయనగర్, వనపర్తి— 509 103 అన్న చిరునామాకి పంపాలి.

సప్తగిరి స్వరమంజరి అభినందన సభ

సప్తగిరి స్వరమంజరి [హైదరాబాద్] వారు రచయిత్రి డా. శ్రీమతి ఆనందారామం అభినందన సభని ఇటీవల జరిపారు. న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సభకి డా. సి. నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీ కె. వి. భాస్కరరావు సభని ప్రారంభించారు. శ్రీ జగన్మోహన్ మోమెంటోని, శ్రీ ఉ. వెంకటరావు అభినందన పత్రాన్ని సమర్పించారు. శ్రీమతి ఆనందారామం తమ 'ఇంద్రసింహాసనం' 'ఎంతో ముందడుగు', 'పదివేల గోపికలు ఒకరాధిక' నవలలని వరుసగా ఆచార్య వీరభద్రరావు, శ్రీమతి విద్యారాణి, డక్టర్ సీతగార్లకి అంకితమిచ్చారు. డా. సి. నారాయణరెడ్డి తమ ప్రసంగంలో 'ఇంద్రసింహాసనం' నవల పరిశోధన చేయదగిన పుస్తకం అని చెప్పారు.

అనంతరం శ్రీమతి జయవాణి బృందం లలిత సంగీత కచేరి చేశారు. [ఒ. వి]

కాగితంపువ్వు ఆవిష్కరణ

ఆరుణ్మర్ సాహితీ వేదిక 'నవత' మవనాధపురం లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 29న జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ సభ్యులు, ప్రముఖ కవి శ్రీ ఎ. సూర్య ప్రకాశ్ వచన కావ్యం కాగితం పువ్వుని కళాప్రపూర్ణ డా. రావూరి భరద్వాజ ఆవిష్కరించారు. డా. పి. జగదీశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. డా. కె. నరసింహం కావ్యంలోని విశిష్టాంశాలని వివరించారు. శ్రీ పి. రామచందర్ హండే, శ్రీ భైరయ్య ప్రసంగించారు. ఈ కావ్యాన్ని రచయిత పేవ్‌మెంట్ బతుకులకి అంకితమిచ్చారు. ఆవిష్కర్తని డా. గంగారెడ్డి సన్మానించారు. శ్రీమతి శ్యామలా చిరంజీవులు వందన సమర్పణ చేశారు.

పిచ్చమ్మ పాటలు

రచన: శ్రీ అన్నవరం ఆదిశేషయ్య. 140 పేజీలు, వెల 8రూపాయలు. ప్రతులకు: 'రచన' సాహిత్య వేదిక, 2, 194 నాగరాజుపేట, కడప— 516001.

బొమ్మల కొలువు

బాలల గేయాలు. రచన: శ్రీ ఎం. పి. నాగన్న 62 పేజీల ఈ పుస్తకంలో 31 గేయాలు ఉన్నాయి. వెల తెలియదు. ప్రచురణ: 'రాయల కళాగోష్ఠి, సాహితీ సాంస్కృతిక సంస్థ, అనంతపురం.

విస్ఫోటం

కవితా సంకలనం. విస్ఫోటం సాహితీ సమాఖ్య, ఖర్గ పూర్ వారు ప్రచురించిన ఈ 36 పేజీల పుస్తకం వెల 5 రూపాయలు. ప్రతులకు సమాఖ్య పేర— ఎల్— 24— 18/1 జైహింద్ నగర్, ఖర్గపూర్— 721304.

డైవర్సిఫైడ్ కటింగ్ ప్లాన్

రచన శ్రీ గోగినేని పున్నారావు చౌదరి. 400 పేజీలు గల ఈ పుస్తకంలో వివిధ రకాల దుస్తుల తయారీ విధానాలని బొమ్మలతో సహా వివరించి పొందుపరచారు. వెల 40 రూపాయలు. ప్రతులకు రచయిత పేర — మోపర్రు, తెనాలితాలూకా, గుంటూరు జిల్లాకి రాయాలి.

సేసలు

కవితా సంకలనం. సంకలన కర్త శ్రీ కాట గడ్డ లక్ష్మీ నరసింహారావు. సాహితీసుధ, పెదపాడు వారు ప్రచురించిన 24 పేజీల ఈ పుస్తకం వెల 3 రూపాయలు. ప్రతులకు శ్రీ తుమ్మల శివ వేంకటరావు, అమీనాపేట, ఏలూరు —534006.

దివ్యదృష్టి

కవితాసంపుటి. రచన శ్రీ రాదేయ. సాంస్కృతి సమాఖ్య, కడపజిల్లా వారు ప్రచురించిన 100 పేజీలు గల ఈ పుస్తకం వెల 6 రూపాయలు. ప్రతులకు: రచయిత పేర అధ్యక్షుడు, సాంస్కృతి సమాఖ్య (కడపజిల్లా శాఖ) ఎద్దులవారి— 516380.



'ముసలాడికి దసరా పండుగ' చిత్రం పాటల రికార్డింగ్ సందర్భంలో ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి.

ఉత్తరాలు

(7వ పేజీ తరువాయి)

సీరియల్స్

జీవితవనంలో కొత్తగాలి ముగింపు చాలా బాగుంది. కుందుర్తి ఇందిరాదేవిగారికి అభినందనలు. తార సీరియల్ చాలా ఇంట్రెస్టుగా సాగుతోంది.

ఎన్. నీరజ (విజయవాడ)

* * *

కుందుర్తి ఇందిరాదేవిగారి కలం నుండి ఆణిముత్యంలా వెలువడిన సీరియల్ 'జీవితవనంలో కొత్తగాలి' వినూతన కాంతులతో విరాజిల్లి మా మనసులలో చిరస్థాయిగా ముద్రవేసుకున్నది. ఇంత చక్కటి సీరియల్‌ను అందించిన మా అభిమాన రచయిత్రికి ఇవే మా అభినందనలు.

కావేటి లక్ష్మీభారతి, కె. లక్ష్మీరాజా
[ఇల్లెందు కాలరీస్]

* * *

జీవితవనంలో కొత్తగాలి సీరియల్ చాలా బాగుంది. కుందుర్తి ఇందిరాదేవికి నా అభినందనాలు. తార సీరియల్ చాలా ఇంటరెస్టుగా సాగుతోంది.

గన్నమనేని విజయ [కొలువరం]

డాక్టర్ సలహాలు

ఎన్నో సం.ల నుండి మీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదువుతున్నాను. ముఖ్యంగా "డాక్టరు సలహాలు" అనే శీర్షిక ప్రవేశపెట్టి వివిధ రకాల జబ్బులు, వాటి పేర్లు, లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటికి ప్రాథమికంగా వాడవలసిన మందులు వివరాలతో సంక్షిప్తంగా డాక్టర్ వెంకటేశ్వరరావుగారి ద్వారా తెలియజేస్తూ, కొంత ప్రాథమిక వైద్య పరిజ్ఞానాన్ని అందజేస్తున్నారు.

అగస్త్యరాజు సత్యనారాయణరావు (గుంటూరు)

ధర్మపథం

19.2.82 ఆంధ్ర సచిత్రవారపత్రికకు నటి గీత ముఖచిత్రం చాలా అందంగా యున్నది. 'ధర్మపథం'లో బులుసు వేంకటరమణయ్య గారి "కాల నియమం పాటించాలి" వ్యాసం పాఠకులకు ప్రయోజనాత్మకంగా ఉంది.

డి. కె. బ్రహ్మానందం (గుండ్లకుంట)

ఊమెన్ కార్టూన్

19.2.82 నాటి "లోకం పోకడ"లో ఊమెన్ గారి కార్టూన్లు చక్కగా ఉన్నాయి.

టి. దామోదర్ [చిత్తూరు]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...

అమిత తెల్లగా, కనువిందుగా.

మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా? ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్.


హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డు మరకల్ని మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. సర్ఫ్, రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతీ ఇస్తుంది హై పవర్ సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదుకు సర్ఫ్‌నే వాడటంలో మరి ఆశ్చర్యం ఏముంది గనక?



ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU. 220-203 TL


మీలాంటి
మగవానికి
తృప్తినిచ్చేది–
చార్మినారే!
CHARMINAR
10 CIGARETTES
విశ్రాంతి పొందండి! చార్మినార్ తాగండి.